మొదటి ముద్రణ
వేయి ప్రతులు
జూన్ 1952

ప్రకటన.

ఇట్లు
"నటశ్రీ"
తాడేపల్లి కృష్ణమూర్తి
శ్రీ కృష్ణరాయ నాట్యమండలి
మచిలీపట్నం (కృష్ణాజిల్లా.)

ముద్రణ :
1 పేజీనుండి 64 పేజీ వరకు
విక్టరీ ప్రెస్, విజయవాడలోను
65 పేజీనుండి 108 పేజీవరకు
మొదటి 8 పేజీలున్ను:
కల్యాణి ప్రెస్, విజయవాడ.

అంకితం

నాకు విద్యాబుద్ధులు చెప్పించి, లోకజ్ఞానమొసగిన

నా పితృదేవుడు స్వర్గీయ

తాదేపల్లి లక్ష్మీనారాయణశాస్త్రులకు

ఇట్లు





సటశ్రీ

తాదేపల్లి కృష్ణమూర్తి

అభివందనములు, నమస్కృతులు, కృతజ్ఞతలు,

ఆశీస్సులు :

★

గురుదేవు స్వర్గీయ మద్దూరి కృష్ణరాయునిపేర నాచే స్థాపింపబడి మనుచున్న శ్రీ కృష్ణరాయనాట్యమండలి అధ్యక్షులుగా వుండుట కంగీకరించి నాకు అపరిమితోత్సాహము నొసగి, బందరుకు యీ నాటక ప్రదర్శనమునకు విచ్చేసి, అన్నివిధములా నన్నూ, నా యీ నాటకమును, నా నాట్యమండలిని వెలుగునకు తెచ్చిన నాటకకళోద్ధారకులు. నాటకప్రదర్శనములకు వినోదపు పన్ను తీసివేసిన మహోదారులు, మద్రాసు మాజీ ఆర్థికమంత్రులు, ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రోచాన్సలరు, శ్రీ కృష్ణరాయ నాట్యమండలి అధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి నా అభివందనములు.

శ్రీ కృష్ణరాయనాట్యమండలి ఉపాధ్యక్షులు, నాటకకళాపోషకులు శ్రీ శ్రీ శ్రీ కాకర్లమూడి సుబ్బారావునాయుడుగార్కి నా నమస్కృతులు.

యీ నాటకమును ప్రదర్శించుటలో అన్నివిధములా నాకు సహకరించిన శ్రీ కృష్ణరాయనాట్యమండలి నటీనటులకు నా కృతజ్ఞత.

యీ నాటకమును అచ్చొత్తించుటలో నాకు ప్రోత్సాహమొసంగిన యువకులు, ఉత్సాహవంతులు అయిన సరస్వతీ బుక్ డిపో ప్రొప్రయిటరు శ్రీ కురుకూరి స్వరాజ్య వెంకట సత్యనారాయణరావుగార్కి నా నమోవాకములు.

ఈ నాటకమునకు వ్రాతప్రతినుండి అచ్చొత్తించుటకు నాటు పుంగొల్పి, నన్ను అపరిమిత గౌరవాదరాభిమానములతో చూచిన మిత్రులు, సోదరసమానులు, సరస్వతీబుక్‌డిపో ఏజంటు శ్రీ సత్తి అప్పారావుగార్కి నా నమోవాకములు.

ఈ పుస్తకమును అచ్చొత్తించుటలోను, ఫెయిర్ కాపీలు వ్రాయుటలోను నాకు చేదోడువాదోడుగానున్న సరస్వతీ బుక్‌డిపో మెయిన్‌వర్కర్ చిరంజీవి పుప్పాల నాగేశ్వరరావుకు నా ఆశీస్సులు.

ఈ నాటకములో కథానాయికపాత్ర ధరించి, అనేక బహుమతులు బడసి, పండిత పామరులచే మన్నన లందుకొన్నట్టి వంటి, నాట్యమండలి అభివృద్ధికి వెన్నెముకగా నిలిచి, అన్ని ప్రదర్శనములకు ఉచితముగా నటించిన శ్రీమతి సరోజినీదేవికి నా కృతజ్ఞత. ఆమెకు భగవానుడు ఆయురారోగ్యముల నొసంగుగాక!

ఈ నాటకములో అరుణ, చందు పాత్రల ధరించిన చిరంజీవి అరుణకు నా ఆశీస్సులు.

ఇట్లు

"నటశ్రీ"



అభిప్రాయము



ఈ నాటకం సాంఘికపరమే అయినా, రాజకీయ సంఘర్షణలో పడి సాగాయించింది. కాంగ్రెసు - కమ్యూనిస్టుల పేర్లు చెప్పకున్నా తెలిపేసిన, తెలిపేటపుడు సందేహములకూ, అపవాదులకూ, అనుమానాలకూ సమాధానంగా నిలబడడమే యీ నాటక పరమలక్ష్యం. శ్రీ నటశ్రీగారి కృషికి అభినందనములు.

విజయవాడ,
21-5-1953.

ఆ. సా. రావు

కవి ప్రస్తావన



ఈ నాటకంలో 'ఘం' పాత్రధారి ప్రేయసి సామాను విషయంలో తగు శ్రద్ధవహించకపోతే నాటక ప్రదర్శనవు అందము చెడి రసాభాసమవుతుంది. పాత్రధారి సీనులో మేకాయి విధిగా వాడాలి. అతి అవకూడదు. సీన్సు అన్నీ వ్రాసినప్రకారము నిర్మించినప్పుడే సరిఅయిన ఫలితం కనిపిస్తుంది. యదార్థమై రసోత్పత్తి కలుగుతుంది. గనుక ప్రదర్శకులు, దర్శకులు యీ విషయాన్ని విస్మరించవలదని కోరిక.

ఇట్లు
"నటశ్రీ"

పాత్ర పరిచయం

పలుతావులలో ప్రదర్శించిన నటీ నటులు.

రాధాకృష్ణ - కాంగ్రెసువాది యదార్థ దేశ సేవకుడు } శ్రీ పి. ఆర్. హోతాగారు

గున్నయ్య - రాధాకృష్ణ పినతండ్రి, అవకాశవాది. నకిలీ కాంగ్రెస్. స్వార్థపరుడు. }
1. శ్రీకాటిరెడ్డి సూర్యనారాయణరెడ్డిగారు
2. శ్రీభట్టిపెనుమర్తి పేర్రాజుగారు
3. శ్రీపంప్రాల సీతారామారావుగారు

కామ్రేడ్ ధర్మం - నకిలీ కమ్యూనిస్టు, బందిపోటు దొంగ. } శ్రీ నటశ్రీ

కామ్రేడ్ రఘురాం - యదార్థ కమ్యూనిస్టు. సింపతైజర్. }
1. శ్రీ నల్లూరి మోజెస్‌మోహన్
2. శ్రీ శ్రీమాన్ శ్రీనివాసన్‌గార్లు

రామశేషపంతులు - తెనిశావలె హాసముగల యదార్థకమ్యూనిస్టు వృద్ధుడు. }
1. శ్రీకందికొండ సత్యనారాయణశాస్త్రి
2. పండిట్ శాస్త్రిగార్లు

కులపతి - కార్మిక నాయకుడు వృద్ధుడు, శాంతమూర్తి, }
1. సి. ఎస్. ఆర్. శర్మ
2. శ్రీ నటశ్రీగార్లు

కలెక్టరు : }
1. శ్రీ డాక్టర్. సి ఎస్. ఆర్. ఆంజనేయులు.
1. శ్రీ తాడేపల్లియుగంధరరావు. 3. శ్రీ కె. సత్యనారాయణ శర్మ. 4. శ్రీ సి. ఎస్. ఆర్. శర్మగారు

D. S. P. : శ్రీ రామారావు పంతులుగారు

పంతులు - గున్నయ్య మిత్రుడు లౌకికుడు. }
1. శ్రీ తాడేపల్లి ఆంజనేయశర్మ
2. శ్రీ దశిక నాగేశ్వరరావుగార్లు

కొండయ్య : శ్రీ డి. వి. వి. ప్రసాద్‌గారు (శివరావు)
గోపశాస్త్రి : శ్రీ పసక నాగేశ్వరరావుగారు
సుధీర్ : కాంగ్రెస్ వాలంటీరు - శ్రీ కోలవెన్ను వెంకటేశ్వరరావుగారు
పండు : చిరంజీవి అరుణ
జలాపతి : (రాధాకృష్ణఅన్నపత్ని) శ్రీమతి సరోజినీదేవి.
జలాక్షి : కామ్రేడ్ వంటు ఆమె చపలాలు, మోసకారి { శ్రీమతి సీత - లక్ష్మీ కోమలి / కుమారి - వాణీబాల
అరుణ : (రాధాకృష్ణచెల్లెలు. చిన్నపిల్ల) చిరంజీవి అరుణ
జాతర సీన్సు - శ్రీ పి. పి. ఎస్. రామారావు-వాణీబాల సోదరుడు
ప్రదర్శకులు :- శ్రీకృష్ణరాయనాట్యమండలి
మచిలీపట్నం (కృష్ణాజిల్లా)
హార్మోనియం :- శ్రీ చివుకుల లక్ష్మణరావు,
శ్రీ పాలావఝుల నరసింహామూర్తిగార్లు.
బ్యాండు :- మాష్టర్ రాము.
వైలిన్ :- శ్రీ పి. రామక్రిష్ణయ్య.
డోలక్ :- శ్రీ హనుమంతరావు.
తబలా :- శ్రీ హనుమంతరావు, శ్రీనరసింహారావు,
శ్రీ రామారావుగార్లు.
నేపథ్యసంగీతం :- శ్రీ కోలవెన్ను వెంకటేశ్వరరావు, శ్రీమతి సరోజినీదేవి, చిరంజీవి అరుణ.
మేకప్ :- రామదాసు & పార్టీ, సుబ్రహ్మణ్యం, విశ్వనాధరావు, పర్వతరాజు.

— • —

దోపిడిముఠా

★

1 వ రంగము

స్వేచ్ఛాపురము. హరిజనవాడ.

(నేపధ్యమున)

(హరిజనవాడ తగలబడుతున్న వెల్తురు కనబడుతూ, ధ్వనులు వినబడు తున్నాయి స్త్రీలు పిల్లల ఏడుపులతో గోలగా వుంది. లాఠీఛార్జి జరుగుతోంది కర్రల చప్పుళ్ళు బాగా వినబడుతున్నాయి. ఒకటి రెండుసార్లు కాల్పులు జరిగిన చప్పుడు వినబడింది కోలాహలం మరీయెక్కువైంది)

(రంగస్థలముపైన)

(తాటియాకుల యింటివసారా, ఒక ప్రక్క కోళ్ళగూడు. వుట్టి, దానిపైన పగిలిన కుండలూ వున్నాయి దణ్ణెముపైవున్న బట్ట తగలబడుతోంది విరిగిన నులకమంచం ప్రక్కగా, భీకరమైన రక్తస్రావంతో వంటినిండా, గాయాలు తగిలి, పగిలినతలతో ముఖమునిండా రక్తధారలు కారుతూ హరిజనవాడ నాయకుడు కులపతిపడివున్నాడు. దూరాననుండి కొందరు వలంటీయర్సుతో సహా కర్రలు లైట్లుతీసికొని, రాధాకృష్ణ కేకలు వేసుకుంటూ ప్రవేశిస్తున్నాడు)

రాధా:- వస్తున్నాం, భయంతేదు వస్తున్నాం! మంచిరోజులు వస్తాయి ఎల్లకాలం కష్టాలుండవు భయంలేదు వస్తున్నాం (వచ్చి తగలడుతున్న బట్టను పారవేసి కులపతినిజూచి ఆశ్చర్యంతో) కులపతీ! కులపతీ! (లేవదీసి) ఈ కిరాతకులుయెంత ఘోరమైనపనిచేశారుఅరెరె! విసరండి సుధీర్ గాలిబాగా రానివ్వండి. (వలంటీయర్సుటోపీలుతీసి విసురుతున్నారు)

కుల:- (రాధాకృష్ణఒడికోవృన్న తనతలను కొంచెంకదిపి కన్ను తెరచి ఏడుస్తూ) రాధాకృష్ణబాబూ! రాధాకృష్ణబాబూ!(కౌగిలించుకున్నాడు)

రాధా:- అధైర్యపడకు కులపతీ! నీవే అధైర్యపడితే యెలా చెప్పు? మా అందరికీ ధైర్యం చెప్పవలసినవాడవు. అధైర్యపడకు. నుఫీర్ మీరు వెళ్ళి ప్రతియిల్లూచూచి అందరికిధైర్యం చెప్పండి.(వలంటీయర్సువెళ్ళారు) కులపతీ! ఏమిటీస్థితి

కుల - (వణుకుతున్నకంఠంతో) నిద్దరపొద్దేల, పిల్లాజెల్లా, తిసీతినకా పడివుండారు పగలెల్లా సెమటోడిశిన పాణాలగటం వల్లా, గాలికస్సైపడివుండాసబాబు అంతలో యీకిరాతకులు ఈజాలీపాకీలేని రాచ్చసమూక గూడెంమీదొచ్చి యిరుసుకపడ్డారు గూడెమంతా గోరెత్తిపోయారు కేకయినబడి కర్ర తీసికొని మంచం మీదనుండిలెగిశాను. సీకట్లో యెనగ్గావచ్చి పట్టుకుకొట్టేశారుబాబూ సుహలేకుండాపోయింది (ఏడుస్తూ) లేకపోతేనా గూడెంలో యీకూరులు కాచెడితే రకతం తాగేవోణ్ని (గూడెంప్రక్కకు తలత్రిప్పుతూ) (ఏడుస్తూ)ఎంతగోరం జరిగిందో సూశారా రాధాకృష్ణ బాబూ

రాధా:- చూడటంయేమిటి? కులపతీ! స్నానంచేసి భోజనం ముందుకూర్చొనగానే కేకలు వినబడినై వెంటనే యేమిటాఅని గున్నయ్య బాబాయిగారివీధిసావడిడాబాయెక్కి చూస్తినిగదా! మంటలూ! గల్లంతు! వెంటనే....

కుల:- తినే తినే వణ్ణంకూడా వదిలిపెట్టివచ్చేశారాదొరా! మాకహలోశ్చంచే. ఆకిరాతకముండా కొడుకులికి యెంత మంటో తమకంత జాలీ దయా గదా బాబు.

సుపి:- (ఆతురతగాపరుగునవచ్చి) రాధాకృష్ణజీ! రాధాకృష్ణజీ! రావాలి, రావాలి.

రాధా:- ఏం? ఏం? ఏం జరిగిందేమిటి?

సుఫీ:- ఆమూలగావున్న సగంకాలిన కుమిలిన యింట్లోకివెళ్ళాం గడ్డిక్రింద ... (తలవంచాడు)

రాధా:- ఆ గడ్డిక్రిందః!

వాలం:- ఒక గర్భిణిస్త్రీ శవంపడివుంది మేంవెళ్ళేసరికి మూలుగు తోంది.

సుఫీ:- ఆమెవద్ద మూలిగేది సగంకాలిన కుక్క ఆక్కడ పడి వుంది. ఆమెచాలాభీభత్సంగావుంది ఆనెత్తుకుగుడ్డలుఅకా లిన జుట్టు అదీగాక గర్భంచీల్చివేశి పిండాన్ని ....

కుల:- (బిగ్గరగా)అః ఆః గర్భిణా అదినామరదలు గొంతెమ్మే! (ఏడుస్తూ)బాబూఏంచెప్పను నామీదదెబ్బపడంగానేమా కేసరి యింటికాడకూడా గల్లంతినపడింది. తనఅన్నగారి యింటి కాడ గల్లంతిని, నాముంగలగానే లగెత్తింది. నింకుకమ పేసుకొని కేసరికి యేమాత్రమో అద్దంమెల్లింది గామోసు ఆకిరాతకులు యింతపనీ సేశారు అమ్మా గొంతెమ్మా! (ఏడుస్తూ)

రాధా:- ఆశవానికి గుడ్డలుచుట్టివేయండి వసండివస్తున్నా! నీవు అధైర్యపడకు కులపతీ!

కుల:- అధైర్యంకాదుబాబు, కడుపువగిలిపోతోంది అయినా. ఏంశెయ్యం, శేతగాని యెదవలమై కూసుండాం కామస్తే

అప్పుని ఏంసెయ్యలేకమోతుఁడాంబాబు,(ఆగి) వణ్ణంబోంశే యెరంగ్డి ఎల్లిజొరంగ బుద్దోళ్ళంతా యికమెలకవ మీదేవుం టూను. కేకమేశానా జెలజెలలాడుతూవత్తారురెగుండి మీద యెవల్లి ఎల్లిరండి.

రాధా:- తినేందుకుతిండి, కట్టుకునేందుకుగుడ్డ, వుండేందుకుఇల్లు లేనిమీలోనన్నా ఆపదకాలంలో పిలిస్తేపలికే హృదయాలు యింకామిగిలి వున్నయి. డాబాదిగి వెళ్ళి గున్నయ్యగార్ని ప్రమాదం జరుగుతోంది రండని పిలచినా తలుపుకొట్టినా చివరకు కొంతకేకలు పెట్టినా సమాధానంలేదు.

కుల:- వూళ్ళోలేరో! వుండా నిద్దరేపట్టిందో దొరావారికి!

రాధా:- నిద్దరేపట్టింది హాం నిద్దరపట్టింది నిద్దర పట్టక గ్రామఫోను పెట్టుకొని డ్యాన్సురికార్డులు వేశికుంటూ, నైట్‌క్వీన్ కొమ్మనుపడకకుర్చీమీదకువంచండిరా అనినౌకర్లనుఅప్పటి వరకూ కేకలుపెట్టే గున్నయ్యగారికి గూడానికి నిప్పంటిం చారు అన్నంలేని కూలీసోదరులు ఆహుతిఅవుతున్నారు. అన్నీవున్నమీరు ఆధరువుగా నిలబడండి"అని యీబీదవాడు వేసినకేకలు జోలపాటలై ఆయనకు నిద్దరే పట్టివుంటుంది కులపతీ! పట్టేవుంటుంది.

కుల:- పిల్లికి శెలగాటం ఎలిక్కి పేణసంకటమూగాబాబు ఆవోరలు యిసుమంటివి సూడాలేరు శెపితే యినాలేరులెండి!

కుర్రా:- (లోపలినుంచి) పెద్దయ్యా! పెద్దయ్యా! (ఏడుస్తూ) కేసరి బాబాయి ఎక్కడెతికినా కనపడటంలేదురా! ఎట్టా?

కుల:- కనమడడురాబాబూ కనబడ్తు, నాతల పగలకొట్టబోయే ముందు అర్జి యాడుసుకొనిపోతున్నట్టు కేకలు యినపడ్డయి యింతలోనన్ను కొట్టేశారు సుహతప్పిన .. (ప్రక్కకు చూచి)ఈరామ్మా యేడవమోకమ్మ! నీజర్త కేసరినితెచ్చి నీకుఅప్పగించేబారంనాది యేడవమోక! (ఏడుస్తూ) పదండి గూడెమంతాపదండిరా! ఎల్లి గాలించి పాణాలువద్దెయినా కేసరినితెచ్చుకుందాం (ఆవేశంతో కదిలి దెబ్బలనొప్పికి కూలబడిపోయాడు)

రాధా:- ఆవేశపడకు కులపతీ! కేసరిని తీసుకువచ్చి వప్పగించే బాధ్యత నాకువదలివెయ్యి(పక్కకుతిరిగి) అమ్మా! కేసరిని నీకు వప్పగించేబాధ్యతనాది, ఏడవకండి ఈ పల్లెలోకల్లా చదువుకున్నాడని, అన్నివిధాలా హరిజనవాడలను పరికించి మంచిమార్గాన పెడుతున్నాడనీ, అతనికిమించిన లేబరు లీడరు యీప్రాంతంలో లేడనీ! ప్రజానీకం సంతోషిస్తుంటే!

కుల:- వాళ్ళకు ఆ కేసరే ప్రాణసంకటం అయ్యాడుబాబు కేసరి నా కేసరా? గూడెంలో పేరుకు పెద్దలంమేముగాని పెద్ద లందరికీపెద్ద మా కేసరేగాదొరా! ఆ తెల్లోళ్ళ పెత్తంలో తంబంయెక్కి ఆనాడు జెండాకట్టాలిశివత్తే సుట్టా తుపా కులతో పోలీసోరొచ్చి నిలబడ్డా జెండాపుచ్చుకుజోరబడి మెట్లెక్కుతుంటే పోలీసులు పితకమొదిశినా, ఆ బక్క పేణంతో జండాను నిలబెట్టికట్టిన మొంగాడే నా కేసరి. తెనుగుదేశం అంతటితో ఆనాడు శబాసనిపించుకున్నోడే మా కేసరి.

సుఫీః- (ప్రవేశించి) అయ్యా! అక్కడికి మీరేరావాలి మేం వెళ్ళలేకుండావున్నాము. చాలా భయంగావుంది

కుల:- ఏం బాబు ఏం? అంత బయపడుతున్నారు. నేనువత్తాను ఆకేరాపకురెవరన్నావున్నారా? సెప్పండి. రకతంతాగేత్తాను.

సుఫీః- వాళ్ళలేరు. ఆరామమందిరం ప్రక్కన పేడకుప్పదగ్గర ఒకయువకుణ్ణి చంపివేశారు. అతని మెడనరం పీకకోసి, పాదాలునరకి, తలవరకూ పేడకుప్పలో తలక్రిందుగా పూడ్చారు. అతనిఅవతలగా చిన్నపాకవుంది....

కుల:- ఆ. ఆ పాకవుంది. అదిమాబావమరదిదే. ఏంబాబు?

సుఫీః- అక్కడ ఒకముసలతను. తెల్లనిపొడుగాటిగెడ్డంవుంది. అతనిరెండుసుడ్లూతీసి, ముక్కుచెక్కి తలక్రిందుగా వ్రేలాడతీశారు. గిల గిల కొట్టుకుంటూవున్నాడు. అతనిని క్రిందకుదింపాం. పాపం ఏవరోతెలియటంలేదు.

కుల:- (పెద్దపెట్టునయేడ్చుచూ) అయుమా మారదేబాబు! మారయ్యా(పడిపోతాడు)

రాధా:- నీళ్ళు. నీళ్ళు. విసరండి. (లేవతీసికూర్చోపెట్టారు)

కుల:- (కళ్ళుతెరుస్తూ) మారయ్య కేసరి కేసరి మారయ్య.

రాధా:- కులపతీ! హైరానపడకు. తమాయించుకో జరిగినదానికి విచారించి ప్రయోజనంలేదు. హైరానపడకు....

కుల:- అంతేదొరా! ఆనాడు నాకేసరివంటోంచికారిన పెతిరకత బొట్టు. యీనాటికీ ప్రతిదేశ సేవకుడికీ మేలుకొలుపు కేకలైనయిదొరా! ఆనాడు అడుతంబంపైకట్టినజెండే యీనాడు ఢిల్లీఎర్రకోటపైపె ఎగురుతూవుంది.

రాధా:- కాని కేసరి స్థితిమాత్రం అనాథుయినాడు ఒకటిగానే వుందిగా! అతన్నిగు ర్తించినవాడు లేరు. అలాటిపవిత్రమైన దేశసేవకుణ్ణి యీకిరాతకులు పట్టుకపోతారా! మనం ప్రతికే వున్నాం కేసరినిర్దోషి అనిరుజువుచేసి కేసరినిరెస్తాం అదిగాక....

కు|రా:- దాహం, దాహం, పెద్దమ్మా మంచీలు (వచ్చికులపతి ముందుపడ్డాడు)

రాధా:- మంచినీళ్ళు మంచినీళ్ళు

కుల:- తెండిరానీయ ఎవర్రాఅక్కడ అరెరె బుడ్డోడుపీక ఎండి పోయిందిరా! రండిరా! రండిరా!

బిరా:- (మజ్జిగకుండ చేతులతో పట్టుకొనిగ్లాసులతోసహావస్తూ) వస్తున్నాం. వస్తున్నాం, దాహంతెస్తున్నాం (ప్రవేశించి చూచి ఆశ్చర్యంగా) కులపతీ! (దుఃఖంతో) కులపతీ! (దాహంకులపతికి, పడిపోయిన కుర్రాడికియిచ్చింది. కుల పతిచాలాఆతురతగాత్రాగాడు) ఎంతఘోరంజరిగిందీ? ఇంకా చూస్తారేం? వీరినిహాస్పిటల్‌కు జేర్చుదాం పట్టండి ముందు. (సర్దుతోంది)

కుల:- అమ్మా! రాధాకృష్ణబాబుకు తగిన యిల్లాలివి దొరికావు తల్లీ! మీయిద్దరూ మాగుడాలకు. తల్లీ తండ్రీని అమ్మా! మీ మేలుపిల్లపిల్ల తరానా మరిచిపోమమ్మా!

బిరా:- దీనికేం కులపతీ! ప్రతిమానవుడియొక్క విద్యుక్తధర్మమే యిదికదా! లెండి, ముందు హాస్పటల్‌కు వెళ్ళదాం

రాధా:- కులపతీ! నేను గున్నయ్యగారివద్దకు యింకొకసారివెళ్ళి సహాయంకోరివస్తాను. నీవు వీరితో హాస్పటల్‌కు పద మంచిరోజులువస్తయి. నీవు అధైర్యపడకు. నీధైర్యమే తక్కినవారికి నిబ్బరమవుతుంది.

కుల:- దానికేంలేబాబుగారు! గాని నేనుకూడా మెల్లిగా గున్నయ్య బాబుగారిదగ్గరికివత్తా! నాయీ దిక్కుమాలిన రూపంసూ చన్నా వారికి జాలికలుగుద్దేమో! వచ్చి మొరెట్టుకుంటాను

ఐరా:- నీవువద్దు కులపతీ! మనం హాస్పిటల్‌కు వెళ్ళాలి. మీరు గున్నయ్యగారివద్దకు వెళ్ళిరండి. లేకులపతీ బళ్ళువస్తున్నయి

రాధా:- నేను వెళ్ళివస్తాను గున్నయ్యగారిని కలుస్తాను (నిష్క్ర)

కుల:- ఎంతపాపుబాగ్యంపట్టిందితల్లీ! మీశేత్తో నన్నులేవనెత్తా లిశినగతిపట్టింపావు (ఏడుస్తూ బాధపడుతూ బలవంతాన వలంటీయర్స్. ఐరావతి లేవతీయగా కులపతి లేచాడు కాళ్ళసాఫీగాశేక కుంటుతున్నాడు. ఐరావతి కాళ్ళసరిచేయ బోగా) వద్దుతల్లి వద్దు మీరు నాకాళ్ళుపట్టుకోకండమ్మా!

ఐరా.- ఫరవాలేదు కులపతీ! నీవు తండ్రివంటివాడివి (కాళ్ళుసాచి నిలబెట్టింది)

కుల:- (ఏడుస్తూ) పదతల్లీ! అదిగో అందరినీ బళ్ళపైన ఎక్కిత్తుం డారుగా పదండి అన్నంలేక గిలగిలకొట్టుకునే మా ఆకలి నొప్పి తమకి తెలిసినట్టుతిన్నదరగని అజీర్తిరోగులకేం తెలుస్తుంది. పదతల్లీ

(నేపధ్యమున కీర్తన)

చూశావా! దౌర్భాగ్యం
దాపేనా యీబీదలకహా ॥చూ॥

ఆపదకాలము ఆదరింపవా
అన్యులతోడను అనుసరింపవా
కూలీరైతూ కుమిలిపోవగా
కూర్చునిచూచే క్రూరహృదయుడా ॥చూ॥

(కీర్తన ఆఖరుచరణం పాడుతుండగా కులపతి వగైరాలు లోనికి వెళ్ళారు. ఈపైకీర్తన చివరిచరణం అంటూవుండగానే, రెండవ సీనుప్రారంభంకావాలి. రెండవసీనుతెరలేవగానే నేపథ్యమున ఆఖరి చరణం అంటూవుండాలి)



దోపిడీముఠా

2 వరంగము
గున్నయ్యగృహం

(భారతమాత పటానికి పువ్వులతో అలంకారం చేసి, హారతివెలిగించి పటంచుట్టూ త్రిప్పుతున్నాడు గున్నయ్య. నేపథ్యమునపాట క్రితంసీనులో వలె పాడబడుతోంది. గున్నయ్య హోకరించికూర్చుని చూస్తూ భారతమాతపటంతో మాట్లాడుతున్నాడు.)

(నేపథ్యమున పాట.)

కూలీరైతూ-కుమిలిపోవగా
కూర్చునిచూచే క్రూరహృదయుడా ॥చూ॥

గున్న :- (కూర్చునిచూస్తూ) అమ్మా! ఇంతవరకూ నీదయవలన ధన్యుడనేగాని, ఇకముందుకూడా యీ పుత్రునిపై నీఅనుగ్రహభాగ్యం అధికంగా ప్రసరింపజేయవేతల్లీ! ఒకనాటికొక నాడు మాపరిస్థితులు తారుమారు అవుతున్నాయి అమ్మా యీవిపత్కర పరిస్థితినుండి మమ్ముకాపాడి, (వెనుతిరిగిచూచి) అందుప్రత్యేకముగా నన్నూ, నాపిల్లల్ని మాత్రమే కాపాడుతల్లీ! మేమంటే ప్రజానీకానికి దేశసేవకులమనే నమ్మకంకలిగించి మేముజేయు ప్రతిచెడుపని సత్ప్రవర్తనగా కనబడులాగు చేయవేతల్లీ! నాకు నాగ్రూపువారికిమాత్రమే ఎన్నికల్లో జయంలభించులాగు అనుగ్రహించుతల్లీ! అలా జరిగిననాడు నీకు బ్రహ్మాండమైన పుత్సవాలు చేయించగలనమ్మా! (నమస్కరించి) బోలో స్వతంత్రభారత్‌కీజై.

పంతు :- (ప్రవేశిస్తూనే) జై. (గున్నయ్యతోపాటుగా జై అన్నాడు) నమస్కారం (గున్నయ్యనుచూచి ఆశ్చర్యపడి) అహహ జై హింద్ గున్నయ్యగారూ! జైహింద్ మాటలలో మాత్రమే కాంగ్రెస్ అనుకున్నాను. ఇకనేం? ఈనాటితో వస్త్రాలంకారపుకొరతకూడా పూర్తిచేశారు. భేష్! చాలా బాగుందిసుమా కోరాగ్రస్సు కొద్దిరోజులలోనే ముప్పయి సంవత్సరాలనుండీ కాంగ్రెస్‌లోపనిచేస్తున్న యదార్థదేశ సేవకుల్నిమించిపోయారు! బాగుంది గాని యికఒక్కటే తక్కువ

గున్న:- ఏమిటయ్యాఅది కూర్చో

పంతు :- ఆఏముందివేరే! వేష్టుకోటు.

గున్న:- అదా? అదిలేకుండానే వుప్పులేనిపప్పాఅని అదిలేకుండానా ఒరేయిచందూ! ఆవేష్టుకోటు యిలాపట్టుకురా!

చందు:- చిత్తం (తెచ్చియిచ్చాడు)

పంతు:- అయితే ఎనుబదిపాళ్లుపూర్తి చేశారన్నమాట రాజకీయ హీరోవేషం! మరితతిమ్మావన్నీ కూడాకొన్నారా?

గున్న:- తతిమ్మావంటే! లెదరుబ్యాగు హ్యాండుష్కీఫ్కు కళ్ళ జోడు, శిల్కువుత్తరీయం; లాఠీ, పార్కర్‌పెన్ను వాటర్ ప్రూఫ్‌వాచ్చి, అఫ్‌బూటూనా?

పంతు:- ఆ. ఆ. అవే ఆపూజాద్రవ్యాలే

గున్న:- అన్నీకొనేశాను, అధికం ఆంధ్రపత్రికకు కూడా ఆరునెల్ల చందా అమాంతంగా కట్టేశాను. మొత్తం 4 వందల రూపాయిలు అయినై అయినా 8 వందలరూపాయలవను

అవుతున్నయి. ఎక్కడకు వెళ్ళినాలేచి కుర్చీయిస్తున్నారు ఈ ఖద్దన్నుమాకు వుండటం, ఆఫీసరు వెంటడవాలున్న బంట్రోతున్నట్లుగా! సిపాయికి మరఫిరంగి ఎలాటిదో మనలాటి దేశసేవకులకు ...

పంతు:- అహహ అలాశలవివ్వకండి. మనలాటికాదు తమలాటి. తమలాటివారికి మాత్రమే!

గున్న:- అదేనయ్యా మాలాటిదేశసేవకులకు వజ్రాయుధం పంతులూ! (వులిక్కిపడి) వాకిట్లోచప్పుడయింది యెవరో చూచిరా!

పంతు:- (వెళ్ళిచూచిప్రక్కకువచ్చి) పూజ్యబాపూజీనూలువడకండనీ, సూత్రయజ్ఞాలు చేయండని. ఖద్దరుకట్టండనీ అనాడు పూరించిన శంఖారావం, ఆ సూత్రయజ్ఞాలఫలితం యెలా ప్రతిధ్వనించి ప్రత్యక్షమయినయ్యో చూచారూ. ఖర్మ. ఆ. (గున్నయ్యవైపుతిరిగి) గున్నయ్యబాబూ. వాకిట్లో యెవ్వరూలేరు, గానిమొన్నమావాడూనేనూ తమరుచెప్పిన ప్రకారమే వచ్చాం. గాని తమరు వుంటూన్నప్రకారం యింటివద్ద మాత్రంలేరు.

గున్న:- ఎక్కడకువెళ్ళానబ్బా! ఏమోగుర్తురావటంలేదు క్షణం తీరికలేదు. ఎప్పుడూఏదోవకటి యితరులపనులపైనే తిరగటం సరిపోతుంది. మళ్ళీఎలక్షన్లు దగ్గరకువచ్చేసినై! నిలబడమంటున్నారు మిత్రులు

పంతు:- తప్పకుండా నిలబడవలసిందే, తమరు! తప్పదు. తప్పదు తప్పదు.

గున్న:- (సంతోషంతోనవ్వుతూ) ఏం అంతఘట్టిగా అంటున్నావు పంతులు?

పంతు:- అహ వేరేయేమీలేదు వద్దన్నాఆగరుగనుక; అన్నివిధాలా పనికివచ్చే మనుష్యులుగనుక తమయీపద్ధతికి తగినట్టు పనివికూడావుంటే ఇకచెప్పాలా! అరచేతిలోవైకుంఠమే!

గున్న:- సరేగాని ఆనాడుమిమ్మల్ని రమ్మన్న విషయంయేమిటి?

పంతు:- తమరు మావాడికిదయచేయిస్తానని ఆశపెట్టిన వుద్యోగం విషయంలోనండయ్యా! పెళ్ళికూడాచేయిస్తానన్నారట.

గున్న:- అవునయ్యా!. అన్నానుపాపం చాలాసార్లుతిరిగివెళ్ళాడట్లే వుంది. రేపు 16వ తేదీగురువారం తప్పకరమ్మన్నమను చూస్తాను. మొన్నప్రిశిడెంటుగారితో మీవాడివిషయం చెప్పా నులే. ఆతురతపడకండి.

పంతు;- చిత్తం అలాగే! తమరు రికమండేషన్ అంయీచేస్తేతిరు గెక్కడిది. అదిమీరుచేయాలి. ఆ అదృష్టంమాకుపట్టాలి గాని, బాబు ఏదిఎలావున్నా తమకోసం తిరగటానికే మావాడికి యిప్పటికి 170 రూపాయిలు అయినైయ్యింది. వుద్యోగంరానేలేదు. ఆడబ్బుఅప్పుయిచ్చినవాళ్ళ యీనెల జీతంతో నోటుపై వసూలువేయరేదేమయ్యా! అనివాణ్ణినత్తి డిచేస్తున్నారట చాలాభీదవాడు గనుక....

గున్న:- మాకుయిదొక్కటేపనిటయ్యా (విసుగుతో, కోపంగా) ఎందుకయ్యా అలాటిడబ్బు తెచ్చుకు తినితిరగటం మామీద నిష్ఠూరాలువేయడమూను. పోనీఅలామాచుట్టూతిరగకపోతే ఆలాతిరిగేడబ్బుపెట్టి క్లుప్తంగాపెళ్ళిచేసికొని చిన్నచిల్లర

దుకాణం చక్కని సెంటరులో పెట్టుకోరాదూ? పిచ్చివాడు. నాకక్షణంతీరికలేదు. నిద్రాహారాలులేవయ్యా మాకు ఈమధ్యమరీని. మీకేమోయీ విషయాలుతెలియవు. యేమిటో మీవిషయాలు చూడటంలేదనుకుంటారు

పంతు:- చిత్తం తమరుశెలవిచ్చింది యదార్థమండయ్యా: అదికాక తమకునిద్రపట్టమన్నాపట్టదు తమలాటిదేశసేవకులకు విశ్రపట్టడమేకల్ల. సరేగాని గున్నయ్యబాబు మావిషయాలకేం వచ్చే (నవ్వుతూ) తమరుమళ్ళీక్రొత్తగా యితరులకు వాటాలుకూడా లేకుండానే సినిమాహాలు ఒకటి, రైసుమిల్లు ఒకటి స్వయంగాకట్టిస్తున్నారటగా?

గున్న:- (నవ్వుతూ) ఔను. నీతోచెప్పినట్టున్నాను.

పంతు:- లేదు లేదు. యింకెవరితోనో చెప్పివుంటారు. బాబు పట్టాలు పారరేకులు దొరక్క రైతాంగం బాధపడి చస్తున్న యీరోజుల్లో తమయీపనులకు, యినుమూ, శిమెంటూ నష్టముఅవుతయ్యేఅని?

గున్న:- పిచ్చివాడ! మాకునష్టయికేమయ్యా! ఏంలోటులేదు. అధికంయింకా మిగులుతుంది అమ్మకానికి. ప్రియత్నంచేస్తాగా మళ్ళీ 16 వతేదీ సుకవారమే పట్నంప్రయాణంవుంది, గూడెంవాళ్ళపనిమీద వెడుతున్నాను.

పంతు:- వాళ్ళపనిమీద వెడుతుంటే....

గున్న:- వెళ్ళేది ఎవరిపనైతేనేమయ్యా! ముందుగాపూర్తిచేసుకునేది మాపనేగా. బయటకువచ్చి మీవిషయమేమాట్లాడాను కాలువతాలూ క్రిందకుపంపే యేర్పాటుజరిగింది. అనిచెప్పి

వాళ్ళవిశ్వసిస్తే పరుస్తాం. పంతులూ అమాయకుడవని నీకో యివన్నీ అన్నానని ఎక్కడన్నా చెప్పావో! నీవూ నీకుటుంబం యిక యీవూళ్ళో కనపించరు జాగ్రత.

పంతు:- అమ్మో చెప్పటమే! చెపితేగిపితే గున్నయ్య బాబుగారంత పరోపకార పారాయణులులేరని చెప్పటమేగాని, యింకొకటి వుండదు. అయ్యా ఇనుము శిమెంటు మిగిలింది చాటుగా యెక్కువధరలకు అమ్ముతానంటున్నారు. అమ్మితే ప్రమాదం గదా! బ్లాకులో అమ్మితే ...

గున్న:- ప్రమాదమేమిటయ్యా! నీమొఖంకొన్నవాళ్ళనువచ్చి ఆఫీసర్లు అడిగితే "గున్నయ్యగారు వుచితంగా సహాయంచేశారయ్యా" అనిచెప్పే ఏర్పాట్లుచేశాను. బ్లాకు బ్లాకు అంటారు. బ్లాకేమిటయ్యా బ్లాకేమిటి? వైటేమిటి, మొన్నటిసారి 6 వేలు గిట్టింది. (ఆలకించి) వాకిట్లోచప్పుడయినట్టుంది. తలుపుతోశారు యెవరోచూడు.

కోటి :- (మగ్గంలోవుండేనాడి, నూలురేషన్‌కార్డుతో ప్రవేశించి) దణ్ణాలండయ్యా గున్నయ్యగారూ!

గున్న:- ఆ ఏమోయిసాలిశెట్టి! ఏమిటి విశేషాలు! సాగవన్ని రోజులు నేస్తున్నావు? నెలకినాలుగు సాగలన్నా నేస్తున్నావా?

పంతు:- న్యాయంగా అంతటిపనివాడే మనకోటివీరయ్య. గాని ...

కోటి:- పెద్దలదయవల్ల నూలుమాత్రంలేదండి. ఈనెలలో యింతవరకు పిడినూలు, కనీసం చెక్కనూలన్నా యివ్వలేదండి.

గున్న:- ఏమయ్యాపంతులూ? ఎందుకనీ?

పంతు:- ఎందుకనా? బుద్ధిగాని, జ్ఞానంగాని, జాలీ, దయలుగాని లేకండి యిప్పటికైనా ఆనేతగానికి-

కోటి:- ఒక్కసాగకన్నా సరిపడ్డనూలు యిప్పించండి. పుణ్యం వుంటుంది. నూలుకోటాతమకుమారిందంటే సంతోషించాం గాని క్రితమేనయంగావుంది. యిప్పుడుపిల్లాజల్లామరీతిండీ తిప్పలూలేక అల్లాడిపోతున్నారు. యిక ఆలోలకిటాఅంటూ మీయింటికివచ్చి కూర్చోవలసివచ్చేట్టుంది గున్నయ్య గారూ!

గున్న:- (ఆతురతతో కోపంగా) ఏయి సాలిశెట్టి నీశాణాపతి మాటలుకట్టిపెట్టు. జాగ్రతసుమా?

కోటి:- ఏంతప్పుచేశామండీ-కేకలేసుకుంటారుఅట్టా?

గున్న:- కేకలేమిటోయి, లేకపోతేనీపిల్లలతోవచ్చి నాయింటి ముందు యెందుకు కూర్చుంటావు? కూర్చుంటేబైటికి యీడ్పిస్తాను తెలిసిందా?

పంతు:- ఆ. ఆ. అంతపనీ చేయిస్తారు శ్రీ గున్నయ్యబాబుగారు కోటిపీరయ్యా! ఎందుకని అలాపొరపాటుగా మాట్లాడావు? పొట్టలోత్రాణలేకా? విను. నీకు అలాటిపరిస్థితివస్తే (ప్రక్క కుతీసుకొనివెళ్ళి) కుటుంబసహితంగా మాయింటికివచ్చే యండి.

కోటి:- వస్తే?

పంతు:- వస్తే, మీరూమేమూకలసి యీకోచోటికిపోదాం. లేకపోతే ఏదోచేదాం! అంతేగాని యిక్కడకు మాత్రంరాకు - తెలిసిందా

కోటి:- (కోపంగా) అయితే ఏమందోయి గున్నయ్యగారూ! ఈ నెలలో నాచీటీమీద రావలశిననూలుయివ్వాలా? నూలువొచ్చి

పదిహేనురోజులైంది. ఎందుకనియివ్వలా? అసలేకురవా! అందులో పొట్టిఅని సవాళేరులో....

గున్న:- (కోపంగా) ఓరేయిపాలిశెట్టి. నోరుమూయి. మితిమీరి మాట్లాడుతున్నావురా!

కోటి:- ఒరేయిగిరేయి అనపోకా! గున్నయ్యా! నోటికొచ్చిన్నగా రానియ్యి ఏం కూటికి ఓపోళ్ళమంటితే కులానికిబెదనుకు న్నావా? జాగ్రతగామాట్లాడు

గున్న:- (కోపంతోలేచిచెయ్యెత్తి) ఏమిటిరానువ్వు

కోటి:- (నాడివిలువునపుచ్చుకొని) రారా! ముందుకురావెపుతా! నాడి మూడుపట్టునదింపుతా! బుద్దిన్నాబాగుపడుతుంది. రా, రారా

పంతు:- ఆ. ఆ. ఆగండి గయోపాఖ్యానమల్లే, అభినవ రామాంజ నేయయుద్ధమల్లె యిదేమిటి? యిదేమిటి? ఆగండి, వుభ యులూ ఆగండిబాబు, శాంతించి కూర్చోండి. (అపాడు)

గున్న:-(కూర్చొని రొప్పుతూ) అసలునీకు యీనెలలో, నూలే లేదుపో. పోరా! నీచీటీతేది అయిపోయింది, నీకునూలు లేదు, మురిగిపోయిందిపో.

కోటి:- అంటే నాకురావాల్సినూలును అతారీకేమురగపెట్టి మింగిదా పెద్దపులల్లే గున్నయ్యగారూ! ఒక్కరోజుదబ్బువొరక్క ఆలశ్యమైతే నూలుకోటా మురిగిపోయిందంటావు. పోయి యేమయింది బ్లాకులో....

గున్న:- నోరుమూయిరా, నేతివెధవ (చాలాకోపంగా కస్తైర్రచేసి) అసలు ఈనెలలో నీచీటీమీదనూలురాలేదు. నీకిచ్చేనూలు లేదు. ముంచు నాయింట్లోనుంచినడూ! నడూ! నడవరా:

కోటి:- ఒరేయ్ సన్నా! (కడుపురగిలి ఆవేశంతో) నిన్ను గనక యీరోజునుంచి కోటానోటు అడిగితే నేను సాలిపరాంకుశం కొడుకునేకాను: నాకోటానోటులుకూడా బ్లాకులో యెప్పుడూ అమ్ముకుంటూ నువ్వే బాగుపడిపావు (చీటీచించి పారేసి నాడినేలకేసికొట్టి) ఒరేయ్ నీయీలాగనేను నీలాంటి వాళ్ళమూలాన మాదేశసోదరులు మలమలామాడిపస్తున్నారంగందా మాపిల్లలవుసురు మావుసురూ మీకు, మీపిల్లపిల్లతరానాతరాలు తగులుద్దిరాగున్న, బాగుపడు అంటావా, నేత్తినేస్తు కొంతకాలానికి ఆ బ్లాకులోనే నీప్రాణంపదులు (నిష్క్ర)

సన్న:-(కొంచంసేపు నిశ్శబ్దంగా ఆగి, పకపకానవ్వి.) పోతులూ మనం నోటును బ్లాకులో అమ్ముతున్నట్టు యీ వెధవలకి ఎలాతెలిసింది.

సంతు:- ఏమోగాని సన్నడీ. ఈదేశం పాత్రికేయులు; నోటులకోసం చాలా యిబ్బంది పడిపోతున్నారు. ప్రాచీన భారతదేశప్రతిభను ప్రపంచానికిచాటిన అగ్రగణ్యులు, ఆనాడువారిదే ప్రథమస్థానం. అలాంటివారికి యీస్వతంత్ర భారతదేశంలో యిలాంటి దుర్గతి పట్టింది ఆగ్రహించకండి ఒక్కమనవి. వాళ్ళవిషయంలో సన్నా ఓపకొంచెం పట్టుపడవాలని యీదీనుని ప్రార్థన.

సన్న:- పట్టుపడితే పక. ఏంచేశావయ్యా! నైసుండిన్నూరు దానికారణం మేగాని అదిగాక ఆతీక్షణదౌర్జన్యమా! మర్యాదగామన్నా అక్కర్లా?

పంతు:- చిత్రం. ఆకలిపొట్టలతో, ఆతురతకొద్దీ అలా ఆవేశపడుతూ వుంటారు లెండి.

గున్న:- దేనికైనా స్థిమితంకావాలయ్యా. పంతులూ!

పంతు:- అన్ని విధాలా బాగావున్న తమలాంటి వారికున్నంత స్థిమితం ఏమీలేని మావంటివాళ్ళల్లో ఎలాకనుపిస్తుంది చెప్పండి వున్నంత వరకు నూలును ప్రభుత్వం మీ హోలుసేలు డీలర్లకు పంపుతూనేవుందె. తమకు హోలుసేలుతోపాటు రిటైలు కూడావుంది - గానితమరు మాత్రం కొంచెం ఉదారం చూపించాలి....

గున్న:- వుదారంకాక యేమయ్యా! యీ ఒక్కదాంట్లో లాభంతోనే కూర్చున్నానేమిటి? మిగిలిన ఇనుమూ, సిమెంటు అమ్మితేఒక్కసారే ఆరువేలుగిట్టే ఏమిటి అలా మాట్లాడుతావు నీవుకూడా?

పంతు:- మరిఅలాటి పెద్ద పెద్ద లాట్లు పడుతూకూడా నాలాటి బక్క వాళ్ళమీదకూడా రథాలు తోలుతుంటే ఎలాచెప్పండి

గున్న:- అదేమిటయ్యోయ్ పంతులు అలా మాట్లాడావు?

పంతు:- మరినాదో గొడవ వుంది. మొన్న అర్ధరాత్రివేళ పిల్లపాలలోకి పంచదారకావలసివచ్చింది. పూటకివెంటబడ్డాను, గాని పంచదారఏది?

గున్న:- ఏమయింది?

పంతు:- ఈతవా! కోటాలోవచ్చిన పంచదారంతా తమస్నేహితుని యింట పెళ్ళని తమరు స్వీకరించారట - ఎవరండీ అన్నే

హితులు? విడిగాకూడా దొంకుతుంపిలెండి పంచవార కోటాసంగతిమనవిచేశా?

గున్న:- ఆస్నేహితునిది కుంభకోణం పట్నంలో మనకి ఎవరితో ఏపనికావాలన్నా వారుచేసివేస్తారు. అన్నిభాషలువారే మాట్లాడుతారు. మొన్ననాకు కావాలంటే 50 వేలు 6అణాల వడ్డీమీదయిచ్చారు మరి యిక్కడవడ్డీ 1-8-0 వుందిగా అందుకనిమన వాళ్ళకి నేను రూపాయిచొప్పునే డబ్బు యిచ్చాను.

పంతు:- ఓహోహో! అంటేమనవారికి అర్ధరూపాయి రాయితీచేశా రన్నమాట! బాబుమరినోటులో రూపాయివడ్డీ వ్రాయవచ్చా

గున్న:-ఏమిటయ్యా అపిచ్చిప్రశ్నలూనువ్వాను, నోటులో రూపాయివడ్డీ ఎందుకుచూపిస్తాం? ముందేమినహాయిస్తాం ఇన్నినాళ్ళనుండీ మాతోతిరుగుతూ యీమాత్రంగ్రహించ లేదేమయ్యా? పిచ్చిబ్రాహ్మడా!

పంతు;- చిత్తం. ఏదిఒక్కసారన్నా నన్నుకూడా తమవెంట తీసి కొని వెళ్ళిచూపించరాదా. తిరిగిచూద్దును. తమదయలేదు

గున్న:- ఊతిరగటంనీకుదేనికి పంతులూ? ఊతిరగటంలో ఒకకిటు కుంది, ఏమిటంటే! గ్రామాల్లో పనులు కావలసినవాళ్ళు, మాఖర్చులన్నీ వాళ్ళేభరించి మరీతీసుకొనివెళతారు మమ్మల్ని. పెద్దవాళ్ళదగ్గరకు. పోతేనిన్నునేతీసుకొని వెళ్ళాననుకో, నీఖర్చులన్నీ నేనుపెట్టి యింటికి వచ్చిన తరువాతనీతో యేప్రాంశరీనోటో వ్రాయించవలసివస్తుంది అప్పుడు నీవేమియివ్వగలుగుతావు? చెప్పు.

పంతు:- (నిశ్చేష్టుడై) రామ! రామ! భవిష్యత్తుమంచేసలవిచ్చారు ఈతిరగటం నాపదేనికిగాని పంచదార దయచేయింపండి పోతాను. రెండవది మావాడిని 16 వతేదీనే రమ్మన్నారు. ఆనాడే పట్నంప్రయాణమూ పెట్టుకున్నారు. మరిమావాడు ఆనాటికి కాళ్లుకొట్టుకుంటూవస్తే యేంచెప్పమంటారో శలవిప్పించండి.

గున్న!-(చికాకుగా) విసిగించకు పంతులూ చాదస్తంగా!

పంతు:- చిత్తం అవునులెండిఉన్నది, వారానికి ఏడురోజులు, నెలకు ముప్పయి తారీఖులూనాయె. వచ్చిపొమ్మేవాప్ప వేలూమ్మవలాయె మీరుమాత్రం యేంచేస్తారులెండి. నే నే మావాడితో చెప్పేస్తాను ఎక్కడన్నా రెండెకరాలపొలం చూచుకొని....

గున్న:-పొలంఅంటే గుర్తొచ్చింది. పంతులూ! కాంగ్రెసుధర్మమా అంటు, రాజకీయ బాధితుడుగా మొన్న మనకిచ్చిన ...

పంతు:- అహహా! మనకిచ్చినకాదు. తమకుమాత్రమే యిచ్చిన

గున్న:-అదేనయ్యా నాకిచ్చిన ఆపది యెకరాలభూమీ మంచిదానో కాదో, నీళ్ళవసరుదానోకాదో చూచావా?

పంతు:- ఆ. ఆ, చూచాను. పొలానికేం. గనిగడ్డ, గానిపంట బోదుకుపైన యెగస్పార్టీ వాళ్ళభూములున్నయి, మరిసకా లానికి నీరురానిస్తారాఅని....

గున్న:- నాయీచేలోకిగనుక నీరేరానివ్వకపోతే వెంటనే పోలీసు వారివద్దకుపోయి, కావు, కావు, అంటాను.

పంతు:- కా, కా, అంటారా? అంటే

గున్న:- కా అంటే కమ్యూనిష్టు అన్నమాటయ్యా!

పంతు:- రామరామ! మీచేతిలోకి నీపరానీకవోయినా! మీరుచేసే ప్రతి.... పనీతప్పుఅన్నా! మీమాటకుఅడ్డంవచ్చినా! వారి వల్లా కమ్యూనిష్టులనడమేనన్నమాట? పోలీసులతోబాధింపచేయడానికా.

గున్న:- ఆ. అంతే!

పంతు:- మరికొంతకాలానికి, వాళ్ళప్రాబల్యం పెరిగితేనో! తమయాచర్యలవల్ల!

గున్న:- వెంటనే మేమూఅందుల్లో మెంబర్లమే!

రాధా:- (ఆతురతతో ప్రవేశించి) నమస్కారం బాబాయిగారూ

గున్న:- రా రా కృష్ణా రా! కూర్చో! ఏమిటి యింతతొందరగా వచ్చావు.

పంతు:- నమస్కారం రాధాకృష్ణబాబు.

రాధా:- నమస్కారమండీ బాబాయి, రాత్రిగూడెంలో జరిగిన ప్రమాదం విన్నారుగా! రాత్రిమిమ్మల్ని పిలిచాను. చాలా సార్లు మీరు పలకలేదు.

గున్న:- ఓహో! అల్లాగా! నేను యిప్పుడేవిన్నాను. ఏదో కొంచెం గందరగోళమే జరిగిందంటగా! (తాపీగా)

రాధా:- (ఆతురతగా) కొంచెమేమిటి బాబాయి? మానవులెవ్వరూ? చూచిగాని, వినిగాని, సహించలేనంత సంఘటన జరిగింది.

గున్న:- (నవ్వుతూ) ఏమిటరా? అంత ప్రమాదం? ఉప్పెనగాలీ రాలేదు. భూకంపం వచ్చినట్లు కూడా లేదే?

పంతు:- ఎవరికన్నా అర్ధరాత్రివేళ పిల్లి పాలలోకి పంచదారలేక పోయిందేమో!

గున్న:- (చిరాకుగా) పంతులూ నీమతి పోంతం వెడిందిగాని నీవు లోపలకు వెళ్ళి చందు యేం చేస్తున్నాడో చూచి కూలీలు సరిగా పనిచేస్తున్నారో లేదో చూడు పదవస్తున్నా.

పంతు:- చిత్తం అలాగే (లోనికి వెళ్ళాడు)

రాధా:- బాబాయి, అరెంపూ వచ్చినదానికంటే యెక్కువ పఖీభత్సం జరిగింది మీరు ఒక్కసారి రండి. ప్రత్యక్షంగా చూడకు గాని, గూడాన్నంతా భస్మం చేశారు. కులపతిని గూడా బాగా కొట్టారు. ప్రమాదమైన దెబ్బలు తగిలినై. గాయాలు తగిలినవాళ్ళందరినీ హాస్పిటల్‌కు చేర్చాం వాళ్ళకు పన్ను పాలకు, ఇళ్ళల్లో మూలుగుతున్న వారికి ఆహారం మొదలైనవి మీరు సహాయం చేయాలండి బాబాయి

గున్న:- తమ దూరం పడదు లేదు మొత్తం డోలవి వాళ్ళను సహాయము లకేంగాని నీవు యింటి వద్దనుండి యెప్పుడు యిల్లు దేరావు? శోభనాద్రి అన్నయ్య యింటి వద్దే వున్నాడా?

రాధా:- ఆ వున్నారు నేమ రాత్రి బయలుదేరాను. ఏంటిలా ప్రశ్నించారేం? బాబాయి.

గున్న:- ఏముంది, రాత్రి శోభనాద్రన్నయ్య వచ్చాడు. ఇంత కష్ట సుఖాలు మాట్లాడుకున్నాం. పెద్దవాళ్ళు యింకా బ్రతికే

వుంటిమి మీకుఅడ్డంమరి మీఅంతదేశశేవాభావాలు మాకు లేవాయె.

రాధా:- అని ఎవరన్నారండి మిమ్మల్ని మీరుముందు బయలుదేరిరండి. మీరువచ్చి వారికి తలోకాస్తయిస్తేసేవారు బ్రతికే ....

గున్న:- ఆవిషయాలు అట్లాఆపి, కొంచెంమామొరకూడా వినుమరి నీవుమాఅన్నగారికి ఏకైక పుత్రుడవు. ఆయనచూస్తే పెద్దవాడయ్యాడు వున్న ఆస్తినంతా యిలాగూడాలసేవకై అర్పించావుగందా! అన్నీ బాగానేవున్నాయి, కానిఒక్క విషయం ఏమిటంటే నీయింట్లోసంగతి నీవన్నా చూచుకోవాలి లేదా. యితరులయిండ్లలో సంగతులు మాత్రమే మేంజూడటం తెలిసిననీయింట్లో సంగతులుజూచేందుకు మరొకరురావన్నా రావాలి, ఔనా? మరిఅలాంటిదేం కనబడదేం? అసలుయీవిషయంతేల్చిముందు, తక్కినవి, నన్నడుగుచెపుతా, కూర్చో స్తిమితంగా ఆలోచించు, యిప్పుడుమునుచుకుపోయేదేమీలేదు

రాధా:- బాబాయి, అవన్నీతరువాత జూడొచ్చునుగాని ముందు గూడెంలచూచి హాస్పిటల్‌కు వెళదాంరండి. వాళ్ళచాలా ప్రమాదస్థితిలోవున్నారు.

గున్న:- అంటేమేంచెప్పేదిబోయింది? మీరుచెప్పేదిమాత్రం మేం వినాలేం? వినిఆచరణలోపెట్టాలి. పెట్టితీరాలికూడాను! ఏరా? (కోపంతో)

రాధా :- అంత ఆగ్రహపడతారేంబాబాయి?

గున్న:-శాంతమూర్తివోయిఆగు-కట్టిపెట్టు. (అటుఇటూతిరుగుతూ) ఇంట్లో కుండలు డొంకీలుకొడుతున్నకొద్ది బయట దేశ సేవ యెక్కువైంది దేశసేవ. మింగమెతుకులేదుగాని మీసాలికి సంపెంగనూనెఅని చేసికొచ్చిన దేశసేవలురా యివి. కుర్రపెత్తనాలు మొదలుపెట్టావు. కుర్రపెత్తనాలని

కుల:- (ఫకీర్‌పై చేయివేసికొనివణుకుతూ కట్లతో ప్రవేశిస్తూ) దండాలుదొరో! ఆరిదేంపెత్తనముందిలెగుండీ.

రాధా:- (వెనుతిరిగిచూచి తొందరగా కులపతివద్దకువెళ్ళి) నీవు కూడావచ్చావా కులపతీ! ఎందుకువచ్చావు. వస్మకదలిబరువు చేయదూ?

కుల:- చిన్నదొర సాచ్చాత్తుదైవమేబాబు, ఆరికేంకొరతవుండాది దొరా!

గున్న:-నోరుమూయవోయి. ఉన్నపొలం, యిల్లు, దేశంకోసం, ధారవోసి ఇంట్లోపెండ్లాంచీరఅడిగినా! చెల్లెలుచొక్కా అడిగినా! చూద్దాం అవకాశంవస్తుంది అవిపత్రికలభాషవాడటం. వేళకుకంచంలోకి లేకపోయినా మంచినీళ్ళుత్రాగి టోపీ ధరించివీధిలోకిరావటమూరా మీచిన్నదొరగారికి తక్కువ లేనితనం. తనకుమించినదానంచేయమని యేశాస్త్రంచెప్పిం దిరాకృష్ణా! భగవద్గీతకూడా తనకుమించినదానంగాని మరొకటిగాని చేయవద్దని ఖండించిందే. నీకుబుద్ధియిట్లా మారిందేమిరా?

రాధా:- ఆర్థికబలీయంవున్నవాళ్ల లేనివాళ్ళకు అవుసరానికి సహాయ పడకపోతే ప్రపంచననకఎట్లాగో చెప్పండిబాబాయి. అట్లా

వినియోగపడని ఆర్థికానికి విలువేముంటుంది. అదీగాక మీరుచెప్పినట్లుచూచినా! భగవద్గీతలోకూడా "పరోపకార పుణ్యాయ, పాపాయ పరపీడనం" అని భగవానుడుశెల విచ్చాడుకదండి. పరార్థజీవనంగడపడమే పవిత్రహైందవ మతలక్ష్యంగాని నీచమైన స్వార్థజీవనంగడపడం హైందవ మతధర్మంకాదనికూడాతమకుతెలుసునే! గనుక ఆఆపత్తులో వున్న యీబీదసోదరులకు తోచినసాయంచేయండిబాబాయి

కుల:- రక్షించికాపాడాలి గున్నయ్యదొరో! మీపిల్లలతోసమాణం బాబు పాదేయపడి మొక్కుకుంటుండానుదొరో! ఆపదకాలం బాబు (ఏడుస్తూ)

గున్న:-ప్రాధేయతావద్దు అవిధేయతావద్దు నేనుయిప్పుడు కూలీలకు చేశేసహాయంయేమీలేదు

చందు:- (ప్రవేశించి) అయ్యా, గిండీరేసెస్ బుక్కీవచ్చారండి

గున్న:- ఇంకా మొత్తంపంపరేదుట్రా! లోపలికిరమ్మను

బుక్కీ:- (హ్యాట్, బూటుతో శిగరెట్టుకాలుస్తూవచ్చి) హల్లో గున్నయ్యజీ! గుడ్‌మార్నింగ్

గున్న:- రండి, కూర్చోండి మాగుమస్తావట్టిసోమరి, ఆలస్యానికి యేం అనుకోకండి

కుల;- దొరో! మంచోలేకుండావుండాను, నామనయికూడాకాస్త యినండిబాబు గూడెమంతా నాశనమైపోయింది. పిల్లా జల్లా అంతా, అణ్ణం సీక్కలేక గోరెట్టిపోతుండారు. మీపాదాలముంగల బతికేవోళ్ళం కనికరంచూపండి తండీ

బుక్కీ:- వాటీజ్ దిస్ న్యూసెన్స్, హౌ యూజ్‌విస్ మర్డీఫెలో (కులపతినిచూపి) గోయువే వోల్డుబగ్ గోయువే!

రాధా:- (కోపంతోచెంపపైకొట్టి) షటప్ రాస్కెల్ ఫస్టుఫెల్ యూ గెటెవే! వస్తూ యిక్లా కాలిమాడిచచ్చే ఏడవటవచ్చి అన్నంలేదని మొరెట్టుకుంటుంటే తిన్నదరక్క ఆడేగుర్రపు పందేలకు డబ్బుప్రోగుచేసికొనే దగాకోరుగాడిదవు నీవు తిడ తావురా! లేముందు. యిక్కడనుంచి (చేయెత్తాడు)

కుల:- (పట్టుకొని) ఆగుడొరా!

బుక్కీ:-(వణికిపోతూ) ఎక్స్యూజుమిసర్, (ఏడుస్తూ) ఎక్స్యూజుమి. (గున్నయ్యచాటుకుపోతాడు)

గున్న:-(కోపంగాబుక్కీకి అడ్డంవచ్చి) ఒరేయిక్రిష్ణా నీకుబుద్ధివుందా లేదా? ఏంపనిరాఅది నేనుంటూ కూలీపుచ్చుకునికి యిచ్చేది దమ్మిడీలేదు. ముందునీతోసహా అందరూ నాయింట్లోనుంచి వెళ్ళిపోండి. నాయింటికివచ్చిన పెద్దమనిషిని చేయిచేసు కుంటావురా! బుక్కీగారూ? బుక్‌చేసుకోండి (ధీమాగా) సెకండురౌండులో, శంకర్‌జాకీగావున్న థండర్‌బోల్టుపైన రెండువేలు విన్‌లోవేయండి శకుంతలమీద, సీతాదేవిమీద ప్లేసులో రెండేశి వందలపైన వేయండి.

బుక్కీ:- (వ్రాసుకొని) మనీసార్.

గున్న:-ఒరేయిచందూ! వీరికిరెండువేల అయిదువందలు యివ్వ మన్నానని గుమాస్తాగారితోచెప్పు. వీరినితీసుకొనిపెప్పు వెళ్ళండిసర్!

చందు:-చిత్తం, రండి

బుక్కి:-వెళ్ళివస్తానుసర్ నమస్తే (రాధాకృష్ణనుచూస్తూ బెదిరి పారిపోతాడు)

సు:ధీ:- గున్నయ్యగారూ! గుర్రపుపందాల్లో డబ్బువేయటానికి, పట్నాలచుట్టూతిరుగుతూ! తాగితందనాలాడటానికిమాత్రం డబ్బువుంటదిగాని వళ్ళాయిల్లూకాలి పిల్లాజిల్లాతిండిలేక మాడిచస్తున్నారంటే ధర్మంచేయటానికి డబ్బులేదా? డబ్బు లేకా? బుద్ధిపుట్టకా? చేతులురాకా?

గున్న:- నోరుముయ్యరా! ఎవడవురానువ్వు? బయల్దేరావ్ బుడ్డకేతి గాడల్లే యిక్కడ డబ్బుతేరగాలేదు. ఇదిడబ్బుగావి, చెట్ల మంచి కోసితెచ్చేచింతపండుగాదు. నడునడు నడవండి!

కుల:- బాబూ గున్నయ్యబాబూ! యెయ్యమందిజనం ఎదురుసూత్తా వుంటారుదొరో! ఎల్లిపొమ్మంటారా?

గున్న:- అవశ్యం.-మీరువచ్చినపని యిందాకేఅయిందిగా వెళ్లిరండి వెంటనేవెళ్ళండి (కోపంతో)

కుల:- (ఆవేశంతో)యెళ్ళకవుండంలెగుండిదొరా!వుండమారాజులు పోఅంటే పోతాం, రాఅంటే వత్తాంగా! మా కూలోల్ల యిసయంలో తమకేం యిబ్బందివుండదుగాదొరా! (ఏడుస్తూ) ఎడతాంపోపి!

గున్న:- వెళ్ళటంగాదు, వెంటనేవెళ్ళండి.

కుల:- యెళ్ళినత్తాం యింతకంటే ఆదేసుకం అంతేగా! (ఏడుస్తూ) ఒరేయికూలిముండాకొడకా (ముఖానకొట్టుకొని) నీకెంత

గతిపట్టిందిరా! (ఏడ్చి) పదా పెటు_త్తంతో మొరెట్టుకుంది గాని

రాధా:- (కులపతినిపట్టుకొని కళ్ళవెంటనీళ్ళతో) పదకులపతీ! ఏది ఎలాజరగాలో అలా గేజరుగుతుంది. అధైర్యపడకు పదా వెడదాం

గున్న:- మీచిన్నదొర ధైర్యంచెపుతూనేవుందే, వెళ్ళరా! కులపతీ!

రాధా:- (కళ్ళయెర్రజేశి వెనుతిరిగి) బాబాయి మీరుమాట్లాడేది చాలా అసభ్యంగావుందండి. మానవుడుతనతోటిమానవుడికి తనస్వాధీనంలోవున్న కొంతపదార్థాన్ని జీవితావసరాలకు వినియోగించమనిఅడిగితే వాటిపై అధికారం తనచేతిలో తాత్కాలికంగావున్నదిగదాఅని, అవసరవసరాలను గుర్తించ కుండా వీల్లేదనడంతప్పండి భావికాలంలో యిదిచాలాచెరుపు తెస్తుంది. మీరు మీపంధాను మార్చుకోవాలిబాబాయి

గున్న:- గుడ్డొచ్చిపిల్లవెక్కిరించినట్లు నీశ్రీరంగనీతులు నాకుచెప్పక నడవరా! ముందు. నోటికివచ్చిందల్లావాగటమేనా? చిన్నా పెద్దాఅక్కరలా?

రాధా:- బాబాయి, ఈనాటి మీయీవుద్దేశ్యాన్ని యేనాటికైనా దిద్దుకుతీరుతారు, తీరాలికూడాను. మీయీపంధా చాలా క్రూరమైందనికూడా గుర్తించండి

గున్న:- ఒరేకృష్ణా! (కోపంతో) అతిగావాగావా? పళ్ళురాలకొట్టే స్తానుపో!

రాధా:- అహాహా! తిండీబట్టాలేక దహనమైనకొంపలతో కాలినశరీ రాలతో మీముందుకువచ్చి దేహీఅంటున్న మీబిడ్డలలాటి యీకూలీసోదరులకు సహాయంచేయండనటం అపరాధమా? మీహృదయంలో జాలి, దయఅనేవి మరుగునపడిపోయి నయ్యాబాబాయి?

గున్న:- (లేచి) నోరుమూయరావెధవా (చెంపపైకొట్టాడు, మళ్ళీ చేయిఎత్తాడు)

రాధా:- (కోపంతో పెద్దకేకగా) ఆగండి (గున్నయ్యఅదిరిపడ్డాడు)

చ॥ కంటిరటయ్య ఓ గణితికెక్కిన తెన్గువుదారులార జే
గంటగకొట్టి చెంపపయి ఖర్మముకాలె కఠోరదౌష్ట్యమా?
గంజియులేదె! కట్టుటకు బట్టయులేదె? గృహంబులేదె? ఛీ
గంగయులేదె? బీదకిల రక్తపుధారలె పానియంబులా?

(రాధాకృష్ణ, కులపతి, సుధీర్ నిష్క్రమించారు)

గున్న:-(కుర్చీలో కూలబడి) పంతులూ! పంతులూ!

పంతు:- (ప్రవేశిస్తూ) అన్నీవిన్నాను చాటునవుండి యేమిటీపిచ్చి గోలా వీళ్లూను, డబ్బుతేరగాపడివుంటుందిటండీ తమవద్ద మాత్రం. ఎంతనియిస్తారుచందాలు!

గున్న:- చూడవయ్యా వాళ్లవ్యవహారం వాళ్ళూను. వడ్డీకూడా డబ్బుదొరక్క చస్తుంటేఒకప్రక్క, చందాలు కావాలిట వీళ్ళకి ఒప్పుకావాస్తే పెళ్ళిపదాలని నన్నేఆడుగులాడేసయ్యా ఎవ్వరుచూచినా చందాలు.

పంతు;-అట్టే ఆలోచిస్తేగా ఒక్కటేతోస్తుంది. తమయిూ(దస్సు తెస్తోంది యిూలాటియిబ్బందులన్నీ!

గున్న:- అంటే యిూ(దస్సువేశి తుంది. దేశసేవ చేస్తామని. అందరికీపంజాలు యిస్తామనీగద్దకా?

పంతు:- మరి?

గున్న:-దేశసేవకులవద్ద, ఆఫీసుల్లోనూ, మనస్వంతపనులు చేయించుకోవటానికీ యిూ(దస్సు గాని! అందుకుకాదు పంతులూ! అదిగాక యిూ(దస్సు ఒక్కటేవేస్తామని యెక్కడన్నాం యిదివేస్తాం అవుసరమైతే క్రితం(దస్సూ వేస్తాం.

పంతు:-చిత్తం! తమకత్తికి అన్నివిషయాల్లోనూ రెండువైపులా పదునువుండిగా వూళ్ళల్లో కావలసిన అన్నియేర్పాట్లూ చక్కగాచేశి తమరేమోపట్నం చుట్టూహాయిగా తిరుగుతూ వుంటారు. తమయేర్పాట్లప్రకారం వూళ్ళల్లోజనం, కొట్టు కుచావటం మధ్యమాలాటి ఒక్కవాళ్ళపైన విరుచుకు పడటం మేంనలిగిపోవటం జరుగుతోందిగా! మాజన్మలు వృధాఅండి.

గున్న:- అంతవిరక్తివచ్చిందేమయ్యా?

పంతు: విరక్తిగాక యేమిచేయమంటారు చెప్పండి? ఒకప్రిక్క బి. యే. ఫస్టుక్లాసులోప్యాసైనమావాడికి వుద్యోగంలేదామె యింట్లోదూరికూర్చోవలశివచ్చె ఎలా? ఏదిచూచినాఅధ్వా న్నం శత్రుమధ్యంబాబుమావని

గున్న:- విచారపడకుపంతులు మీవాడికి వుద్యోగం నేనుయిస్తాను మీవాడికి వుద్యోగంయిద్దామనే డ్రయివర్లనూ, క్లీనర్లను మాత్రం మాట్లాడాను

పంతు:- చిత్త చిత్తం తమరు బస్సురూట్లకుకూడా ప్రయత్నం చేస్తున్నారట విన్నాను.

గున్న:- ప్రయత్నమేమిటి? ఆర్డరేపడింది. మీవాణ్ణికండక్టరుగా పెట్టు ప్రారంభంనుంచే 15 రూపాయిల చొప్పునయిచ్చే భారంనాది

పంతు:- (నివ్వెరపోయి) ఆ! ఆ! బి. యే. ప్యాసయినమావాడికె 15 రూపాయలు జీతంయిస్తారా? వెన్నువెంట చలికూడా వచ్చింది. ఇంతకూచక్రంఅంతాతమచేతిలోవుందికావివ్వండి బాబు

గున్న:- అవి మీరనుకుంటున్నారుగావి చస్తున్నాం పంతులూ; పైకి పేకపోతుగాభీర్యంగా ఏడుస్తున్నాంగావి, ఆఫీసర్లుమా మాట యిదివరక్కుమల్లే వింటంలేదయ్యా! అందుకే యేఆఫీసరు వచ్చినా. వెళ్ళదలచలేదుయిక. ఐనా అఫీసర్లలెక్కనాకే మిటి ఎవ్వరువచ్చారన్నా కదిలేదిలేదు. అఫీసరంటేలెఖా? జమా?

కుర్రా:- అయ్యా. కలెక్టరుదొరగారు బంగాళాలోకి మకాంవచ్చారట తమరివి పిలుచుకురమ్మనమంటున్నారవి మనిషివచ్చాడండి

గున్న:- (ఆతురతతోలేచి) ఆ. ఆ. వస్తున్నావుండమను వస్తున్నా! పంతులూ! జిల్లాకలెక్టరుగారు వచ్చారట! మళ్ళీకలుసుకుందాంగావి నీవు వెళ్ళిరా! నేమబంగళాకు వెళ్లాలి చందూ

బట్టలు ఎవీయూటీసుకుని, లెదరుబ్యాగ్, కర్ర అన్నీ రడీ చేయి.

సంతు:-(నవ్వి) మళ్ళీవెంటనే యిదేమిటిబాబూ? చూసు. పాటకు తగ్గతాళంలయతప్పకుండావేస్తారు సున్నయ్యగారూ. కేవలం మీరు లయబ్రహ్మలుబాబు, సాంఘికలయబ్రహ్మలు. సాంఘిక లయబ్రహ్మలయుగంవచ్చింది. సాంఘికలయ బ్రహ్మగారూ! సున్నయ్యగారు....

సున్న:-పంచదార సాయంకాలం పట్టుకుపోదుగాని వెళ్ళవయ్యా! చావస్తుండా!

సంతు:- అలాగే! వస్తా జైహింద్. (నిష్క్ర-

సున్న:-(ఆతురతతో తినుచుచూ) చందూ. ఫలహారాలవళ్ళెం ఇంకొక్కసారి తీసుకొనిరా! కొంతవరకు తినుకొనే వెడతాను. మళ్ళీమెప్పటికిరావడమో యేమో! తొందరగాతే!

చందు:-చిత్తం. (ఫలహారాలుతెచ్చాడు)

సున్న:- (ఫలహారాలు వుచ్చుకుంటున్నాడు నేపథ్యమునపాట)

(పాట)

అన్నాచుట్టంమొక యాలకింపవా!
ఐశ్వర్యంబుల హాయినొందెదవా!
మానవరక్తమెమధ్యముగా చీదలమాంసమే భక్ష్యముగానూ!
ఆరగించు ఓకంకాపడయిదే ॥అన్నా॥

దోపిడిముఠా

3 వ రంగము

స్వేచ్ఛాపురప్రాంతపుడొంక

[కామ్రేడ్ ఢం. ఝుం. బులాకీలు, నల్లనిముసుగులు, రివాల్వర్లతో చెమటలుకక్కుతూ పరుగెత్తుకొనివస్తున్నారు. వెనక పోలీసు సూపర్నెంటు తరుముకొనివస్తున్నాడు. ముందుకేకలువేస్తూ ఆతురతతో బులాకీ వెనుదిరిగి చూస్తూ ఝుంను కేకలువేస్తు ప్రవేశించింది.

బులా:- (వెనుతిరిగిచూస్తూ) రా వచ్చేయి. వెంటనేవచ్చేయి ఝుం. రావాలి. (ముందుకుచూచి) పోలీసులు యిటుకూడా వున్నారల్లేవుంది. (వెనక్కువచ్చేశిఝుంనుఅనుకుంది.)

ఝుం:- (రివాల్వారుతో ఆతురతగా ప్రవేశిస్తూ) భయంలేదు వస్తున్నా (బులాకీపై చేయివేశి) యిటులేరు. అటేవున్నారు నీవుజాగ్రత్త (వెనుతిరిగిచూచి) ఢంరాడేం? పట్టుపడ్డాడా? (వెనుకకువెళ్ళిచూచి ఆతురతతో) రడీ! బులాకీ! కార్నర్సు చూడు! హుంషార్.

బులా:- (ఆతురతతో) ఏం. ఢం పట్టుపడ్డాడా?

ఝుం:- ఉహూ! కనుపించలేదు. నీవురడీగావుండు. (ఆలకించి) అడిగో ఢంకూడావస్తున్నాడు. కేకలు వినబడుతున్నయి. రడీ. రడీ.

బులా:- యస్. రడీగావి మనం ఇకయెక్కడికి వెళ్ళేది? మన మకాంలోకేగా?

షం:- ఆ. అంతే, యిప్పటికి నానారిస్కులో పడ్డాం. మన ధం. పంథా చాలా ప్రమాదాలకి గురిచేస్తోంది అసంతృప్తిని కూడా కలిగిస్తోంది.

ధం:- (చెమటలుకారుతూ, తలజాగాచెరిగి. రివాల్వార్ చేతపట్టుకొని, నల్లటిముసుగుతో పరుగున ఆతురతతో ప్రవేశిస్తూ) రనప్! రనప్, ఘుం, బులాకీ, రనప్ వచ్చేస్తున్నారుపోలీసులు పదండి. అవసరమైతే, (ముందుకుచూచి) ఆ కనపడే గాడుమూతిలో దూకేయ్యండి. గో- రనప్.

బులా:- మనం యిప్పుడు. యెక్కడికి వెళ్ళేది. మనమకాంకేగా.

ఘుం:- యస్. అంతే పద హారియప్.

ధం:- (బిగ్గరగా) నో! ముందుపరానరి, స్వేచ్ఛాపురం వెళ్ళాలి.

బులా:- దేనికి?

ఘుం:- యేమీతోచక! అనవసరం!

ధం:- షటప్! అవసరమే! అక్కడకువెళ్ళడం! రాధాకృష్ణగాడి తలతీసివేయడం. అప్పుడు మకాంకు తిరిగిరావటం. రనప్ బులాకీ! వచ్చేస్తున్నారు పోలీసులు....

ఘుం:- ధం. నీపద్ధతిచాలా ఘోరంగాకనుపిస్తోంది. నీ ప్రోగ్రాముకి ఒకపద్ధతి అంటూవుండదేం?

బులా:- మనంప్రవేశించిందిలగాయతు, పార్టీ కార్యక్రమాన్నిగూర్చే మాట్లాడకుండా యెంతసేపూ, లూటీలు, దోపిడీలు చేయాలని నానారిస్కులకీ పాలుజేస్తున్నాడు అదిగాక....

ధం:- పటవ్ బులాకీ! చెప్పినట్లుచేయడమే మీపని-ఎదురు ప్రశ్నలు వేయడం మీప్రాణాలకేముప్పు రసవ్ సప్టపాల్

ఝుం:- నీవుచెప్పిందల్లా చేయటానికిమాత్రమే మేంవుండాలన్న మాట! అంతేగాని, మావుద్దేశ్యాలు కనీసం బహుట కన్నా చెప్పకూడదన్నమాటేగా ధం.

ధం:- ఒరేయిఝుం! యిప్పుడుదీనికి సమయంకాదు. ఒకప్రక్క పోలీసులువస్తున్నారు. మరోప్రక్క మనం వెళ్ళవలసిన చోట్లు చేయవలసినపనులూ చాలావున్నాయి. మధ్యలో మీరీగొడవ పెట్టుకుంటున్నారు.

బులా:- గొడవేమిటిధం మేంఅసలువచ్చింది పవిత్రమైన ఆశ యాలతో రహస్యంగానైనా పార్టీలోపనిచేద్దామనికదా? మరినీవుయిదేమిటి? యెక్కడకో తీసికొనివెడతావు. లూటీలుచేయిస్తావు యిక్కడకు తీసుకొనివచ్చావు దోపి డీచేయించావు! మళ్ళీరాధాకృష్ణను మర్డరుచేయడానికి పదమంటున్నావు! పార్టీఆశయాలు యివేనా?

ధం:- బులాకీ! నీకీవిషయాలన్నీ తరువాత వివరంగా చెప్పుతాను. ముందుమీయిద్దరూపదండి (ఆలకించి) అదిగోపోలీసుల చప్పుడు వచ్చేస్తున్నారు గోకా రసవ్.

డి.యస్.పి.:- (లోపలనుంచే) పకడో, పకడో, పకడో, గూండా లీడరు ధంగాణ్ణిపకడో, మీరంతానాలుగువైపులకు. పకడో రాస్కెల్‌ను పకడో తిరిగిచుట్టుముట్టండి?

ధం:- (ఆతురతతో) అరిగోపోలీసులు. రసవ్ బులాకీ రసవ్‌ఝుం మనంవిషయాలు నెమ్మదిగాతేల్చుకుందాం రాధాకృష్ణగాణ్ణి మర్డరు చేసితీరాలి రసవ్.

డి యస్ పి:- పకడో పకడో ధంగాణ్ణి

(ధం· రఘం. బులాకీలు నిష్క్రమించారు)

డి.యస్ పి:-(రివాల్వరుతో ప్రవేశించి) ఒరేయి ధంగా దొరికావురా! యివ్వాళ నీప్రాణాలు నారివాల్వరుకు దక్కిందిరా! (ధంవెళ్ళినవైపు ఫుకుకాల్చి, పరుగెత్తి తిరిగి వెనక్కువస్తూ) అరే! ఏడీ! యిక్కడచాలా త్రోవలున్నాయి కంచలున్నాయి ఎటుపోయారు (దూరానచూచి) అదుగో భూమిమీదపాకుతూపోతున్నారు. ఒరేయిధంగా ఎక్కడకు పోతావురా! మమ్ముత్తప్పుకుని (పరుగునధంవెళ్ళినవైపు ఫుకువెళ్ళాడు)



దోపిడీ ముఠా

4 వ రంగము

రాధాకృష్ణ గృహం

రాధాకృష్ణభార్య ఐరావతీదేవి, చెల్లెలుఅరుణ. భారతమాత జాతీయ నాయకుల పఠాలకు హారతియిస్తూపాడుతున్నారు. మధ్యలో రాధాకృష్ణ మేడదిగివచ్చి పాల్గొన్నాడు.

ఐరావతి, అరుణ:— పాట

జయజయజయ హారతిగొను గాంధిమహాత్మా
జయముగూర్చ దరిచేర్పుము జాత్యోద్ధారా!
శాంతి, సత్య, హింసల సంస్థాపనజేసి.
శాశ్వత రాజ్యస్థాపనజేసిన తండ్రీ ॥జయ॥
శ్రద్ధదీక్ష ఐక్యత సమకూర్చుదేవా!
సోదరులలో భేదంబులు బాపుమునేతా! ॥జయ॥

ఐరా:- (పాట అవగానే హారతిపళ్లెం అరుణచేతికియిచ్చి రాధాకృష్ణ పాదాలకు నమస్కరించింది)

రాధా:- (పాదాలకు నమస్కరిస్తున్న ఐరావతిని లేవనెత్తుతూ) కాళ్లకునమస్కరిస్తూనే ముందుకులాగటంకూడాకద్దు ఆడవాళ్లు (ఛలోక్తిగా) ఔనా?

ఐరా:- ఔనవును పాదాలకు నమస్కరించే ఆడవాళ్లను వీపులపై కొట్టడంకూడాకద్దు మొగవాళ్లు ఛానా?

రాధ:- (నవ్వుతూ) తప్పుచేసేకొట్టివస్తా? సరేగాని హాస్పిటల్ కు
పళ్లు, పాలూపంపారా? సరో!

సరో:- పంపాను (దగ్గరకువచ్చి) మరిరాత్రికన్నా యింట్లోకెబియ్యం
పంపాలి యీపూటకు ప్రక్కయింటివారివద్ద బియ్యంతెచ్చి
అరుణకు, మీనాన్నగారికిమాత్రం వంటచేశాను హాస్పి
టల్ లోవాళ్ళకు వుపహారంచేయటానికైనా వోపికవుండాలి
గదా: చాలాయిబ్బందిగా ...

రాధ:- అలాగే! ఏంచేస్తాం. మనలాగే యెంతమందిసోదరులు
ఇబ్బందిపడుతున్నారంటావు? ఉన్నవాళ్ళుఅరక్క లేనివాళ్ల
దొరక్క తిండివిషయంలో బాధపడుతూనేవున్నారు. అది
సత్వరం పరిష్కరింపబడుతుంది మనజాతీయప్రభుత్వం
ఆవిషయంలో అనేకరకాలకృషిచేస్తోంది

సరో:- చేస్తోంది. ప్రభుత్వంతోపాటు సున్నయ్యామామగారివంటి
బాగావున్నపెద్దలుకూడా అంష్టవాగాచేయూతయిస్తేగదా?
సున్నయ్యగారి మనస్తత్వంగలపెద్దలకు యీ అన్నంలేక
బాధపడేవాళ్ళసమస్యఒకటి వుందనితెలుసాఅండీ? పాపం
అన్నట్టు మీబాబాయిగారు గూడెంలో భీభత్సంజరిగింటే
వారికి యేమిసహాయంచేశారండి?

రాధ:- (నవ్వి) సహాయమా! గూడానికా! నీమతేంచెడిందా?
గూడాలకు సహాయాలుచేస్తారా యీపట్టిరోజుల్లో యేమెలి
క్షన్ వస్నారావాలి. లేదా వూళ్ళోపార్టీలుపడి కొట్టుకోవడం
గొడవన్నావస్తేగా! గూడాలపై అపారకరుణ వారికికల
గడం. యిప్పుడుమాత్రం వారిదృష్టిలో కూలీలు బీదవాళ్ళు
అలామాడిచావవలసిందే! అందులోకొత్తనేముంది?

ఐరా:- ఔను. మీబాబాయిగారికేంలెండి! అలాగేఅంటారు అయినా యేంఫరవాలేదు. పదిమందివద్దచందా అడిగివారినిపోషించ గలం మీబాబాయిగారినికూడా రోజురమ్మనండి వాళ్ళతో పాటు పాలు, పళ్ళుయిప్పించి తిండిపెట్టిస్తాం ఏమీలేనివాడా యేపాపం. (క్రోధంగా) పోతూ, పోతూ, కట్టుకుపోతాడేం, ఆ పదిలక్షలఆస్తినీ? పరమలోభి!

రాధా:- లేనిత్యాగికంటె ఉన్నలోభినయం అని నీవేంచేయగలవు ఐరావతీ! తిండిలేని కాకిపొట్టలలోంచివచ్చే ఆవేశపుకేకలు ఆచరణకు అంతగాపనికిరావు. మరివున్నంతకాలం మనపే యిచ్చాం! యిప్పుడులేదు (తలవంచి) యేంచేస్తాం....

అరు:- (కాంగ్రెస్‌జండాతోపరుగునవచ్చి) అన్నయ్యా! ఇదిగో జండా! పదండిప్రచారానికి ఎనిమిదికూడా దాటిపోతుంది చీకటికూడాను. పదండి 40 కోట్లమందికి స్వతంత్ర్యాన్ని సంపాదించిపెట్టిన యీజండా నాలుగు వందలమందికి అన్నంగుడ్డతేలేదూ? నేనుముందునడుస్తారండి (నడవబో తోంది)

ఐరా:- (ఎత్తుకొని) అరుణా! అలాగేనమ్మా! భారతమాతేతన యీప్రబోధాన్ని నీనోటివెంట పలికించిందమ్మా! పదండి! యీపవిత్రమైనజండానీడల్లో యెవ్వరేదితలపెట్టినా కాని పనివుండదు పదండి (పిల్లనుదింపి) చాలాప్రొద్దుపోతోంది పదండి ప్రజానీకంలోంచే ప్రజలకు సహాయపడేశక్తి వుద్భవించుతుంది. ఉద్భవించి తీరాలికూడాను. వ్యక్తుల హృదయాల్లోంచి అదిమార్మోగడం అరుదు.

అరు:- (లోపనుంచి అద్దందువ్వెనతెచ్చి) అన్నయ్యకు తలదువ్వు వదినా!

ఐరా:- (తలదువ్వబోగా రాధాకృష్ణే దువ్వెన అద్దంతీసికొనిదువ్వు కుంటున్నాడు) ఏమురూసంస్కారంలేని యీతలలో యింత విశాలభావాలు యలాపుత్పన్నమవుతున్నాయోనండీ?

రాధా:- (నవ్వుతూ) అస్తమానం అందుక్షేమంకోసం ఆహుతి అయ్యే నీహృదయంలో ప్రతిధ్వనించే సేవాభావతరంగాల సంఘనాదాలు నాతలకుతాకి నీముఖంజూడగానే ప్రతిధ్వనిస్తున్నాయి (టైముచూచుకొని) సరేనేనువెంటనే బయలుదేరి కలెక్టరుబంగళాకువెళ్లి మాట్లాడి అటే మంగవరంజేరు కుంటాను, నీవు కార్యాలయంనుంచి వాలంటీయర్సుతోసహా లైట్లుతీసుకొనిమరీబయలుదేరు వస్తాను.

అరు:- వస్తున్నా ఆగు అన్నయ్య! వదినా యీపలహారంఅన్నయ్యకు యివ్వవమ్మా! (మురమరాలు పళ్ళెంతోతెచ్చింది) అన్నయ్యా! వదినకు (నవ్వుతూ) బొత్తిగాభయంలేకుండావుంది వదినను ఒక్కసారికొట్టు

ఐరా:- (నవ్వుతూ) అలాగే ఆడవిడ్డగారంటే అర్ధభర్తఅన్నారుగా! అలాగేనండీ (ప్లేటురాధాకృష్ణకుయిచ్చి) తీసికోండి

రాధా:- (ప్లేటుతీసికొని) అమ్మాఅరుణా యిలారా (కూర్చుని) ఒక్కసారియిలారావాలి

అరు:- వద్దు. మీరుతీసికోండి యింకాయింట్లోవున్నాయి, మేము తీసికుంటాం [illegible]

రాధా:- (ఉత్సాహంతో) మీరిద్దరూ యిలా రండి. యిదన్నా నానుంచి తీసుకోండి, చెయ్యెత్తండి ఐరావతీ: (ఒకరినొకరు చూచుకొని) మంచిరోజులు మనకీ, మనదేశానికీ, ప్రజలకు కూడా వస్తాయి అవకాశం వస్తుంది అదిగో తీసుకోండమ్మా! (అరుణ చేతిలో పోశాడు)

అరు:- అన్నయ్యా ఒక్కమాట అడుగనా! ఇదంతా ఎందుకు చెప్పరండి

రాధా:- ఏమిటమ్మా అది అడుగు తల్లీ!

అరు:- (చిరిగిన రవిక చొక్కా చూపి) గాయం వేవు చూడు ఓలంచే ఒక్కటి కుట్టించండి లేకపోయినా పరవాలేదు

రాధా:- (కళ్ళవెంట నీళ్ళు తిరిగి) అలాగే వస్తా (గద్గదకంఠంతో) అవకాశం రాంగానే కుట్టిద్దాం. ఐరావతి నేను వెడతాను, నీవూ వెంటనే వస్తావుగా! మీటింగుకు అధ్యక్షులుగా మా గున్నయ్య బావాయిని తీసుకొని వస్తా! అప్పుడైనా గొప్పకోసం విరాళం యిస్తాడేమో!

ఐరా:- కానివ్వండి. అందువల్ల చెరుపేమీ లేదు. మీరు వెళ్ళండి మేము నాలుగు ఫర్లాంగులకి రాలేము. ఆగానే వాళ్ళకి చెప్పి బయలు దేరుతా! మీరు పదండి

రాధా:- అలాగే వస్తా వస్తా అరుణ (నిష్క్ర)

అరు:- అలాగే అన్నయ్యా! వదినా! నాన్న వచ్చే వేళ కూడా అయింది అన్నీ సిద్ధం చేశామా?

ఐరా:- అలాగే.

ఐరా:- అలాగేనండి! అరుణా మామగారికి జాగ్రత్తగా వడ్డించు

అరు:- సరే! వెళ్ళిపళ్ళివెంటనేరావాలి వదినా! జై హింద్.

ఐరా:- జైహింద్. (నిష్క్ర)

శోభ:- అరుణా!

అరు:- ఏంకావాలినాన్నా!

శోభ:- నాకేంవద్దుగానీకూర్చో! అన్నయ్యా! వదినాభోంచేశారా! అమ్మా!

అరు:- మీరుభోంచేయండి తరువాత అన్నీచెప్తాను.

శోభ:- ముందుచెప్పమ్మా! నాతల్లివికావు! చెప్పు.

అరు:- అన్నయ్యా! వదినా! భోజనం....

ధం:- (బైటనుండి) రాధాకృష్ణగారూ! రాధాకృష్ణగారూ! తలుపు తలుపు.

శోభ:- యెవరువారు చూడమ్మా!

అరు:- (తలుపుదగ్గరకువెళ్ళి) యవరండీ?

ధం:- మేంరాధాకృష్ణగారి స్నేహితులం సేవామందిరంనుంచి వచ్చాం తలుపుతియ్యండి.

శోభ:- రండిబాబులోపలికి తలుపుతియ్యమ్మా అరుణ.

అరు:- తలుపుతీశామరండి.

(ధం ఝుం బులాకీలు ప్రవేశించారు.)

(శోభనాద్రి అన్నంకలిపి ముద్దనోటివద్దకు తీసుకొనుచుండగా

ధంవచ్చి అన్నంపస్తెంపీఱమతన్నాడు. అన్నంపీస్క చిందరవందరై పోయినై అరుణఏడుస్తోందిబిగ్గరగా)

ధం:- ఏరా! నీకొడుకు రాధాకృష్ణగాడుఏడిరా! ముసలిపీనుగాచెప్పు

శోభ:- ఆ. నీవ(ట్రాధంగా! కిరాతకముండాకొడకా! గూండాలు గూండాలు (కేకలుపెడుతున్నాడు)

ధం:- ఒరేయశోభనాద్రిగా, కేకవేశావా చంపేస్తా. నోరుమూయి (పడత్రోశాడు)

రఘు:- ఒరేయిధం నీదిచాలా రాక్షసకృత్యంగావుందేమిరా! ఆముస లాయన్ని పడత్రోశావెందుకు?

ధం:- షటప్ ఏరా! నీకొడుకుజాడచెప్పరా! (కొట్టాడు)

అరు:- (ఏడుస్తూ) ఒరేయి, మాఅన్నయ్య స్నేహితుడివమని మోసం చేసివచ్చి మానాన్నను తిట్టికొడతావేరా ముండాకొడకా మాఅన్నయ్యవుంటే నిన్నుచంపేశేవాణ్ణం

ధం:- ఓసిపిల్లా! నీవుపులిపిల్లవేమే! (తన్నాడు)

బులా:- ధం నీవుమనిషివా! పశువ్వా? పిల్లనితన్నావెందుకు?

ధం:- షటప్బులాకీ! (చెంపపైకొట్టాడు)

శోభ:- ఒరేయి నాబంగారుతల్లిని కాలితోతంతావట్రా (క(రఎత్తు తాడు)

ధం:- (శోభనాద్రిపీకపట్టుకొని) నీకొడుకుజాడచెప్పరా! శోభ నాద్రిగా! వదిలేస్తా!

ఝుం:- ధం! నీపద్ధతిపంబా సందరేదు. ముందు ఆ ముసలాయన్ని వదిలేయి-

శోభ - వ్యవసాయంచేశికునే బీదనైతును నన్ను. నాయిల్లునూ లూఠీచే? యేంబావుకుంటావురా?

ధం;- నీయిల్లు ఆస్తికోసంకాదురావచ్చింది. నీకొడుకుకోసం వాడు నన్నుచంపించాలని పోలీసులవెంటతిరుగుతున్నాడట. వాడితలకోసంవచ్చారా! చెప్పు. వాడేడి?

శోభ:- ఏమో నాకుతెలియదురా!

ధం:- చెప్పరా! (ముఖంపైకొట్టాడు)

శోభ:- (ఏడుస్తూ) నన్నుచంపినా చెప్పనురా!

ధం:- చెప్పరా! చెప్పకపోతే చస్తావు

శోభ:- చచ్చినా చెప్పను

ధం;- చెప్పవురా! అయితే నీకొడుకుబదులు నిన్నేతీసేస్తా (కాల్చి వేశాడు)

అరు:- (బోరునఏడుస్తూ) నాన్నా! నాన్నా! (శోభనాద్రిపైబడింది)

బలా:- ధం. నీదిమానవహృదయంకాదు ముమ్మాటికీకాదు.

ఝుం:- ధం నీప్రవర్తనను నేమపూర్తిగా వ్యతిరేకిస్తున్నాను నీవు చెప్పేది ఒకపద్ధతి. ఆచరణ చూపేది మరోపద్ధతిగావుంది.

డి.యస్.పి :-తలుపు తలుపు తలుపు

ధం:- వుపన్యాసంకట్టిపెట్టు యిప్పుడుమనం దేంజరేస్‌జోన్లోవున్నాం క్షణంలో యిక్కడ నుంచి వెళ్ళిపోవాలి లేదా, పోలీసులు చేజిక్కటంఖాయం గనుక రనప్

డి.యస్.పి.:- [illegible] తలుపు [illegible]

భం:- దబ్ దబగా (నిష్క్ర)

అప:- నాన్నా. నాన్నా (ఏడుస్తోంది.)

డి.యస్.పి.:- తలుపు తీయమ్మా!

అప:- నీవెవరివి? [illegible]

డి.యస్.పి.:- నేను, [illegible] అమ్మా! తలుపుతెరువమ్మా!

అప:- డి. యస్. పి. గారేనా!

డి.యస్.పి.:- అవునమ్మా! భయంలేదు! తలుపుతీయి

అప:- (తలుపుతీసి) డి. యస్. పి గారూ! మా నాన్నను చంపే శారు (కాళ్ళపట్టుకొని ఏడుస్తూ)

డి.యస్.పి.:- ఏడవకమ్మా! ఆదుర్దాపడకు.

అప - నాకు భయమేస్తోంది. అన్నను వెదికి చూపించండి.

డి.యస్.పి.:- మీ అన్న [illegible] వస్తాడు భయంలేదు పద (శవం దగ్గరకు వచ్చి) గోవర్ధనాద్రి గారి ఆత్మకు భగవానుడు శాంతి కలుగజేయుగాక! (శవం ముఖంపై గుడ్డకప్పి) రాఅమ్మా! (పిల్లనెత్తుకొని) ఏయ్ 436 [illegible] యిక్కడ [illegible] జాగ్రత్త యీ భం రాక్షసుణ్ణి [illegible] నాశనంచెయ్యాలి [illegible]

(నిష్క్ర) నేపథ్యమున — పాట

ఓహో! ధన్యజీవీ! ఓహో ధన్యజీవి

దివికేగితే నీ కీర్తి దిక్కులన్నియు మారుమ్రోగా!

నీ ఆత్మకును శాంతికలుగా

అర్పితర్పణ చేయగలము! ॥ఓహో॥ (తెర)

దోపిడిముఠా

5 వ రంగము

మీటింగు

జెండాలతో, లోపలనుండే నినాదాలుచేస్తూ ఐరావతి వలంటీయర్సు ప్రవేశించారు.

(లోపల అందరూ) బోలో స్వతంత్రభారత్‌కీ జై
పూజ్యబాపూజీకి జోహార్
వీర నేతాజీకి జోహార్
పండిట్‌నెహ్రూ జిందాబాద్
బోలోస్వతంత్రభారత్‌కీ జై

కీర్తన

స్వతంత్రభారత్ స్వతంత్రభారత్, స్వతంత్రభారత్ జై
స్వతంత్రభారత్ స్వతంత్రభారత్ జై జై జై

ఐరా:- (జెండాతో ప్రవేశిస్తూ)
భారతపిత శ్రీబాపూజీబోధలు.నేటికి విజయమయ్యె
ప్రజ్వలించెనదిగో ప్రజ్వలించెనదిగో ప్రజ్వలించెనదిగో॥స్వ

సుధీ:- (ప్రవేశించి)
నేతాజీనీపవిత్రచరితము ప్రపంచమంతయు ప్రకటించె
ప్రజ్వలించెనదిగో ప్రజ్వలించెనదిగో ప్రజ్వలించెనదిగో॥స్వ

1వ వలంటీయర్:-
పండిత జవహారనెహ్రూ పవిత్రభారతనేత

సుప్రభాతమోయీ! సుప్రభాతమోయీ! సుప్రభాతమోయీ ॥స్వ॥

(కీర్తన అవుతూవుండగానే, గున్నయ్యగారికి త్రోవచూపుతూ రాధాకృష్ణ తీసుకొనివచ్చాడు. వస్తూనే)

రాధా:- సుఫీర్ డ్రాయరుం కుర్చీఅన్నీఇచ్చుటకు జేర్పించు త్వరగా

సుఫీ:- అలాగేనండి (వెంటనే డ్రాయరు, కుర్చీవేశి టేబుల్‌క్లాత్ వేశి, పువ్వులదండ రాధాకృష్ణచేతికియిచ్చారు. వలంటీయర్సు సుఫీర్‌చెప్పినట్లల్లాచేస్తున్నారు)

రాధా:-(సుఫీర్ యిచ్చిన పువ్వులదండచేతపట్టుకొని) మహాజనులారా మొన్న మావూరు గూడెంలోజరిగిన రాక్షసకృత్యాలు తమ కందరకూ తెలిశియేవుంటవి. ఆ దారుణహింసాకాండకు గురిఅయిన ఆ కూలీసోదరులకు అన్నివిధాలా సహాయాలు లెక్కకుమిక్కిలిగా జరుగవలశివున్నయి, అందుకుగాను నిధివసూలుచేయుటకే యిప్పుడీ బహిరంగసభయేర్పాటు చేశాం గనుక మీరంతా సావధానచిత్తులై చెప్పేది విషయములనన్నిటివినివి బీద కూలీప్రజానీక సహాయంకొరకు సర్వదా తోడ్పడండని కోరుతూ యీ మహాసభకు మున చుట్టుప్రక్కలకల్లా పలుకుబడికలిగి శిరిసంపదలుగలిగినటు వంటి పెద్దలైన శ్రీ గున్నయ్యగారిని అధ్యక్షస్థానం అలంకరించవలశినదిగా కోరుతున్నాను

సుఫీ:- నేను బలపరుస్తున్నాను

గున్న:- (వచ్చికుర్చీలోకూర్చుంటూవుండగానే రాధాకృష్ణ దండ వేశాడు. గున్నయ్యనవ్వుతూ దండతోలేచి జేబులోనుండి

లవంగం పటికబెల్లంతీసి వేశికొని కొంచెం గొంతురాచు
కొని ఉపన్యాసం ప్రారంభించాడు) అబ్బాయిలూ, అమ్మా
యిలూ! ప్రస్తుతప్రపంచపరిస్థితుల్నిగూర్చిన విషయాలన్నీ
మా రాధాకృష్ణ, ఐరావతులు యిప్పుడే మీకువిపులీకరించి
చెప్తారు. పోతే యిక్కడపరిస్థితుల్నిగూర్చినేను రెండు
ముక్కలు మాత్రంచెప్తాను అందరూ సావధానంగావినండి.
(ప్రక్కకుచూచి) పత్రికావిలేఖరులు యెవ్వరూవచ్చినట్లు
లేదేం? అబ్బా? (ఈర్ష్యతో) పోనీనాకేంకోపంలేదులెండి
సరే ఇప్పుడు అన్నిపరిస్థితులూ తారుమారవుతున్నాయి
బీద ధనికభేధంయెక్కువైంది మరియిదేం ఖర్మమో?
యిలాంటి పరిస్థితుల్లో యీగూండాల దురంతాలు
యెక్కువై ప్రజానీకాన్ని యిబ్బంది పడుస్తున్నమాట
నిజమే. గనుక, యీవిషయంలో మీరందరూకలసి.
యెలాచేదామంటారో అలాగే చేయడానికి నేనూసిద్ధమే!
మీఅందరి అభిప్రాయమే నాఅభిప్రాయమూను. డబ్బుగల
వాళ్ళవల్ల, సహాయంకావాలీఅంటే వాళ్ళతో మంచిగానే
వుండి వాళ్ళకు సహాయపడుతూ వారినుండిసహాయాలుపొం
దాలి అలాటిపద్ధతిలో, సహాయాలు చేసేమలాటివారికీ,సహా
యాలు పొందేమీలాటివారికీ, కూడా మనస్సుకు తృప్తిగా
వుంటుంది. గనుక యీపద్ధతికి మీరంతా ఒకేఅభిప్రాయ
నికి వచ్చిననాడు నావల్లసహాయం యేదేనావుంటే చేయ
డానికినేనూ సిద్ధమే! గనుక నాఅభ్యంతరమూలేదు.
(ఆలోచించి) ఇంకానాల్గుముక్కలు యేవైనాచెప్పేవాణ్ణే
గాని శ్రీ జిల్లాకలెక్టరువారు మావూరుబంగళాలోమకాంచేశి

నాకు కబురుపంపారు వారినిదర్శించటానికివెళ్లాలి గనుక మా రాధాకృష్ణ చెప్పేవంతావిని ఒకనిర్ణయానికిరండీ ఇంతటితోనేను విరమిస్తున్నాను. యిప్పటికైనా విశేషములు రాలేదుగదా సరే! (కుర్చున్నాడు)

రాధా:- (లేచినిలబడి) అధ్యక్షా, సోదరసోదరీమణులారా! ప్రపంచ ప్రసిద్ధమైన మనదేశానికీ, మనప్రభుత్వానికీ, మనప్రజకూ కూడ మహత్తర విషమపరిక్షాసమయం దాపురించింది. భారత నవరాజ్యాంగనిర్మాణం యింకా పునాదులలోనేవుం దనిచెప్పాలి. అది యెట్టివడుదుడుకులేకుండా స్థిరమై పోయిననాడే మనభారతీయ సంస్కృతికీ, విజ్ఞానానికీ, ప్రపంచమందు వున్నతస్థాయిలభిస్తుంది. ఆనాడు ప్రజా రాజ్యంస్థాపితము తీరుతుంది గాని కొంతమంది దేశ ద్రోహులు యిందుకు విఘాతములుకల్పింపవలయునసే వుద్దేశ్యంతో అనేక దుష్టకార్యములు, చోపిడీలూ, లూటీలు చేసి కాంగ్రెస్, కమ్యూనిజముల పేర్ల మహాకృత్రిమములు స్వార్ధములకొరకుచేయుచూ అమాయక ప్రజాసీకానికి యిబ్బందికలిగించి మనజాతీయప్రభుత్వానికి అలజడికలుగ జేస్తున్నారు, వీళ్ళ యీరాక్షసకృత్యాలను ప్రభుత్వం, ప్రజ కలసి ప్రతిఘటించి వాళ్ళనునామరూపాలులేకుండా పంచ భూతాల్లో కలిపివేయాలి. ఈ విషయాలినే మనమహా నాయకుల,భారతపితపూజ్యబాపూజీకూడా అనేకవిధాలఅనేక రూపాలుగా మనకుచెప్పియున్నారు. మహాత్ముని దివ్యసం దేశాలను ప్రతిభారతీయుడూ క్షణక్షణమూ పునశ్చరణ చేయుచూ ఆచరణరూపంలోకితీసికొనిరావాలి. అప్పుడు

మనవిద్యుక్తాన్ని గుర్తించినట్లవుతుంది. విద్యుక్తం గుర్తించటంఅనటోయేముందు యింకరెండు విషయాలు మనవి చేస్తాను. ముఖ్యంగా మనభారతజాతిలో యీనాను అందు మర్రీముఖ్యంగా మనతెనుగువారిలో మృగ్యమైంది డిసిప్లిన్ అనగా క్రమశిక్షణ దానినిముందు అమలులోకి తెచ్చుకోవాలి పాశ్చాత్యదేశాలు ప్రపంచవిఖ్యాతమై, ప్రపంచాధినేతత్వం స్వీకరించటానికి ముఖ్యకారణం వారిక్రమశిక్షణావిధానపు ఔన్నత్యమే తరువాత యింకరెండు మహామారులు, మనభారతీయుల్ని ముఖ్యంగా మనఆంధ్రజాతిని పీల్చి, పిప్పిచేస్తున్నాయి. అవియేమిటో ఆలోచిద్దాం ఒకటి ఆత్మస్తుతి, పరనిందఅంటే ఇతరుల విషయమై మాత్రమే విమర్శనాత్మకంగానూ, గొప్పవారమే అనుకోవటం నాత్మక దృష్టిలో చూడటం రెండవది కరుడుకట్టిన సోమరితనం ఇవన్నీ మనలో నుంచిసంపూర్ణంగా నశింపుచేసికొని వాగ్వ్యయాలతోనూ, కాలక్షేపాలతోనూ, అమూల్యమైన కాలాన్ని పాడుచేయకుండా వుండాలి, అలా ఆవిధంగా వున్ననాడు మహాత్ముని నిర్మాణకార్యక్రమాన్ని ఆచరణలోనికే తీసికొని రాగలం. మనతెనుగువారు ప్రపంచానికి మార్గదర్శకులు కాగలరు. ప్రతితెనుగు యోధుడు ప్రతి ఆంధ్రవీరుడూ యీ విషయాల్ని విడివదిలేయక క్రమక్రమంగానైనా ఆచరణకు తేవాలని గూడెం పీడిత ప్రజానీకానికి ధారాళంగా విరాళాలిచ్చి మీతోటిసోదరులకు ప్రాణభిక్ష పెట్టండి కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

(విరమించబోవుచుండగా సుధీర్ దురితంగాలేచి)

సు.ధీ:- అధ్యక్షా! మహాజనులారా! ఒకనాడు ప్రపంచజాతులన్నింటి కన్న పౌరుషవంతమైన మనతెనుగుజాతి యీనాడు యిలాటి నిర్వీర్యపు జాతిగా తయారవటానికి ముఖ్యకారణాల్లో మొదటిది "అనైక్యత" అంటే కలుపుగోరుతనం లేకపోవటం, రెండవది అసహనం, అంటేఒకరినిచూచి ఒకరు వోర్వలేని స్థితి. ఇవే కారణం గనుక ముక్కోటి ఆంధ్రులూ, ఐకమత్యంతో పనిచేసితీరుతాం అనేదీక్ష యిప్పుడే బూనండి, (అందరూపై విధంగా ప్రమాణాలు చేశారు) మననాయకులందరూకూడా ఒకేకంఠంతో సందే శాలివ్వాలి అనేనినాదాలుచేయండి. అనన్య ప్రతిభావంత మైన నాయకత్వం మనకుంది, దీక్షతో ప్రతిదీసాధించే అలవాటూ మనజాతికుంది. గనుకమీరంతా, ఐకమత్యం కొరకు అసహనం నశింపుకొరకు తీవ్రకృషిచేయాలని గూడెంపీడిత సోదరులకు విరాళాలివ్వాలని కోరుతూ ప్రార్ధి స్తూశలవు తీసికుంటున్నాను (కూర్చున్నాడు ఐరావతిలేచి నిలబడి)

ఐరా:- అధ్యక్షా! సోదరీ సోదరులారా! ఇప్పటివరకు తమరువిన్న విషయాలను వినడంతోనే విస్మరించక, కార్యాచరణకై ముందుకురండి. సంఘంలో ఒకనాటికొకనాడు అనేకచిత్ర విచిత్రాలుగా తయారవుతున్న యీరాజకీయ గూండాలను, యీసంఘవిద్రోహులను, యీముసుగుదొంగలను, నశింపు చేయటానికి, నడుములుబిగించండి. (గున్నయ్యావులిక్కి పడ్డాడు) ఆనాడేరాష్ట్రం శుద్ధికలిగి, విశాలాంధ్రలో ప్రజా స్వామ్యరాజ్యం, స్థాపింపబడితీరుతుంది లెండిప్రాచీన ఆం

ధ్రప్రతిభను చాటండి. యీ మాతృద్రోహుల్ని నశింపుచేయటానికి పూనుకోండి, ప్రాచీనకాలంలో రాక్షసులకు యుక్తులతో, మాయావులై, ప్రజలను, ప్రభుత్వాన్ని యెలాహింసించారో, అలాగే యీనాడు యీ, రాజకీయ గూండాలు యీచీకటి వ్యాపారపు ముసుగుదొంగలు, అనేక విధాలుగా ప్రజానీకాన్ని మోసపుచ్చి, ప్రజాప్రభుత్వానికి హానికలుగజేస్తున్నారు. వీరిమాయారధాలను తోలే సారధులుగా, చీకటిబజారుగుర్రాలనుతోలే జాకీలుగా యీ కవచధారులు తయారవుతున్నారు. (గున్నయ్య తత్తరపడ్డాడు) మహాజనులారా, యివన్నీ మీరువిస్మరించక యీ మాయావుల్ని పట్టినశింపుచేయాలి ముఖ్యంగా వీర మాతలు ముందుకువచ్చి (స్త్రీలను వుద్దేసించి) ధైర్య సాహసాలతో వీళ్లను నశింపుచేయటానికి పూనుకొని భారత ఆదర్శ మహిళామణులైన ఝాన్సీరాణి, రుద్రమ్మ రెడ్డినాగమ్మ, మల్లమాంబలను మరపించునటుల మనం పనిచేయాలి. రెండీ యీవిషయంలో పురుషులతో బాటు మనమూపోరాడి యీసంఘ విద్రోహుల నందరినీ నశింపు చేద్దాంరండి అడుగు దాటకండి సందేహించకండి ఓఆంధ్ర నారీశిరోమణులారా! (పద్యం)

మాంగల్యంబుగలట్టి భామల్ మహోద్ధతితో కనువిప్పుచేశెరా!
మంగళగౌరిపూజల మహాత్మ్యముశ్రమన దేశక్షేమమైరంజిలెవృత్త
మాంగనలు కత్తుల చేతధరించి చేసిరే రంగముపైమహారణము
ముగులక్షేశె మహామనీషులకా ముందుకురండు నేడునుప్రతిజ్ఞలు
వేయగ సోదరీ మణుల్

రండి సందేహించకండి. నారీమణులందరూ ముందుకు వచ్చి పవిత్రమైన రాజకీయాలక్ష్యాలను, ఆదర్శంగా తీసి కొని వర్ణ విభేదాలను విస్మరించి. సంఘపు పురోభివృద్ధికి పాటుబడుతూ యీగూడెంలో ఆహూతులైన పీడిత ప్రజా నీకానికి సహాయంకొరకు విరాళాలిచ్చి సర్వదా పనిచేయ టానికి పూనుకొని విశాలాంధ్రిలో ప్రజారాజ్యస్థాపన జేయండనిసభ్యులను కోరుతూ యీసభను యింతటితో ముగింపు చేస్తున్నాం.

సుభీ:- బోలో స్వతంత్రభారత్‌కీ జై
పూజ్యబాపూజీ జోహార్
వీరనేతాజీకీ జోహార్
బోలోస్వతంత్రభారత్‌కీ జై

(అందరూకలిశి పాటపాడుతూ వెడుతున్నారు)

పాట:- ఓవీర ఓధీర ఓశూర
నీవుద్రోహుల ద్రుంపుమురా। దేశద్రోహులద్రుంపుము
వేవేగమే వేవేగమే
ద్రోహులద్రుంపుమురా! దేశద్రోహులద్రుంపుమురా ॥ఓవీ॥
భారతపిత శ్రీగాంధీదేవుని వాక్యంబులుగనరా
ధీరా! వాక్యంబులుగనరా!
మార్గమే బాపూజీత్రోవయే
మార్గమే బాపూజీత్రోవయే ॥ఓవీ

దోపిడీముఠా

6 వ రంగము

ట్రావిలర్సు బంగళా

(కలెక్టరు పచారుచేస్తూ గున్నయ్యతో మాట్లాడుతున్నాడు)

గున్న:- మార్చా? మార్చే? ఒకక్షణంకంటె ఒకక్షణం పెచ్చుపెరిగి పోతున్న యీదుర్మార్గులు మహాప్రభో! వీళ్ళకిదేంపోయే కాలమోగాని ఒకఆఫీసరులేదు. ఒకషాహుకారనీలేదు, రైతనిలేదు కూలనీలేదు పీక్కునాశనంగాను అందుకు యెంతైనాఖర్చుచేస్తాను వాళ్ళనునాశనంచేయించండనిప్రార్థిస్తున్నాను

కలె:- ప్రార్థనలతో ప్రయోజనంలేదు గున్నయ్యగారూ తగు ప్రయత్నంచేశి కష్టాలనెదుర్కొని వాళ్ళనుహతమార్చాలి ప్రజాసహాకారం దీనికిసంపూర్ణంగావుండాలి

గున్న:- ప్రజాసహకారం దేనికండయ్యా యస్. ఎ. పి. వారినే యింకా వృద్ధిచేయించండి, వేరేడబ్బుఖర్చువుండదు.

డి. యస్. పి. (తీవ్రంగాప్రవేసించి) వాట్ గున్నయ్యా డబ్బుఖర్చులేని వుపాయం చెపుతున్నావు?

కలె:- ఎక్కడనుంచిరావటం?

డి యస్. పి ఇక్కడనుంచే సార్ (తలవంచి) చాలవిచారమైన వార్త సార్.

కలె:- (ఆతురతతో) వాట్

డి. యస్ పి. రాధాకృష్ణగారితండ్రిని, ఘం రాక్షసుడు కాల్చిచంపే
కాదు రాధాకృష్ణగారెక్కడో తెలియలేదు.

గున్న:- హా. అన్నయ్యా! వెళ్ళిపోయావా, ఈతమ్ముణ్ణియేంచేః
పోయావు? అయ్యా ఆమర్మార్గుణ్ణి అఘంరాక్షసుణ్ణి నాశనం
చేయించండి ఎంతైనాఖర్చుచేస్తాను. మా రాధాకృష్ణ మంగ
వరంలో మీటింగుకు రాత్రే నన్నుకూడాతీసుకొనివెళ్ళాడు
నేను తెల్లవారుఝామునే బయలుదేరివచ్చాను. వాడింకా
రాలేదు

కలె:- వీళ్ళను హతమార్చడానికి ఇంకాతీవ్రమైనకృషి ప్రారం
భించాలి

డి.ఎస్.పి:- దేనికిసార్ ఇదంతామనకుపట్టినపిచ్చిగాని నష్టపడే
వీళ్ళకి చలనమేలేదు

గున్న:- చిత్తం. తప్పుక్షమించాలి ఏంచేయమంటే అదేచేస్తాము

కలె:- రాధాకృష్ణ, ఐరావతిగార్లకు మనసానుభూతిని తెలియ
జేయాలి

కుల:- (ప్రవేశిస్తూ) అయ్యా! బాబుగార్లందరికీ ద డాలుదారో
(ఏడుస్తూ) రాత్రి....

కలె:- విన్నాంకులవతీ! విన్నాం యిప్పుడేవిన్నాం రాధాకృష్ణగారి
తండ్రిగారిని హత్యచేశారని విన్నాం

కుల:- (బిగ్గరగాఏడుస్తూ) ఆ. మా సోబనాద్రిబాబునే నంపేశారా
శోబనాద్రిబాబూ యెల్లిపోయావా (కూలపడ్డాడు)

డి.ఎస్.పి:- విచారపడకుకులపతి - ఏమిటివిశేషాలు

కుల:- అన్ని ఇసేసాలు పెద్దదొరతోమవియి నేసుకుందామని వచ్చా
నుండి

గున్న:- మాతోమనవిచేశేదేముందిరా? మీకళ్లతలకన్టినై మీరంతా
యిప్పుడు లాడ్డులయ్యారోయి. మీవంటికి నీరట్టింది
మీమదాలుతీ స్తేగాని....

కుల:- (తెల్లబోయి) అసలుయిసయంశెలవియ్యకుండా పుసికీపుసికీ
మాటలనేత్తుండారుదొరో! అదంతసెబా నైనముక్కకాదుండి
కూటికిబీదోళ్ళమేగాని నీతికిమాత్రంకాదుదొరా నాతప్పంటే
నాలికకొయ్యిండి. అసలుయిసయం శలవివ్వండిదొరా!

గున్న:- ఆ ఢంగాడివి వాడిగ్యాంగుని మీయిళ్ళల్లోపెట్టి బాగామేపు
తున్నారటగా?

కుల:- ఆ! ఆ! యెంతమాట యెంతమాట! అట్టాగండిదొరో!
పెద్దోర్లంతావుండారు. శలవిత్తుండాను. నాతప్పంటేశిరస్సి
త్తాను. యినండిమహాప్పెభో! తినేందుకే కూడులేవియద
వలంఅగాడిదలకి యెక్కడనుంచితెచ్చిమేపుతాంఉండేందుకే
కొంపలులేవిమేం అళ్ళనెక్కడుంచుతాం సూరుడూ చందు
డూ మాకొంపల్లోనేవుంటారని నెయ్యావణ్ణంతినే దొరలు
మూడోనేత్రంవుండాదొరలు అన్నీవుండాదొరలు తమకు
తెలియనియిసయంకాదుగందా? పుస్సిక్కివిఅంతలావుముక్క
యెట్టాగనేశారండి గున్నయ్యదొరో!

కలె:- మరి ఈకర్ర్యారులు యెక్కడవుంటారవినీవుద్దేశ్యం కులపతీ?

కుల:- నాకెందుకొచ్చిందిదొరో! మాదిగోళ్ళమేదన్నా తలపొగరం
టారు పెద్దదొరలు

డి.ఎస్.పి:- నీకేంభయంలేదు తెలిశినంతవరకు చెప్పేయికులపతీ
(డి. ఎస్. పి. కలెక్టరుచేతికి ఒకకాగితంయిచ్చాడు)

కుల:- యేమో మాగున్నయ్యదొరకి కోపంరావచ్చుగదండీ?

గున్న:- (కోపంతో) యేడిశావుపోరావెధవా! నీకోతలునాదగ్గర కోయకు. వాళ్ళకుఅన్నిసప్లయిలుమీరే, మీకూలీలేచేస్తున్నా రవినాకుతెలుసురా! మిమ్మల్నిఒకతడిపట్టిస్తేగాని యీఅరాచ కాలుఅగవురా! కిలాడిగాడిదా!

కుల:- ఆ. దొరో (కోపంగా) తిత్తితీతలేతీత్తారుపోసీ! మాటలం టుంటేయిని సయించలేకపోతున్నా అనలునిజమేచెప్పాల్సి వొత్తే యిదంతా మీసాపుకాదు దొరల్లోనే కొంతమందినేయి త్తుండారు. సాటుగాఅళ్లనుంచి లాబాలుసంపాదిత్తూ లేక మోతేమాగూడెంపక్కగా ఆ ధంగాడిమకాంవుందవి పోలీ సోరొచ్చి సెక్కుసేత్తే యేమిదొరికినావో సూపరెంటు దొరారికియెరికేగా అనంగానేసరా బీదోళ్ళంగదా మీపాదాల దగ్గరబతికేవోళ్ళంగదాఅని?

కలె:- ఏందొరికినై కులపతి?

కుల:- పది పదేనుపుత్తకాలు, శిన్నిటుపాకు, ఎండిపళ్ళాలతో తమాసాతమాసా పిందొంటలు, యెండిగాసులతోకాఫీగిప్పీ సాలాదొరికినై దొరో! యియిగాక పెద్దయెండిదేకిశాతో కోడిపలావావుందిదొరో! యియన్ని యెండిగిన్నెలతో మాగూడిపోళ్ళంయిన్వకలమాదొరో! అందరినీకాలిశినంపే ఆ ధంగాడికి అన్నిసపలయిలునేత్తానికి బుద్దిపుట్టిందిగాని మాడిసత్తున్న (ఏడుస్తూ) కూలోళ్ళక మంచినీలుఅయినా

యిచ్చినోరులేరుదొరా! ఆరాచ్చసముండాకొడుకులు మా గూడాలదగ్గరగా దాకోట్టం:తో మాకూ, గూడాలకూ యీగతిపట్టిందిదొరో! అదిగాక నాకంటంలోవూపిరుండగా తంగాపు గూడెంలోకాలుపెడితే వనమలమ్మతల్లికి బలి వ్వనుదొరో!

రాధా:- ఐరా! (ప్రవేశిస్తూ) భేష్‌కులపతీ! భేష్! రత్నాలవంటివిష యాన్ని చెప్తున్నావు

కుల:- (ఏడుస్తూ) రాదాకృష్ణబాబూ! రాదాకృష్ణబాబూ అసుబం, మీదపడ్డాడు)

రాదా:- (ఆశ్చర్యంగా) ఏంకులపతీ? ఏమిటీ?

కలె:- (లేచి) ఐరావతీదేవిగారూ! రండికూర్చోండి

డి.ఎస్.పి:- (రాధాకృష్ణవద్దకువచ్చి) రండికూర్చోండి

కలె:- ప్రభుత్వంతరఫున ప్రజలతరఫునా మీకు నాసానుభూతి తెలియజేస్తున్నాను రాధాకృష్ణగారూ!

డి ఎస్.పి:-అక్రూరుల్ని వెంటనేహతమారుస్తాం వాళ్ళకళేబరాలను తెచ్చిమీకాళ్లముందుపడేస్తాను. అధైర్యపడకండి, (కాళ్ళ గున్నయ్యగారిశవంకేవద్దవుంది. మీనాయనగారినిఅక్రూరులు కాల్చివేశారు

రాధా:- (కళ్ళవెంటనీళ్ళతో తలవంచాడు)

ఐరా:- మామయ్యా (ఏడుస్తూకూలపడింది)

గున్న:-విచారించ వోకురాధాకృష్ణా! అన్నయ్యా నన్నువదిలివెళ్ళి పోయాడుదేనికో నేనుబ్రతికేవున్నాను. అమ్మాఐరావతీ విచారపడకు తల్లీ!

రాధా:- (లేస్తూ) ఒరేయి థంగా నీప్రాణంతీసి, నీరక్తంతోనీవల్ల ఆహూతిఅయినవారందరికీ తర్పణవిడుస్తామురా! అంతవరకు నిద్రపోనురా!

కుల:- అంతేబాబు అంతే, యిప్పటికె నాహృదయంశాంతించింది

ఐరా:- (కోపంగా) లెండి అది కార్యరూపంలోకి తీసుకునివద్దాం పదండి, క్షణ-ఆగకూడదు (లేచినడికట్టుబిగించి)

కలె:- ఆగండి ఐరావతీదేవిగారూ! ఆలోచించి ఆచరణకుతీసికొనివద్దాం డి. ఎస్. పి. గారూ యిలారండి (అవతలకుపిలచి చెవిలోఏదోచెప్పాడు)

డి.ఎస్.పి:- యస్. అలాగేసార్ ఆ. గున్నయ్యగారూ!మీరువెంటనే వెళ్ళి మున్నబుగార్ని వెంటపెట్టుకురండి. తరువాతకార్యక్రమం ఆలోచించాలి వెళ్ళిరండి

గున్న:- చిత్తం, వెంటనేతీశికొనివస్తాను (నిష్క్ర-)

కుల:- అయ్యా! నేనూశలవుతీశికొనియెల్లొత్తాను. యెల్లిఅరుణమ్మగారిని పలకరించుకొని (ఏడుస్తూ) శోబనాద్రిబాబుపట మన్నాఒకసారిసూసుకుంటాను

రాధా:- నేంకూడావస్తాంగా కులపతీ!

కుల:- ముందునన్నెల్లనివ్వండిదొరో! (ఏడుస్తూ) ముంగలగానే మిమ్ముల్నిసూత్తేశిట్టితల్లి అరుణమ్మగారికి కడుపగిలిపోద్ది

కలె:- మరినీవచ్చినపనేచెప్పలేదుకులపతీ?

కుల:- శేషపూజాగుడెంలో ఆమ్మోరుకొలుపు పెద్దలంతరినీ దయ చేయండనికోరనాకునిదాన్నా తెంచోది గూడెంపరిస్థితి

అంతా మా రాధాకృష్ణజీ చెపుతారు వెగుండిదొరో దండాలు యెల్లిత్తా. కొలువు ఇనూట్టానికిదయచేయండి మహాప్పెటో

డి ఎస్ పి:- అలాగే. నీవువెళ్ళికాకులపతి

కుల:- శిత్తాం. (నిష్క్ర)

కలె:- రాధాకృష్ణజీ మీరూ, ఐరావతీదేవిగారూ అనేక శ్రమలు పడుతూ కష్టనష్టాలుభరిస్తూ దేశంకోసం ప్రజాప్రభుత్వం కోసం చేయుచున్న సేవకు మేము సర్వదాకృతజ్ఞులం గాని యికముందు మీదంపతులిద్దరూ (డి. ఎస్. పి. ని చూపి) వీరితోపాటు (రహశ్యంగా) మారువేషాల్లోవుండి పనిచేయ వలసివుంది. ప్లానుఅంతారడీగావుంది తరువాత అందజేస్తాను యీఢంగాడితో గున్నయ్యగార్కి కూడా సంబంధమున్నట్లు గూడెంలోకొందరు అనుచరులున్నట్లు (డి. ఎస్. పి ఇచ్చిన కాయితంచూచి) భోగట్టావచ్చింది. అందుకుమీరు యీ విధంగా పాల్గొనాలి

రాధా, ఐరా:- విరభ్యంతరంగా పాల్గొంటాం

కలె, డి ఎస్.పి:- థ్యాంక్సు (షేక్‌హ్యాండు యిస్తారు)

ఐరా:- (దుఃఖంతో) మంగవరంమీటింగుమలచి సరాసరి యిక్కడకేవచ్చాం. యింటికివెళ్ళివస్తాం శలవు (నిష్క్ర)

కలె, డి ఎస్. పి:- శోభనాద్రిగారిఆత్మకు భగవానుడుశాంతిని కలుగజేయుగాక!

రాధా:- (వెనుతిరిగివచ్చి) అయ్యా! మొన్న గూడెంలోఅన్ని విధాలా నష్టపడ్డవారికి ఆర్థికకసహాయంచేయవలసిందని మాగున్నయ్యబాబాయిగార్ని కోరాం వారుయింకా....

కలె:- ఇస్తానని అనివుండదు మేం ఏర్పాట్లుచేస్తాం మీరువెళ్ళండి

గున్న:- (ప్రవేశించి) మున్సబుగారు వూళ్ళోలేరటండయ్యా రాం గానే రమ్మనిచెప్పివచ్చాను

డి ఎస్ పి:- సర్ నేనువెళ్ళి ముందు ఆ యేర్పాట్లుచేయిస్తాను (నిష్క్ర)

కలె:- యస్. వెళ్ళిరండి. మీరుకూర్చోండి గున్నయ్యగారు

గున్న - చిత్తం. (కూర్చున్నాడు)

కలె:- గున్నయ్యగారూ! మీవూరుగూడెంలో ప్రమాదానికిగురి అయినవాళ్ళకు ఎవరెవరుఏంసహాయాలుచేస్తున్నారోఅసలు మీకుతెలుసా?

గున్న:- చిత్తం. కూలిముండాకొడుకుల వాళ్ళకుసహాయాలేమి టండయ్యా! వాళ్ళగాభరాయేగాని ప్రమాదమేముందదయ్యా డబ్బుగల మావంటివారియిళ్ళుచుట్టూ వాళ్ళతోకాపలాలు యేర్పాటుచేయించాలండయ్యా తమరు

కలె:- ఛీ. ఛీ. ఊరుకోవయ్యా. మాట్లాడక. నీకుహృదయంలేద టయ్యా. ఒళ్ళూ యిళ్ళూకాలి, అన్నంనీళ్లూలేకచచ్చేవాళ్ళకి సహాయంచేయటానికి చేయిరాకపోయినా, వాళ్ళతోకాప లాలుకాయించమని అడగటానికి నోరెట్లావచ్చిందయ్యా నీకు. ఆ గూడెంయావత్తుకు వారంరోజులకుసరిపడ అన్ని సప్లయిలు వెంటనేచేయించుముందు

గున్న:- అయ్యా. ఒకటిరెండూకాదు మొత్తం రెండువందలపాతిక గడపవుందండయ్యా!

కలె:- అవును. ఆలెఖలువివరంగామావద్దవున్నాయి మీరుప్పక్క-రలేదు. మీరల్లా ఆసల్లుయిలతోపాటు వాళ్ళ యిళ్ళకట్టుకునేందుకుయింటికింపూఖై రూపాయలరొఖం కూడాయివ్వండి. ఆయేర్పాట్లుచేశివచ్చి నాకుఆఫీసులోకనుపించు. ఎవర్రా అక్కడ. కారుతీసుకొనిరమ్మనమను మేంవస్తాం. గున్నయ్యగారూ (నిష్క్ర)

గున్న:- (వికృముఖంతో) చిత్తం. మాధాకృష్ణచెప్పినప్పుడు యిస్తే అయిదువందలతోపోయేది. యిప్పుడు అయిదువేలయిందిగదా? ఖర్మయేంచేస్తాం. తప్పదు. (నిష్క్ర)

నేపద్యమున పాట — (రాగం శివరంజనిరాగం)

ఉంగరాలచేతులతో మొట్టిన
తలలోపురుగులురాలే - సీతలబిరుసంతయుజారె ॥ఉం
మంచిమాటలకు - మామిడిపిండెలు
రాలవురా, మూఢా- ఇదినేటిన్యాయమేరా ॥ఉం

(తెర)



గోపిడి ముద్రా

[illegible]వ రంగం

పాక

[కొండయ్య గుడిసెలో ప్రవేశించాడు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కుంటుతూ ప్రవేశించి]

[illegible] : ఇప్పుడొచ్చావా అన్నా!

కొండయ్య: ఇప్పుడేం [illegible]! నా కూతురో అన్నా! [illegible] [illegible], ఎక్కడ కెళ్ళాడమ్మా?

[illegible] : నాకె [illegible]. [illegible] మొదలెట్టాడని వచ్చాను.

కొండ: ఓహో తెలిసింది (లేచి [illegible] చూచి) ఓరి నీయమ్మ తెగా! [illegible] ఆకలివేస్తున్నదన్నా! [illegible] సుమా!

[illegible] : ఉష్! [illegible] ఏం జరిగింది [illegible] చెప్పావా?

కొండ: [illegible] ఉన్నాను. [illegible] ఉన్నాను. [illegible] చూడాడు. ఉత్తరం చూడమన్నాడు.

[illegible] : [illegible] [illegible]......

కొండ: [illegible] [illegible] [illegible], [illegible] అనుమానంగా వుంటది [illegible] పెట్టాడు.

[illegible] : చివరకు ఏమన్నాడురా! [illegible] ఉన్నాడా? [illegible] చెప్పు.

కొండ: ఇవ్వరేమిరా? ఆ మొత్తం నగలన్నీ, వెండీ బంగారం
కలిపి పోగెట్టెయ్యమంటే తీసికొంటాడంట:

ధం : నీకే మాలా కావాలన్నాడా బంగారం, వెండీ?

కొండ: నీకే ఇవ్వాలనుకున్నవన్నీ తీసుకుంటాడట.

ధం : (కోపంగా) అలాటిన ఇచ్చేవాడెవడు కొట్టకపోయావు.
బంగారం, వెండి నీకే ఇవ్వాలనుకున్నవన్నీ ఇస్తే తీసు
కుంటాడు! వాడిపోయిన తేస్తాడే, దరిపాత?

కొండ: ఏం తేస్తావో! నీవు తేకలేస్తావని అంటే ఏమన్నాడో
తెలుసా:

ధం : ఏమన్నాడు?

కొండ: అట్టే బెదిరిస్తే మొత్తం యవ్వారమంతా పోలీసులకి అప్ప
గిస్తాడంట. నిన్నూ నన్నూ కూడా జైలుకి పంపిస్తాడంట—

ధం : ఆ, పంపుతాడా జైలుకి. వీణ్ణి ముందు యమలోకానికి
పంపకపోతేను—సరే వెళ్ళిరా! మళ్ళీ జాతరదగ్గర కలు
ద్దాం. ఉంగాయిగా వస్తాం; జాగ్రత్తగ చెపుతూ, నీవు కుల
పతికి నచ్చేటట్లు నటించి నమ్మాల్ని తీసికొని వెళ్ళు—వస్తా
(బయలుదేరాడు.)

కొండ: (ధంపేయి పట్టుకొని) ఒరేయి ధం! నీ పందరికీ ధంపి
గాని, నాకుమాత్రం పెంకియ్యావేరోయి. ఆగు—అది సరే
గాని, రెండు పిసాలనుంచీ చూస్తాను. నా వాటాకి రావలి
సింది అడిగితే యివ్వరేం? గుచ్చుక్కి అడిగితే, చిన్న పగమం
టాడు. నిన్నడిగితే, అణ్ణదగమంటూ! ఒరేయి నీకే నాపి
కాలు పసికొస్తావురోయి. అయితే నా పెద్దండికొడుకు

వయ్యాన్ష అత్తే యిటికొస్తే మీ యిద్దర్నీ ఏటుకు తెగేస్తా!
జాగ్రత్తరో చెబుతున్నా:

నం : ఓరి ఆగరా! నీ అనుమానం యింకెవరన్నా వింటే ఏమన్నా వుందా? నీ దాహా నీ కిత్తాను. నాకరమంగానే రా: తీసుకుపోమన్నావని, కొంపలమునక.

కొంత: ఒకపక్క నువ్వు పెద్ద కమ్యూనిస్టువని చెప్పలేకసత్తన్నాను. ఒకపక్క పటాకత్తె ఎదానెట్టుకొని — రాత్రింబవళ్లు నీకు కాపలా కాయలేకచత్తున్నాను. నన్నే మరిసి పోతావేమరా! అప్పట్లు ఆ కొత్తొస్తేయా అంకుశానికి వచ్చారా! ఎవరు? బసాకీ, యింగా వరా.

నం : వచ్చినగ్గైనాను. ఇక మనం గుప్పెట్లో వుంచితే లాభం లేదు ఏదన్నా కైనా కనపెట్టు క్షైపవెళతాము, తప్పదు. లేచి వాడిని కనిపెట్టాం—ఎవరూ వుండరు.

కొంత: మరి పిల్లలకి ఎవరూరా:

నం : ఓరి నాయనా—మనం ఎవరివైనా కమ్యూనిస్టులే నేరారని అనుకుంటున్నాం, ఎవరు కమ్యూనిస్టులు కాదా అనుకుంటున్నారు. మనం ఆ బందాలే వాడుతున్నాం; ఒకేలు మనకేం భయం లేదు కొంతవచ్చినా: యీ యింటిలోనే వాగా దక్కుంచాలి. మనం బందిపోటుదొంగలమని యెవరికీ తెలిదుకు. తెలిసిన వాళ్ళల్లో ఒక్కడినీ బిగల్చరా! గనక నీవు చేసే పాటల్లోక వాగా పనిచెయ్యాలి—నీవాటూ వెంటనే యిచ్చేస్తా, ఏం?

కొంత: సరిలే. మాదాన ఎవరో వస్తుంటారు. మళ్ళీ నీవు చెప్లావ్. ఇదిగో నాయి కత్తిరించా. బాబు!

ధ్యం : సరేలే, నాకే తెంపి నీ తేవ తేసు వాటు ఏమిస్తావా.

కొండ: మా పెంపుస్తు ఎందపోసయ్యాడో! ధ్యం అనే పేరెట్టుకొని పైకి కనుపిస్తున్నంటూ మారాక్షసుడు సంహారిత్రం చాను. అప్పుడింకముక్కలిప్పించి — వదిల్పెయ్యమని అవాడు సందాను — కానియ్యి.

[మోహక నిష్క్రమణం]



ప్రొపిడి మరా

8 వ రంగం

గూండా ఆఫీసు.

[బలాకీ, ముంబు మాట్లాడుతున్నారు. రంగం రహస్యనివాసంవలె అలంకరింపబడివుంది.]

బలాకీ: ఛీ! ఛీ! ధంపస్తకంతా పరమసహ్యంగా వుంది. నేను ఇక యీవిధంగా అయితే వుండలేను ముం.

ముం: నీవేకాదు, నేనుమాత్రం? నేనూ అంతే! చేశిం దేమిటో తెలియదు. చేయబోయేదేమిటో తెలియదు. చేస్తున్నది ఎందుకో తెలియదు. ఎట్లా? ఎంతకాలం యిలా ఫాలో అవటం ఎప్పుడు మానినా...

బలాకీ: మనుష్యులా, నోరు మూయమన్నట్టులా వినబడుతున్న యిగా! అయినా అసలీమె ఎవరో, ఏనెల్ వాడో తెలియకుండా ఫాలో అవటం నుంచి తప్పుకెట్లా!

ముం: మరేంచేస్తాం! ఆనాడు మనం ఆ దేంబలోంచి తప్పు కుంటానికి సహాయపడ్డాడనేగా మనం ఫాలోఅవటం ప్రారంభించింది.

బలాకీ: మనం ఎవరి పాట్లు తెలిశో తెలియకో యిలా ఫాలోఅవ్వ మన్నాం. మరి సమయ్పనాదకూడా ధం చెప్పినట్లే ఫాలోఅవ్వమన్నారేం?

ముం: మరి క్రమశిక్షణతో తమాషై అవశ్యకంతమైన వ్యక్తు

ఘంతో దేశసేవ చేస్తున్న సుప్రసిద్ధ రామశేషపంతుగారేగా మనల్నికూడా పేరుపెట్టిపిల్చి వినమంటున్నాడు. కాని వారికి పెద్దమర్యాదలు చాలా అసహ్యంగావున్నాయి.

బలాకీ: ఏమో ఇదంతా చూస్తే అసలు ఘం అంటే నాకు అను మానంతోస్తోంది.

సుం : ఘంగారు రాంగానే విషయం యావత్తూ తేలుద్దాంగా, నీవు తొందరపడి ఘం రాగానే ఏమీ అనకు.

బలాకీ: నీవు ఏదో ఒకటి యివ్వాళ తేల్చివేయి సుం.

[వెనువెంటనే ఆకారంతో రామశేషుపంతు పిసుగ్గా పెదవు అద్దుకుంటూ, తొందరగా ప్రవేశించి]

రామశేషుపంతు : చెపితే వినరేమా! పెద్దదమా? ఒకపక్క తీవ్రం, ఒకవేళ ఆవేశమూను. నిత్తునోరెట్టుకొని చెప్పాలా? అది పత్రికల్లోపుటగా జరుగుతా అని-డిసిప్లిన్ అన్నావు, పంపావు. (అటూయిటూ చూసి) ఘం ఏడిరా?

సుం : నమస్కారం సుమాజీ. కూర్చోండి. ఘం ఇంకా రాలేదు.

బలాకీ: ఎక్కడకు వెళ్ళాడోకూడా తెలియదు. పెరుగూ రివాల్వర్న్ తుడిచి తూటాలూ అవీ రడీచేయమనిమాత్రం చెప్పి వెళ్ళాడు.

రామ : మళ్ళీ ఎక్కడికి ప్రయాణం?

సుం : అలా తెలిస్తే యింకేం? ఎప్పుడో ఎక్కడికో కూడా తెలియదు.

పంతు: అదుగో వస్తున్నాడల్లేవుందే! పెద్ద ధ్వనిఅవుతూంది.

సుం : ఘంతో విషయాలన్నీ సాకల్యంగా మాట్లాడాలండీ!

ఘం : (ప్రవేశించి) పంజరిగింపండీ సమాజీ!

సంతు: ఏం జరుగుతుంది—ఆకాశ్రో పెయిల్యూర్ జరిగింది. ఎందుకు జరిగిందో మరి! దానికి ఫండమెంటల్ ప్రిన్సిపుల్స్ ఏది? అసలు ఒక థియరీ ఏదిరా?

మం : అయినా కడుపాత్ర కూడాను! అసలు మీ రక్కడకు వెళ్ళి ఏం చేశారండి?

సంతు: నిన్న యిచ్చిన ప్రోగ్రాం అంతా ప్రకాశరావుకు యిచ్చాను.

మం : వెరీగుడ్. తరువాత?

సంతు: వాళ్ళ ఆస్తంతా జప్తుచేసి పట్టుకెళ్ళారు.

మం : (కోపంగా) నాన్సెన్స్!

బలా: ఆ పట్టుకోవడానికి వచ్చినవాళ్ళను కాల్చిపారెయ్యలా?

సంతు: ఏమిటి కాల్చేది. పిస్తోలు ఏగరేట్లూ, మట్టిలూనా?

మం : ఛీ! మీకు ప్రతిదీ దెబ్బతింటోంది. చూస్తూ మనసు కాస్త మెప్పవలు చేరితే యిలాగే వుంటుంది.

సంతు: అయినా మరా! అసలు మీ పంథాకు ఫండమెంటల్ ప్రిన్సిపుల్స్ ఏది? ఒక థియరీ ఏదిరా? ఈ రెండూ లేంది దెబ్బ తినకపోతుంది. సరే యిక్కడ మీ రేం చేశారు?

మం : పేకవేసి పిచ్చికలు కొట్టుకున్నాం. నాను రాను బండిదండగ గాబు చేసింది. (లోపలకు వెళ్తాడు.)

బలాజీ: నేనే అడిగేవాణ్ణి కాని రాజబాబు మండిపడుతూ వచ్చె.

సంతు: ఏమిటి వాళ్ళ మీ రడిగేది—? మీ రడిగేది వాడు వింటేనా!

మం : ఇంక ఏం చేస్తాడండీ!

మం : (లోపలనుంచే) ఒరేయ్ ముందు నిన్నా, సరోజీ—ఈ దారుణంలోకి వచ్చేయండి.

సం కు: వేసికేరా మనం ముం?
ముం: ఓకే చేసికో సురూజీ:

ధం : (ప్రవేశించి) సురూజీ! మీరు వెళ్ళి అరియర్సు కరస్పాం
డెన్సు పూర్తిచేయండి–నీవు మిగిలినకొంటుకాలు సైక్లో
స్టైలు చేయరా మాం–వెళ్ళి. వెళ్ళండి. ఆ వసంతా
అలాగేవుంచి హాస్యానికి ప్రారంభించారా? వెళ్ళండి
ముందు–క్షణం ఒక యుగంగా వుంటుంటే మీ కీ విధంగా
కాలక్షేపానికి యెలా మనస్సొప్పిందండీ సురూజీ!
ముం: నీతో ముఖ్యమైనవిషయాలు యిప్పుడు మాట్లాడాలిరా:
ధం : అంతకన్న ముఖ్యమైన పని పూర్తిచేసి రండి—అనంతరం
మాట్లాడుదాం. వెళ్ళండి-(వంతు, ముం లోనికి వెళ్ళారు)
ధం : ఈ ప్రక్కతలుపు వేసేయండి. హాలెవైపు తలుపు
తీయండి. వెళ్ళండి - (సాగనంపి వెనుతిరిగి-బులాకీని
చూచి) హై డియర్ బులాకీ: అవ్ (చేయిజాచును)
బులా: డియ్యర్ ధం! (చేతులలోనికి వచ్చింది)
ధం : ఏమిటి విశేషాలు. వీళ్ళు యిద్దరూ ఏమంటున్నారు?
బులాకీ: నీ పంథా అన్నా, నీవన్నా మండిపడుతున్నారు. అసలు
నిన్ను అడిగేద్దామనే చూస్తున్నారు–వీళ్ళు వుంటే ఇక
మనపని పట్టిచే!
ధం : అయితే నీవు ఇల్లా నా సి. ఐ. డీ. గా పనిచేస్తున్నట్లు వాళ్లు
గుర్తించలేదుగదా! మనం కమ్యూనిష్టులమనే వాళ్ళకు
నమ్మకం బాగా కలిగించు.
బులాకీ: సరే, వాళ్ళకి అసలువిషయం నేను తెలియనిస్తానా:

వాళ్ళ బాబుయ్యక్కూడా తెలియనివ్వను. మరి నాకు నెక్లెస్ తెస్తానన్నావు ఏది? తెచ్చావా?

ఫం : (నవ్వుతూ బుగ్గ నొక్కుతూ) నీకు తక్కువేమిటి నగ లకి. బులాకీ! నెక్లెస్ క్రితమే కొనేశాను (తీసి మెడలో పెట్టి) ఇంకా ఏ పద్ధతిలో మార్పు చెప్పు.

బులాకీ: వాళ్ళ యుద్ధరీత్యా మరి ప్రమాదముంటుందా గడిచేవరకు నేనే వాళ్ళను కాస్తాను. అప్పుడు మరి నాకు నీవేమి ప్రజెంటుచేస్తావు ఫం?

ఫం : నీకా? ఈ సర్వస్వాన్నీ పట్టం కట్టేస్తాను. గాని నీ ప్రాణా నికి సుఖం కనుపించలేను బులాకీ: నీ భ్రమణి, మంచిని గుర్తించేవాళ్ళే లేరు. నాకు విరక్తి వచ్చేస్తోంది.

బులాకీ: ఆ, ఆ. యెంతమాట! రక్తిలేని వెధవలికి విరక్తిగాని, నీకేం? ప్రిన్సువి - కొంచెం రక్తిరసాయనం వాడిస్తాను ఉండు. విరక్తి ఎగిరిపోయి మహారక్తి ఏర్పడుతుంది. (అంటూ పాట ప్రారంభించి డ్యాన్సు చేస్తూ బ్రాందీసీసా, గ్లాసు తెచ్చి పోసి త్రాగించి, సంతోషపడుతుంది. ఫం బాగా త్రాగి ఆనందిస్తూవుంటాడు.)

ఫం : బులాకీ నీకు నామీదగల విశ్వాసానికి, ప్రేమకి సంతోషం. నీకు N. B. నుంచి తెచ్చిన క్యాష్‌లోసగం ప్రజెం టు రా! నాన్నా! హో - (బుగ్గగిల్లాడు)

సంపు: (లోపలనుంచి కాయితాలతో ప్రవేశించి) ప్రాణాలుపోవ టానికి సిద్ధమయ్యేలాగుందిరా వ్యవహారమంతా! రాను రాను మరీ విపరీతంగా మారుతోంది నీ పంథా. వచ్చేనెల 10వ తేదీ అసెంబ్లీనుంచీ జేసుదానికి ఏర్పాటుచేసిన

ఆ ప్రోగ్రాం అంతా ష్యూర్‌గా ఫెయిలయ్యేదే: అప్పు కొట్టేసి నేను నోట్సు వ్రాశాను. నిన్న వెళ్ళి చూసి ఆ ప్రకారం వ్రాసి ఇచ్చేస్తు వేయి.

ధం : పబ్లిక్ పర్సనాలిటీ యు గెటప్.

పంతు: నీవు చెప్పేదానికి ఫండమెంటల్ ప్రిన్సిపుల్ ఏది? ఒక థియరీ ఏదైనా? ముందుకు మూడడుగు వెళ్ళి వెనక్కి రెండడుగు తగ్గ ఉండాలా ఉండడంలా ప్రతిదీ; ఏమిటని ఆలోచించావట్రా;

ధం : ఆలోచించవ లసిన అక్కరలేదు. ఏ మాటలతో వాగ్వివాదంలో చైతన్యం వస్తుంది—నీ ఫోరవే కట్టిపెట్టు.

పంతు: ఒరేయ్ ధర్మం, నీ పద్ధతి రానురాను చెట్టుపేరు చెప్పుకొని కాయలమ్ముకొనేటట్లు తయారవుతోంది.

బులాకీ: మనకమ్యూనిస్టులు ఎప్పుడూ అలా చెయ్యరండీ.

పంతు: (కోపంగా) ఆ. ఆ నాలుగు అక్షరాలూ ప్రతివాడూ వాడికే వాడి, పవిత్రమైన ఆ శబ్దానికే కళంకం తెచ్చారు. చివరకు ఆ పేరుకు రాక్షసత్వం అని అర్థం చెప్పుకునేలాగు తయారుచేశారు, ఆలోచనారహితమైన ఈ పనులవలన.

ధం : కమ్యూనిష్టుపార్టీకి భిన్నంగా ఏం చేస్తున్నాం పంతూ?

పంతు: థియరీననుసరించి ఒకటైనా చేస్తే తక్కినవన్నీ కాదని చెప్పకోవచ్చు. అసలు పార్టీ, దాని ఫండమెంటల్సు, థియరీసుకూడా తెలియని పసికూనలురా మీరు. గనుక మీరు ముందు అసలు పార్టీ, దానిసిద్ధాంతాలూ, నిబంధనలు, అన్నీ తెలిసికోవాలి.

బులాకీ: మేమంత తెలియనివాళ్ళమనడం కేవలం నీ బుద్ధిపొర పాటు పంతూ! మాకూ పార్టీ, దాని సిద్ధాంతాలూ బాగా

తెలుసు. నేనే 212 పుస్తకాలు చదివాను - గంటలు పడిపిన పుస్తకాలకు అంతేలేదు. కొన్ని టీకలే వున్నయ్.

పంతు: అందుకనే యింత అధ్వాన్నంగావుంది - చక్కటి పేరు గడించావు.

ఫణి : ఏమని?

పంతు: గూండాలని, నరరూపరాక్షసులని, ప్రజాద్రోహులని, స్వార్థంకొరకేగాని, సంఘంకొరకు చేసేపని కించిత్తయినా లేదని.

ఫణి : పరువే పంతూ! పట్టువార్తింగిస్తున్నాను, నీవేకాదు, మేమూ లిటరేచర్ బాగా స్టడీచేశాం అని గుర్తించు!

పంతు: అలాగే! తెలుసునని సంతోషిస్తాం. మార్క్స్ ఎవరో, ఎక్కడ వుట్టాడో, ఎక్కడ స్టడీచేశాడో తెలియని ఇలా లీడరే 212 పుస్తకాలు పట్టంగా చదివానని చిల్లరగాకూతా చెప్పింది. దేనికిరా ఈ డాంబికాలు. డాంబికంగా ప్రజలకు కమ్యూనిష్టులక్షణం కాదుకదరా!

మురారి. ఏం మురళిగానా మేమంటావా! నాకు తెలియదని ఆ సూక్తికి నీ వెనకప్పు ఏం తెలుసుకొని పలుకుతున్నావు - మార్క్స్ పేర్లు చెప్పుకొస్తున్నవే, గ్రంథాలు కొని ఇంటిపక్కనే చదివావనీ, ఎంగెల్సు చిత్తశుద్ధి ప్రాణ్యాదనీ, నాకు తెలియదను కున్నావా? చెప్పు ఇంగ్!

పంతు: గోపాలావు మురారీ! అలా చెపితే కలసంపుకోవాలని కూడా తెలియదనుకున్నా నీకు. మరి నీవూ ఈ గోపిడి ముఠాలో చేరి చరాయిస్తున్నావు. నీవు చెప్పించినదానవత్తా తప్పే సర్లే! మార్క్స్ దస్కా చేస్తున్నాడు కాదు. జర్మన్

చేశాడు. యూదుకుటుంబంలో పుట్టాడు. అంతేకాని పక్కా బ్రాహ్మణుడుకాదు; మాస్కోలోనూ పుట్టలేదు. ఇంగ్లండులో ప్రవాసం అనుభవిస్తూ బ్రిటిష్మ్యూజియం లోని గ్రంథాలు చదివి తత్త్వవిచారణచేసి, తన సిద్ధాంతాలను క్రోడీకరించి ప్రపంచానికి వెల్లడిచేశాడు. తెలిసిందా! ఇవన్నీ మీరు - ఇప్పటికైనా వ్రాసుకు పట్టేయండి. అంతవరకూ దండమ్మంచి కమ్యూనిష్టులమని చెప్పుకోమని దీక్షతీసుకొని పార్టీకి సహాయపడండి. కనీసం యిప్పైనా తెలియకపోవడం అప్రతిష్ఠరా!

ధం : అవి తెలియకపోతే యేం? పార్టీథియరీస్ తెలుసుగా!

పంతు: అవి తెలియవురా మీకు.

బులాకీ: అవి వానా ఫంకి తెలుసు. నీవు చెప్పేయి ధం.

ధం : ఒరేయి పంతూ, నేను చెపుతున్నాను. నీకు శకండు వార్నింగిస్తున్నాను. నోరుమూసి ముందు కార్యక్రమం ఆలోచించు.

పంతు: (నవ్వుతూ) ఏం ఆలోచించమురా! ఆవేశంతో వార్నింగులు యిస్తున్నావు. పెద్ద లాగూ, బూటు, స్వెట్టు, రివాల్వరూ వేసికొని, అమాయకుల్ని పట్టి కాల్చిచంపి లూటీలూ దోపిడీలూ చేసి డబ్బుగడిస్తున్నావు; అధికం కమ్యూనిష్టునని చెప్పుకుంటూ ఆ పవిత్రమైన శబ్దానికి కళంకం తెచ్చి పార్టీకి తీరనిద్రోహం చేస్తున్నావు. నీ యీ రాక్షస కృత్యాలన్నీ పవిత్రమైనపార్టీకి ఆపాదింపచేస్తున్నావు. అమాయకప్రజానీకం, తెలియనివాళూ యివన్నీ కమ్యూ

నిష్టలు చేస్తున్నారని భావిస్తున్నారు. యింత దౌర్జన్యం పనికిరాదురా నాయనా.

ధం : పోనీ! అసలు ఏం చేయమంటారో చెప్పండి.

పంతు: జాగ్రతగా వినరా! వాస్తవికజగత్తులో వుండే లోపాలను సవరించడానికి, ఆదర్శప్రపంచాన్ని నిర్మించడానికి నిరంతరం కృషి చెయ్యాలి—అదిరా యథార్థమైన కమ్యూనిష్టులక్ష్యం-మానవవిధికూడాను.

ధం : అని మీరు చెప్పేది ఆచరణకు అడ్డంవస్తుంది.

పంతు: అడ్డంరాదురా నాయనా! రాదు.

ధం : మీరు పునరాలోచనచెయ్యండి—వస్తుంది. నే నాలోచించా!

పంతు: అడ్డంరాదు. ఇది నా మాట అనుకొని ఏదో సమాధానం చెప్పేస్తున్నావుగాని. ఈ మాటలు మహామహులైన ప్లాటో, మూర్, కారల్‌మార్క్సు మొదలైనవారు కూడా శలవిచ్చారురా!

ధం : అయితే వెంటనే వప్పుకొన్నాను. మరి దౌర్జన్యపద్ధతులు అవలంబించవచ్చుని మార్క్సు చెప్పాడుకదండీ!

పంతు: అలా చెప్పిన మార్క్సే ఇంగ్లండులోని ప్రత్యేక పరిస్థితుల్నిబట్టి అక్కడ విప్లవసాధనలకు హింసాత్మకచర్యలు అవసరంలేదని చెప్పాడురా: ఉచితానుచితాలూ, సమయాసమయాలూ గుర్తించి ఏదైనా చేయాలిరా ధం.

ధం : మరి లెనిన్‌కాలం వచ్చేసరికి, దౌర్జన్యమే ముఖ్యమని అన్నాడు గదండీ!

పంతు: విషయం తెలియక అలా అంటున్నావు. లెనిన్‌మహాశయుడుకూడా హింసను ఖండించాడు. కార్మికోద్య

మానికి గట్టి పునాదివ్వడానికి హింసాత్మకచర్యలు అవసరమంటే ఆ విషయాలను ఖండించాడు. పాత సంఘవ్యవస్థలోనుంచి నూతనవ్యవస్థ ఆవిర్భవించే సమయంలో, హింసను మంత్రసానిగామాత్రమే ఉపయోగించాలని లెనిన్ మహాశయుడు తెలిపినాడురా!

పం : పోనీ ప్రజలంతావిషయానికి వద్దాం. స్టాలిన్ పీరియడ్ లోకి రండి.

పంతు: ఏ పీరియడ్ అయితే ఏమిరా? వారందరిదీ ఒకేమార్గంరా. 1907 సం॥లో పార్టీనిధిసేకరణకోసరం టెఫిలిస్ లో ఒక బ్యాంకును లూటీచేసి 25 మందిని మర్డరుచేయించి [illegible] గ్రహించుకొని పార్టీనుంచి డిస్మిస్ అయినాడు స్టాలిన్. గనుక, ఆ మహామహులు ఎప్పుడూ? ఎక్కడా ఇలా లూటీలూ, దోపిడీలూ చేసి అనాలోచితంగా ప్రవర్తింపవచ్చని చెప్పలేదురా! మీ యీ అప్రాచ్యభావములన్నీ వారికి, పార్టీకి ఆపాదింపచేయకండిరా!

ధం : షటప్ పంతూ! మితిమీరుతోంది నీ ధోరణి. ఇక ముందెప్పుడూ యిలాటివాగుడు వాగ్గా విను. అసలువిషయం చెప్పేస్తున్నాను. వీలయినంతత్వరలో హత్యలూ లూటీలూ ఎన్నయినాసరే చేసి. కొన్నిలక్షలరూపాయలు గడించాలి. ఇది డబ్బుయుగం - అదిగాక మేం ఏది చేసినా కమ్యూనిస్టులే చేశారనిగుర్తిస్తున్నారుగదా ప్రజలు. ఇంకా మనకేం భయం. అధికం ఆ జెండాకూడా వాడుతున్నాం. గనుక నీవూ నా యీ పంథాకే తలఒగ్గి ముందు కార్యక్రమంలో పాల్గొను. నీకూ రెండులక్షలు రూపా

యలు వస్తాయి. నా సిద్ధాంతానికి వప్పుకున్నానని సంతోషంగా ప్రమాణం చెయ్యి. పంతూ, ఆనందంతో అంగీకరించు.

పంతు: వప్పుకోను; వప్పుకోలేను; వప్పుకోను.

ధ : (పంతులుకాళ్ళు పట్టుకొని) వప్పుకో.

బరాకీ: హోసీ వప్పుకోండి గురూజీ!

పంతు: వప్పుకోను గాని, నా అభిప్రాయాన్ని చెపుతాను వినండి! ఒక కార్యక్రమమంటూ లేకుండా, ప్రజల రక్తమాంసాలను పిండి, దోపిడీవిధానాలు మొదలుపెట్టి, సంపాదనే ముఖ్యమని, కూలీ, రైతూ, ధనికుడు, ఆఫీసరూ, చిన్న పెద్ద, ఆడ మొగ విచక్షణ లేకుండా కాల్చి చంపి, నరరూపరాక్షసుడవై చరిస్తున్న నీ పంథాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. నీవు కమ్యూనిస్టువని భ్రమించి పొరబడ్డాను. నీవు కమ్యూనిస్టువు కావు. నీకు కమ్యూనిజమంటేనే తెలియదు.

ధ : ఏమిటీ పంతూ! (చెంపపై కొట్టాడు.)

పంతు: తెలియనివాడవైతే, నీకైతే బోధనా చేసి. ఏమీ ఎరగని అమాయక ఆ పోలీసుఅధికారివాక్యమూ కాల్చి చంపుతావా? కమ్యూనిస్టు అయినవాడు ఇవి చేయడు సరికదా వీటిని పూర్తి వ్యతిరేకిస్తాడు. గనుక నీ యీ పంథాను నేను త్రికరణశుద్ధిగా వ్యతిరేకిస్తున్నాను - నీవు కమ్యూనిస్టువు కావు. నీకు కమ్యూనిజం అంటేనే తెలియదు. అధికం కోసం స్వార్థం కోసం ఆ పేరు వాడి, ఆ పార్టీకి తీరని కళంకం తెస్తున్న బందిపోటువి గనక - నేను వెళుతున్నా (వెడలిపోవును)

ధం : ప్రాణాలపైన ఆశవుంటే అగిపో. నా సిద్ధాంతాన్ని వప్పుకో పంతూ!

పంతు: యథార్థమైన కమ్యూనిస్టు తన ప్రాణాలపైన ఆశపెట్టుకొని, స్వార్థంకోసం నీచానికి వడికట్టడు. దేశక్షేమంకోసం, దుర్మార్గాన్ని, అవినీతిని ఎదుర్కోవటంకోసం, సంఘ శ్రేయస్సుకోసం తన ప్రాణాలను అంకితం చేస్తాడురా! జాగ్రత్త, నేను యథార్థమైన కమ్యూనిస్టునని గుర్తించు.

ధం : నేనూ ఆ జండా వాడినే, ఆ పేరే చెపుతున్నాను పంతూ.

పంతు: నీవు ఆ జండా వాడవటం, నీవు ఆ పేరు చెప్పుకొని జీవించడం ద్రోహం, ద్రోహం! నీవు నల్లజండా ఎత్తి దోపిడీముఠా అని చెప్పుకు బ్రతుకరా ధం. అంతే కాని మాతృద్రోహం....

ధం : షటప్ పంతూ! నా సిద్ధాంతాన్ని వప్పుకో.

పంతు: వప్పుకోను.

ధం : వప్పుకోవా?

పంతు: వప్పుకోను.

ధం : ఆఖరిసారిగా చెపుతున్నా, వప్పుకో.

పంతు: వప్పుకోను. (కాల్చేస్తాడు ధం)

[చప్పుడు విని ఝుం పరుగెత్తుకొచ్చాడు. పంతును చూచి, మీదపడి ఏడుస్తూ]

ఝుం : గురూజీ! గురూజీ—

ధం : ఒరేయి ఝుం! భావిభారతదేశానికి నియంతవు కావలసిన నీవే యీ పీనుగుపైపడి యేడుస్తావేమిరా! లే, ముందు కార్యక్రమం చాలావుంది. కార్యరంగంలోకి దూకు.

జోలో కామ్రేడ్ షుం జిందాబాద్! (రెండుసార్లు బులాకీ ఢం అంటారు.) ఆత్మహత్యచేసుకున్న గురూజీపైన నాకూ తీరనిఅభిమానమే వుంది, ఏం ప్రయోజనం....

బులాకీ: వద్దన్నకొద్దీ బలవంతంగా కాల్చేసుకున్నారు గురూజీ- ఏంచేస్తాం షుం! ముందుకార్యక్రమంలో పాల్గొందాం పద.

షుం : ఈ పంథాలో నాకు కొన్ని సందేహాలు కలిగినై రా ఢం.

ఢం : అన్నీ నెమ్మదిగా తీర్చుకుందాం. ముందు మనం మారు వేషాల్లో వెళ్ళి జరగబోయే గూడెంజాతరలో పాల్గొని ఆ యేడుగూడాలనూ వశంచేసుకోవాలి. అందువల్ల చాలా వుపయోగాలున్నాయి మనకి.

బులాకీ: అయితే జంగంవేషాల్లో బుర్రకథలు చెప్పుకుంటూ పోదాం. పంతును దహనంచేయటానికి యేర్పాట్లుచేస్తాను.

ఢం : వెరీనైస్, రడీచేయండి. బయలుదేరుదాం. (నిష్క్రమణ)

షుం : ఏమిటి బులాకీ! ఢంను అడిగేద్దాం.

బులాకీ: ఇప్పుడు కాదు షుం. సమయం వస్తుంది; నే చెపుతాగా. నేను చాలాభాగం అడిగాను. చివరకు మనం చెప్పిన ట్లిగా బినేటట్టు చేసే భారం నాది. నీ కెందుకు పద, ప్రశస్తి మాప్చుకుందాం.

[తెర]

నా సి డి మ త్రా

9 వ రంగం

[రాధాకృష్ణ ఐరావతి మారువేషాల్లో ప్రవేశం.]

[ప్రక్క కొట్టంలో రాధాకృష్ణ, ఐరావతలు, రైత్యేకాధికారిగా D.S.P. గారు ప్రవేశించి సంభాషిస్తారు. తిష్ట, అంతలో ఆస్తుంగిన్నెలు పట్టెరాలతో ఐరావతి. వలుగా పాటలతో రాధాకృష్ణ ప్రవేశించారు.]

—: పాట :—

ఐరావతి, రాధా : ఏమిచిత్రమో! ఏమిచిత్రమో!
పేదలక్షేమము కోరి! ఓహో! పేదల
రక్తము తాగే
పేదలపాలిటి కల్పతరువులని చెప్పే కథనపు
కపటమదేమో ॥ఏమి॥

ఐరా : ఒరేయ్! నీవు మొన్న యెల్లినవూళ్ళో యిశేశాలేంటో శెప్పావుకావు.

రాధా ; ఏం శప్పమంటావు? ఇక్కడకన్న పనులు అక్కడ బాగా దొరుకుతయ్యేమోనని సూత్తానికి పోయాను. గాని యిక్కడే నయంగా వుండాది. పనులు యిక్కడే బాగుండాయి.

ఐరా : వస్తుపోకే ఏతుక్కుంటే నయమని యీవూళ్ళోనే వుండి పనులుసూత్తే అప్పుడు యింకో వూళ్ళోకి ఎలదాం.

రాధా : అదుగో మూలాన యెవరో మనిషి వెడుతోంది. గూడెం వైపుకే వెడుతోంది. నీవు వెనకాల ఫాలో (follow) అయి, యిన్ఫర్మేషన్ తీసుకొని కార్యాలయానికి వచ్చేయి అక్కడనుంచి సరాసరి జాతరదగ్గరకు వెడదాం.

ఐరా : సరే, నేను వెళ్ళి వెంటనే వస్తాను. మీరుమాత్రం జాగ్రత్త సుమీ? ఎవరో వస్తున్నారన్లేవుంది. ఒరేయ్! యీ తట్ట ఎత్తుకుని యింటికి నడు. వట్టిమీద గంపదుత్త తీసి, బస్తాళ్ళకి పొయ్యి. మళ్ళీ యంటనే అగెత్తుకొత్తా. యిద్దరంకల్సి సంబరానికెల్దాం.

రాధా : అట్టాగేలేయ్. ఎల్లి తొందరగా రా.

ఐరా : సంబరంలో నేను లక్కసిట్టిలు, సెరుగ్గెళ్ళ, గాంధివోరి కుంకం కొనుక్కుంటా.

రాధా : నేను ముళ్ళగుత్తి, గువిలితెడ్డి కొనుక్కుంటా. ఎల్లిరా

(ఐరావతి నిష్క్రమణ)

D.S.P: (ప్రవేశించి) ఏమన్నా, అగ్గి యేమైనా వుండావా!

రాధా : లేదన్నా! యిప్పుడే మా ఆదవి అమ్మగోరితో యెల్లింది; వుంటే అగ్గి తెత్తుండితే.

D.S.P: హూ యీడే కీ: క్రైమ్ కాదుకదా?

రాధా : అనుమానంతోనే వుంచిందాను సార్!

D.S.P: సరే! యిన్ఫర్మేషన్ అందిందా?

రాధా : నా కింకా తెలియలేదు సార్! మీ కేమైనా తెలిసిందా?

D.S.P: తెలిసింది. (పక్క చూసి) ఎవరో వస్తున్నారన్లేవుంది. అన్నా! నేను తిరిగితిరిగివస్తున్నాను. కనుక్కో! సాయంకాలం గున్నమ్మగారికోటకి సుట్టాలొత్తారంట. మా

పోతు సెప్పావు. మా గొప్పోరంట. పోసి పాపిష్టికళ్ళతో సూత్నన్నా సూద్దాం, వత్తావా?

రాధా : అట్టాగా, మరయితే యికనేం! మా ఆడపికూడా రాంగానే వత్తాం. గూడెంసంబరం సూసుకొని ఎల్తాం, నీవు కూడా సంబరానికా అన్నా?

D.S.P: అసలు గున్నయ్యదొర యింటివద్ద వుండట్లేనా?

రాధా : ఎక్కడికీ ఎల్లలేదంట. వుండాడంటనే.

D.S.P: డబ్బేమైనా యిత్తాడేమోనని - ఆ వచ్చే సుట్టాలకి–

రాధా : సుట్టాలసందడిలో ఏది కావాలన్నా యిత్తాడు. ముందుగానే ఎల్లి కనబడదాం.

D.S.P: వత్తావుగా వెంటనే. ముందు నువ్వెల్లి మేము వత్తుండామని చెప్పివుంచు.

రాధా : అట్టాగే; జాతరదగ్గరకు తప్పకుండా రండి. అక్కడ నుంచి ఎల్దాం గున్నయ్యగారింటికి.

D.S.P: మావాళ్ళు నేనూకూడా వత్తాం. ఎల్లొత్తా.

రాధా : వత్తే కులపతిమామనుకూడా కలుసుకొత్తా, నువ్వెల్లిరా.

[చెరోవైపుకి నిష్క్రమణ]

[జంగం వేషాలతో, బుర్రకథ చెప్పుతూ ధం, ఝం, బులాకీలు ప్రవేశం. ధం కథ చెప్పుచుండును. ఝం, బులాకీలు వంత అనుచుందురు.]

—: బుర్రకథ :—

ధం: రామ రామ శ్రీరామా రామా రామా రఘురామా తంధానతాన
భగవంతునకూ, భారతమాతకు దండంబులండీ ,,

ప్రజానాయకులు ప్రజాప్రభుత్వం జిందాబాదండీ ,,
దేశక్షేమమూ, ప్రభుత్వక్షేమము వర్ధిల్లాలండీ ,,

షుం : ఓ జంగందేవరా మన పూర్వీకులు బొబ్బిలి కథ, బాల నాగమ్మ కథ, ముగ్గురుమరాఠీలు కథా చెప్పేవారుగదా! మరి నీవు యీకథ చెప్పుచున్నావేమి దేవరా?

షం : ఈ రోజుల్లో ఆ కథలు పనికిరావోయి దేవరా! అదిగాక ప్రభుత్వవుత్తరువులను అనుసరించి, దేశంలోని పరిస్థితు లనుగూర్చి ప్రజలకు తెలియజేయుటకే యీ బుర్ర కథలు పుట్టినై గనుక, యిలాటి కథలను చెప్పుచున్నాము దేవరా! ఓకేయిదుం (రిష్టువాచి చూచి) ఎనిమిదిగంటలకే జాతర ప్రారంభమవుతుందని కొండడు చెప్పి వెళ్లాడు. యిప్పుడు పది కావచ్చింది, మనం వెంటనే వెళ్ళాలి.

షుం : అయితే కథ చెప్పుకుంటూనే పోదాం. బులాకీ: నీవు రివాల్వరును జాగ్రత్తగా వుంచాలిసుమా! గణాదారిగా పూజేసమయంలో చాలా బాగా నటించాలి.

బులాకీ: ఆ! అదంతా నాకు చెప్పనక్కరలేదుగాని, ఎర్రతలనుష్టు వాడేగా కొండడు.

షం : యస్! వాడే. వాడింట్లోనే పెడుస్తానని చెప్పాలిసుమా! దాంలో మనకు కావలసిన ఆహారపదార్థాలన్నీ, చద్ది నైవేద్యము, వేడి నైవేద్యాలద్వారా ముట్టుతాయి. ఏడు గూడాలు మనకి వశమవుతై.

షుం : పైన ఏదో కాటువప్పుడవుతోంది. (ఆలకించి) పోలీసు వానల్లేవుంది.

షం : అనండి, అయితే అనండి.

—: బుర్రకథ :—

బ్రహ్మదేవుడే గాంధీజీగా, మహావిష్ణువే నెహ్రూజీగా
పుట్టిపించారండే ॥తందానతాన॥
పరమశివుండే పటేలుజీగా, మా రక్షణ పట్టాభికీగా
దత్తాత్రేయులు రంగాజీగా పుట్టించినారూ ॥తం॥
(వచనం) బోలో స్వతంత్ర భారత్‌కీ జై। ప్రజ్యానాపూటీకి జోహార్.
ఘం : ఒరేయి అటుపోయిందో—లారీ—యిటు వస్తోందో చూడు.
బులాకీ: (ప్రక్కకు చూచి) అపే పోయింది.
ఘం : అయితే పదండి పోదాం. మనం నాడెందగ్గరకు వెళ్ళ
గానే కొండయ్య మనకి ఎదురవుతాడు. మనం వాడిని
ఫాలో అవాలి. తెలిసిందా?
బులాకీ: అలాగే, పోదాం పదండి.
ఘం : ఒరేయ్! అక్కడ చెప్పేకథ జాతర్లను గూర్చి, గజాలా
ర్లనుగూర్చి చెప్పాలి. గజావారంటే దేవతే అనే
వుద్దేశ్యం వాళ్ళకు కలిగేలాగు చెప్పాలి.
ఘం : అలాగే చెపుతాగాని అక్కడ సి. ఐ. డీ.లు వుంటారు.
జాగ్రత్తసుమా!
బులాకీ: వాళ్ళను నిమిషంలో గ్రహిస్తాను మన ఘం. కాని అటు
S. A. P. నడచివస్తున్నారక్లేవుంది, వినండి.
ఘం : బోలో స్వతంత్రభారత్‌కూ జై! ప్రధాని నెహ్రూకీ జై!
ఘం : ఒరేయి ఘం! యిటు రావడంచేసెరెండ. మనం వెంటనే
సూడానికి పోదాం.
ఘం : లెండి. ఉన్నకొద్దీ ఆవాంతరాలే. పోదాం పదండి.
[బుర్రకథ చెప్పుకుంటూ ముగ్గురూ నిష్క్రమణ]

దోపిడి యంత్రం

10వ రంగం

[తెర లేచేసరికి మేళాలు. డప్పులు. వీరాంగం వేస్తూ కులపతి, కొండడు వగైరాలు చిందులేస్తూ వుంటారు. వేపమండలతో ఘటం పసుపు. పోతురాజు కర్ర. సాంబ్రాణి. గొడ్డు, కోడి వగైరాలు వుంటాయి. ఘటం పట్టుకుని నమస్కరిస్తూ రాధాకృష్ణ, ఐరావతులు ప్రవేశం.]

కులపతి: (మారువేషాలతో వున్న రాధాకృష్ణ, ఐరావతుల్ని చూసి) ఒరేయి మేళాలా, ఆపండిరా. ఏవూరు బాబు మీది? ఎవరండీ మీరు?

రాధా : మాది ఐరావతిపల్లె దగ్గిరపల్లి. మేమూ అరిజనులమే.

కుల : అయితే యికనేం. యియ్యాల యీడుండి, కొలుపులు సూసుకొని బోజనాలు సేసి మరీ ఎల్లండి. మీరు మా సుట్టాలతో సమానమే.

ఐరా : అట్టాగేలే పెద్దయ్యా! మేంకూడా సంతోసంగా బజన సేత్తాం.

కుల : అట్టాగేసయ్యా! ఒరేయి కొండన్నా! ముంగలగదేసి పార్దన కానిచ్చండిరా. కొలుపు మొదలెడ్దాం.

కొండ: అట్టాగేలే మామా. ఒరేయి రండరా. పార్దనసేదాం.

ఐరా : పెద్దయ్యా, పాట మేం చెప్తాం, మాకూ పాటలొచ్చు.

కుల : అంతకన్నానా. చెప్పయ్యా చెప్పు.

ఐరా : (పాట) గణనాయకుని శెహోయించవరా, శివ, గణాధిపతి
శెహోయించవరా ॥గ॥

కరుణ కింకేటి అపారమో రాము హిరాశేసుడని
కరుణ మాపై ॥కరు॥

[లోపలినుంచి ఇంద్రకన]

ఆదిశేషుపై మహావిష్ణువూ అధిష్టించియుండె ॥కం॥
దేవతలందరు ఏకకంఠముగ మ్రొక్కుచుండిరపుడు ॥కం॥

కొంద: (ఆలకించి) ఒరేయి మామా! ఎంగందేవర్లు వత్తుందా రన్లైవుందురో సూడు.

[లోపలనుండి]

"ఏమని తెలవిచ్చాదయ్యా దేవరా? భగవంతుడు
భూలోకములో బీదలు సాదలు ॥తంధానో తానితంధానా॥
కొలుపులు కొలిచే విధములు తెల్పేవ"

కుల : ఒరేయి కొండన్నా! ఎల్లి ఆర్ని పిలుచుకురా, మా బాగా సెపుతుండారు.

కొంద: అలాగే పిలుత్తాలే మామా (లోపలికి వెళ్ళును)

బరా : ఆడకూతురుగొంతు మా సక్కగావుండాది.

కొంద: (వెనక్కి తిరిగి) రండి బాబూ రండి. వత్తున్నారు మామా.

కుల : రండి బాబూ రండి, దయసేయండి. ఆమ్మోరినిగూర్చి యివరంగా తెలవియ్యండి. మాకు తోశిన కట్నం యిచ్చుకుంటాం.

ధం : మేము కట్నాలు తీసుకోమయ్యా పెద్దమాలగారూ: మా తాత తండ్రులవద్దనుంచి, మీ తాత తండ్రులవద్దనుంచి వస్తున్న కానువాయి యిది. అందువల్ల రివాజుప్రకారం నడపవలసినదే. దేవతను మనస్సున ప్రార్థించి, మేము

అమ్మవారు పలికించే పలుకులు సంబరంలో చెప్పడం, అవి మీరు తప్పక జరపించడం రివాజని మీకు తెలిసుదా పెద్దమాలిగారూ!

కుల : సిత్రం, అంతే. సత్తెప్పమాణకంగా అంతే. అందుకు అభ్యంతరం ఏమీలేదు. సెప్పండి బాబూ, సెప్పండి.

ధం : (బుర్రకథ)

భక్తులకొరకూ భగవంతుండూ, దేవతయై వెలసే ॥తం॥
దేవస్వరూపము చూడలేరనీ గణాచారి యయ్యే ,,
గణాచారిగా పూనినవారూ పరమభక్తులండీ ,,
భక్తితో గొలిచేవారియిండ్లను వెలిసెదమన్నారూ ,,

(వచనం) గనుక గణాచారిగా పూనినవారిని పరమభక్తులుగా భావించి, వారి అనుగ్రహాదలో నడుచుకోవలసిందని శ్రీ మహావిష్ణువు సెలవిచ్చియున్నారు.

గణాకీ: అట్టా వినుకుంటే ఏమి లాభాలు కలుగుతయ్యో దేవరా! అసలు ఏ గణాచారిమాట వినాలె. పోలేరమ్మా, పోతురాజా?

ధం : (వచనం)

పోలేరమ్మయును, పోతురాజును మహాశక్తిండ్లుగల్వారలే,
పొలేనైనను పాడిపంటలో, పశుసమృద్ధియూ లేక యే
దేశోనైనను పంటకెక్కువకు కొఱ్ఱుండినన్ వెంటనే
పాలైనన్ మనమున్ దలంచుచు, గణాచార్యునిన్
ప్రార్థనల్ సల్పుడీ

ధం : (వచనం) అలా గణాచార్యుని ప్రార్థనలు చేసినచో

సిరిసంపదలూ, పాడిపంటలూ ॥తంధానోతానితంధాన॥
ఆరోగ్యములూ, పశువృద్ధియూ ,,
ఐకమత్యమూ, ధైర్యసాహసము ,,
పదిమందిలో పరువు మర్యాద ,,
సంఘబలంబూ, కులగౌరవమూ ,,
పేర్చుడీ సుఖముగ జీవనంబులూ ,,
గడచుచున్నంటా నిజమని నమ్మండీ ,,

(వచనం) యిక కానివ్వండి మీ కొలుపులు (మేళాలు మ్రోగిస్తారు)

కుల : మోగించండిరా మేళాలు.

ఐరా ! (మేళాలు బాగా మ్రోగినాక) కీ, కీ, (పూనకం వచ్చి ఊగుతుంటుంది)

కుల : ఏం కావాలమ్మా! ఏం కావాలి తల్లీ: సాంబ్రాణిపొగ వెయ్యండిరా.

కొండ: పలుకుతల్లీ పలుకు. ఏమిటో శెలవియ్యి తల్లీ, సిద్ధంగా వుండాం.

ఐరా : నాకు మీరు కొలుపులు సెయ్యడం మానేర్రో! నాకు మేళాలేవిరో!

కుల : యిక మానం తల్లి! మేళాలు బాగా మోగనియ్యండ్రా.

ఐరా : ఏడుగూడేలవాళ్ళు కలసి నాకు కొలుపు సెయ్యాల్రో. లేకపోతే మీగూడాలన్నీ కాలి మాడి మశానమైపోతాయిరో!

కొండ: అంత ఆగ్రహం వద్దు తల్లీ. సల్లనిసూపు చూడు తల్లీ. ఏడు గూడాలవాళ్ళం కలసి కొలుపులు సేసుకుంటాం తల్లీ, రచ్చించి కాపాడు తల్లీ!

ఐరా : నేను నా బత్తునియింట ఎలుత్తావో.

కొండ: సిత్తం తల్లి. ఎక్కడ ఎలుత్తావో సెప్పు తల్లి. సలవ పందిళ్ళు ఏసి, కొలుపులు కొలుసుకుంటాం.

కుల : సిత్తంతల్లి, సిత్తం. సలవపందిళ్లుఏసి కొలుపులు కొలుస్తాం.

ధం : (కోపంగా) రామ రామ శ్రీరామా రామా రఘురామా ॥తంధాన తాన॥

బులాకీ: (కొండణ్ణిమాచి) పోదన్నా చూపించవయ్యా కొండలరాపు (కొండడుతో సహా డుం. ధం, బులాకీలు వెళ్లదుందురు.)

కుల : (వెళ్ళేవాళ్ళను చూచి) అమ్మా! ఎటుతుంటారు. పటారం తీసికెళ్ళండి (కొబ్బరిచిప్ప తెచ్చియిచ్చి) సందరం గుడికి పోనియ్యండిరా. (డుం, ధం, బులాకీలు నిష్క్రమణ)

[సందరం వెళ్ళిపోతుంది. కులపతి, జనావతి, రాధాకృష్ణ మిగులుతారు.]

రాధా : మామా! మేమిద్దరంకూడా యీ దగరవ్వాడు వెళ్తాం.

కుల : ఆ, ఆ. అంతేమావే! కొలువు అయ్యేదాంకా గణాచారి ఎక్కడకూ కదలకూడదు. అదీగాక కలకపేటవాళ్ళోరు, మాలపేటవాళ్ళోరు, రాధాకృష్ణగోరు, జనావతమ్మఅమ్మగోరు. పట్నంవాళ్ళోరు యిప్పుడు వస్తారు. అవిగాకుంటా మీరు పోతనాలన్నా సేయవేనాను. (ఎదురుగుండాచూచి) అదిగోవాళ్ళు రానేవస్తుంటారు. దారో దారో దయచేయండి. దండాలు, దండాలు మహాప్రభో.

[కలెక్టరు, D. S. P., గున్నయ్య ప్రవేశము]

గున్నయ్య: ఏరా సందరం ఏదిరా; వారలంతా వచ్చారు. ఎక్కడా సడీ సప్పుడి లేదేం?

కుల : సిత్తం. యిప్పుడే ఊరేగింపు గుడికెళ్లింది బాబో. గణా

కా. పూనకం, అమ్మోరు పటాలు, వరాలు యిప్పటం మాత్రం జరిగింది దొరో! (ఏరావతిని చూపించి) అమ్మాయి మీదికే అమ్మోరు వచ్చింది మహాప్పుడో.

కరెస్టరు: ఓసీ యీ గూడెమేనా?

రాధా : దండాలు. అంతే దొరో.

D. S. P: అమ్మవారు ఏ ఏ వరాలు యిచ్చింది కులకర్తీ? మీ గూడెమంతా కలిసి.... ...

కుల : అమ్మాయి—ఏకాబారి సెప్పినట్టు మేము యినుకుంటాం. మేము శెప్పినట్టు యేడుగూడేలు యినుకుంటై దొరో. యిక అంతా అమ్మాయి యిష్టం. దేవి అమ్మాయి నోటింట ఏది సెప్తే అదే కాయం. లేకపోతే ఏడు గూడాలూ మాడి మశంబపోతయి దొరో! అదీ అసలు యిసయం,

D. S. P: అమ్మా! నీ అభిప్రాయం ఏమిటో చెప్పు?

కరె : నీవుకూడా చెప్పవయ్యా మీ అడంగులకి.

రాధా : అక్కరలేదు దొరో! అమ్మోరివంటిమీదికి వచ్చి; అదే సెపుతుంది.

ఐరా : (పూనకంతో వూగుతూ) ఓరి బకుతుడా!

కుల : అమ్మా, అమ్మా, ఏంటి తల్లీ?

ఐరా : దొరలుకోరికలు చెల్లించండిరో; దొరలుకోరికలు దాటకండిరో.

కుల&రాధా: అట్టాగేనమ్మా, అట్టాగే—అట్టాగే—

ఐరా : అన్నియిపాలా జనానికి అందరూ కలసి నచ్చచెప్పం డిరో (పూనకంతో పడిపోవును)

కలె : మనం యిక ప్రజలతో కలసి ప్రచారంచెయ్యాలి. వైజ్ఞానిక ప్రదర్శనలద్వారా ప్రచారం చేయించాలి—పాటలు కూడా పాడించాలి.

పన్న: అలాగే చేదాం. చేతనయినట్టు మేమూ అంటాం.

సరా : (లేచి, మామూలు స్థితిలో) పెద్దయ్యా! దొరలిని పాటలు సెపుతూ, యిళ్ళనష్ట పడలివద్దామూ:

కల : అలాగేనమ్మా. ఏది శెప్పు.

సరా : (పాట)

చూతురేమీ! గ్రామ ప్రజలూ, లేచి రారండీ
గూండాలను హతముచేదామూ
కత్తి, కర్రా, బాకు, తుపాకీ కలవుగ మనకు యినాడూ,
కలవుగ మనకు యినాడూ
గూండాపురుగుల హతమార్చేటి, గడ్డురోజులను
గండంబులినూ కాలిపిన్నండీ, ఓహూ కాలవన్నండీ
[పాట పాడుకుంటూ అందరూ నిష్క్రమణ]

[తెర]



దోపిడీ ముఠా

11 వ రంగము

[తెరముందు]

[ధం, ఝం, బలాకీలు జంగం వేషాలతో ప్రవేశిస్తారు.]

ధం : (వెనక్కి తిరిగి చూస్తూ) యిందాక అక్కడ స్త్రీలు గనుక దెబ్బతినకపోతే ఏడుగురాలైనాకూడా మనకి అవు గులికిమడుగులొత్తేవి. పరవాలేదు, పదండి. అన్ని విష యాలూ నిర్ణయిద్దాం, పదండి. మీరు నిరుత్సాహపడ కండి. యింకో ప్లాను వేదాం నిరుత్సాహంమాత్రం వద్దు. (కోపంగా) ముందు గున్నయ్యను హతమార్చిగాని మనం తిరిగి వెళ్ళం. పదండి. వాడిని సఫాచేస్తేగాని మన దరిద్రం వదలదు. పదండి—

ఝం : (ప్రక్కకు చూచి) ఎవరో వస్తున్నారల్లేవుంది.

ధం : (బుర్రకథ)

చేసిన ప్రయత్నం విఫలంబయితే నివ్వెరపోరాదూ
॥తందానతాన॥
వరిపిడిచేతనె బంగారంబూ వస్నె తెలుసండీ ॥తం॥
నీరునకెప్పుడు వడుదుడుకులూ వచ్చుచుండునండీ ॥తం॥
స్థిమితముగాను ప్లానులువేసిన తంధానో తానితంధాన

వడిదుడుకులూ ఏమియు లేకా ॥తం॥
కోరిన కోర్కెలు సఫలంబై తీరూ ॥తం॥
నందామయా గురుడ నందామయా దేవ ఆనందదేవికి
నందామయా ॥నం॥
జంగమూదేవరుల వాక్యములు విని మీరు ఆచరణ
రూపమున జూపండయా ॥నందామయా॥
చేతనైనట్టులా చెప్పి పెడుతున్నాము మళ్ళి తిరిగొస్తాము
శలవండయా ॥నందమయా॥

[నిష్క్రమణ]



దోపిడీ యంత్రం

12వ రంగము

(గున్నయ్య గృహం)

[గున్నయ్య కం పంపిన ఉత్తరం చదివి చికాకుగా అటూ యిటూ తిరుగుతూ, నెత్తిపై కొట్టుకొని]

గున్న: నాకు అన్నింటాల చావచ్చిపడింది. ఉండటానికి ఆస్తెం చాలా వుంది, ఏం ప్రయోజనం! కాస్త హాయిగానీ, మన స్తిమితంగాని ఏదీ? రానురాను నా జీవితం రండాగర్భం లాగు తయారైంది. చెప్పుకుంటే మానంపోయె—చెప్పక పోతే ప్రాణంపోయె అన్నట్లయింది. ఇటు ఆ ధంగాడి వత్తిడి ఎక్కువైంది. ఈవిషయం కలెక్టరుగారితో చెపుదామా వెంటనే నన్నే అరష్టు చేస్తారాయె యెట్లా? ఛీ! ఛీ! యిలాంటి బ్రతుకు బ్రతకటంకంటే చావటమే మేలు. నాఅంతట నేనేచద్దామంటే ప్రాణంవప్పదు. అయినా నాలాంటిబుద్ధులు గలవాళ్ళకు యిలాటిశాస్తే కావాలి.

[జండాకర్రకు జండాను తొడుగుతూ అరుణ ప్రవేశం]

గున్న: (అరుణను చూచి) అమ్మా! అరుణా ఏమి చేస్తున్నావమ్మా? కర్రకు జండాతొడుగుతున్నావా? ఇవ్వాళ రేడియో పెట్టుకున్నావా?

అరుణ: లేదండీ బాబాయి!

గున్న: పోనీ నీవే ఒక్కపాట హాయిగా పాడమ్మా!

తరుణ: (పాట)

ఎలుగెత్తి పాడండి జాతిపౌరుషగీతి
ఎగరవేద్దాంరండి ఆ విజయధ్వజమునోయ్!
ఢిల్లీనగరంనుంచి గ్రామసీమలవరకు స్వాతంత్ర
తారకా ధ్వజపతాకతే: రాజమానితే
రాజమానులై యుండి [illegible] చూడవలెనోయ్
భాండాగారములు బట్టి సాధియించవలె, పరిపాలించవలె
దేశక్షేమము ప్రజాక్షేమము గోరుచు (బాలాయి)
దేశక్షేమము ప్రజాక్షేమము గోరుచు
నిజమైన యజమాని నిజకర్మమూ, నిజధర్మమూ ।ఎలు।

[పాటపాడుతున్నంతసేపు గున్నయ్య అటూయిటూ తిరుగుతూ వినిపిస్తుంటూ మనఃపరివర్తనపొందుతాడు.]

అప : జోలో స్వతంత్రతారకేకు జై! (గున్నయ్యకు జెండా యిస్తాడు)

గున్న: జై (పిల్లలెత్తగా) జై! స్వతంత్రతారకేకు జై: జయ [illegible] ప్రత్యక్షమైనట్లు పలికావు [illegible] నీ యీ [illegible] నాలో నూతనమైన [illegible] ప్రారంభమయింది. కరుడుకట్టిన నా యీ కఠిన హృదయం, కన్నుకే గ్రాహ్యమైనది నా యీ సంకు చితభావాలు, అన్నిటినీ అధిగమించి, అన్నిటికన్నా నాకే [illegible], ఒకం [illegible] మాడి [illegible] చెప్పినది ఒకటి చేయడానికి యింకొకటి చేసే నా యీ కృత్రిమ ప్రవర్తన, అన్నిటినీ, [illegible]. నా యీ అప రాధవాసనలను ఒక్కసారిగా పెకలించి ఓడ్చివేసి

రేణుకనే, నీ యీ పలుకులూ, మహోపదేశమైనట్టి
యీ నాదము, గంగాప్రవాహమై నన్ను మార్చివేసినమ్మా!
నటనకు సంవత్సరములనుంచి నన్నావరించియున్న
యీ మహాపాతకమునుంచ్చియు నీ కు ఆపదే
సమయానికే పశ్చాత్తాపవంతుడనయ్యానమ్మా! అరుణా! నీవు నాకి
కన్ను కొన్ను. ప్రత్యక్ష న్యాయమూర్తి బుద్ధిమతియైనమ్మా!
పవిత్ర కాంగ్రెసు లక్ష్యాలను పాటిస్తూ యీ దేశా నికన్నా,
నా రాజకృష్ణ ఆదేశానుసారం నా సర్వస్వం వెచ్చించును
కొరకు, గాంధీజీ సిద్ధాంతాల కార్యాచరణకొరకు, గాంధీ
వాది సేవల సహాయార్థం వినియోగిస్తానని పూజ్య బాపూజీ
సాక్షిగా యిదే ప్రమాణంచేస్తా, పంచభూతాలయమ
నగుటచే నా ఆస్తినంతనూ యిప్పుడే నీకు వ్రాసేస్తు
న్నాను. (ఆస్తి కాగితంపై వ్రాసి సంతకంచేసి అరుణ చేతికి
యిచ్చి) అమ్మా! అరుణా! అను తల్లీ, జోలో స్వతంత్ర
భారత్‌కు జై!

అరు : (గున్నయ్య హస్తం పట్టుకొని) బాబాయ్! యిప్పుడు మా నాన్న వుంటే నీ మాటలకు చాలా ఆనందపడేవాడు.

గున్న : (కళ్ళ నీరుంచి) ఆ విషయం ఎత్తకు తల్లీ! అన్నయ్య! మా అన్నయ్యను ఆ పరమకిరాతకులు నిష్కారణంగా పొట్టనపెట్టుకున్నారు. వాళ్ళను నాశనంచేయిస్తాను.

[ధం, దుం, బులాకీలు ప్రవేశిస్తారు.]

ధం : (ప్రవేశిస్తూనే) ఓరేయి గున్నా! ఆపనిచేయడానికే వచ్చానురా.

గున్న: ఒరేయి ధంగా (అరుణను దగ్గరకు తీసుకొనును)

అప : నన్ను ఒదిలేయ్ బాబాయ్! వాణ్ణి చంపేస్తాను. వీడే నాన్నను చంపింది. దొంగముండాకొడకా (అని 'ధం' మీదికి వెళ్ళును.)

బులాకీ: అప్పా (అరుణను కొట్టి లోపలికి త్రోసివేయును)

ధం : యిప్పుడు పదివేలు కావాలి యివ్వరా, సన్నా!

సన్నా: అప్పుడు డబ్బు యిచ్చాను. యిప్పుడు ప్రాణాలు తీసుకుంటా (తుపాకి పట్టును)

ధం : ఒరేయ్ సన్నా! తీసుకోరా. యిదిగో (కాల్చివేయును)

[అరుణ కారం చేత్తో పట్టుకొని వస్తుంది.]

బులాకీ: ధం, పిల్ల కారం తెస్తోంది. జాగ్రత! తలుపు యిటు తిప్పండి.

ధం : ఒరేయ్ పిల్లా! (రివాల్వరు తీయును)

ముం. ఒరేయ్! ఆగరా, పసిపిల్లరా.

[ధం రివాల్వరుతో అరుణను కాల్చివేయును]

ముం: ఒరేయ్ ధం. నీవు చాలా కిరాతకంగా వుంటివిరా.

ధం : మునసబ్ గారూ! ముందు యినస్పెక్టర్ కేమ్.

ముం: మనస్సాక్షికి వ్యతిరేకంగా పనిచేసే ప్రాణాన్నెందుకురా! ఒక ఆపద్ధ ముఖా లేకుండా ప్రాణాన్ని కాల్చివేయవలెనా?

ధం : అవన్నీ మనకెందుకుగాని మొదలుపెట్టావా. యిది సమయంకాదు. పద; ముందు యినస్పెక్టర్ కేమ్. బులాకీ: నీవు, వెళ్ళు ముందు. (అని బులాకీ ముంసబును త్రోయును)

బులాకీ: (విదిలించుకొంటూ) ఏమి ఏ కొత్త్వా? మనం కేసు బయటపడలేమా. యిప్పుడే తేల్చేస్తా.

ధం : ఓహో నన్ను యికపొబంలో పెట్టి విడదీయడం మొదలుపెట్టారు. బులాకీ, పట్టుకో యిస్తానే.

ముందు చెప్పి యినప్పెట్టె తియ్.

బులాకీ: నేను చెప్పను. ముందు ఈ విషయం తేల్చు. లేకపోతే నీ ఈ రహస్యాలన్నీ బయటపెట్టేస్తాను. దాంతో అన్నీ వివరాలూ ......

ధం : (రెండైకాల్చి) పటప్ పెట్టె. బాక్స్పెట్టెకు లూసిడ్ వేసి తెలు కాల్చు.

బులాకీ: నేను చెప్పను. ఇప్పుడే పోలీసులను పిలుస్తాను (అను టికి వెళ్ళబోతుండగా 'ధం' రివాల్వరుతో బులాకీని కాల్చి వేస్తాడు. బులాకీ పడిపోతుంది.)

రుం : (కోపంతో) ఓరేయ్ ధం! ఇప్పటివరకూ ప్రతి విషయం లోనూ నీవు చెప్పినట్లల్లా విన్నాను. దాని ఫలితాలు అనుభవిస్తూనే వున్నాయి. అవి నీకు తెలుసు. చివరకు నీవు మనుష్యుల్ని చంపడం, దోపిడీచేయడం, డబ్బు గడించడమే పనిగా అనేరకంగా తయారయ్యావు. పూజ్య గురూజీ రామశేషువంతును, గన్నయ్యను, యేమీ తెలి యని ఆ చిన్నపిల్ల అరుణను, బులాకీని కాల్చిచంపావు. నీ పాలసీకి రైతు, కూలీ, ఆడ, మొగ, చిన్న, పెద్ద, మనిషి, పశువు అనే విచక్షణ శూన్యం అయిపోయింది.

ధం : ఓరేయ్ రుం. మితిమీరుతున్నావ్. (రివాల్వరు చూపును)

రుం : తుపాకీగుండ్లతో సంఘాన్ని ముందుకు నడిపిద్దామని, అనుకోవడం పిచ్చిభ్రమరా. ప్రశాంతతా, స్తిమితం, స్థైర్యం వుంటేనే ప్రపంచములో ఏ అభ్యుదయకాముక మైన పనైనా చేయగలిగేది. గనుక నీ పంథా మార్చుకో. యిప్పటికైనా ఆ లాగ మారుతానని అంగీకరించు.

ధం : ఓరేయ్. ఝుం, నేను మళ్ళీ హెచ్చరిస్తున్నాను. పార్టీ సెక్రటరీగా హెచ్చరిస్తున్నాను; ఆదేశిస్తున్నాను. పద. యిక పెట్టి తియ్,

ఝుం : నో, నెవర్, నేను తియ్యను. యిదంతా రాజకీయ సిద్ధాంత మంత్రా చెప్పు.

ధం : చెప్పనా? విను. నా సిద్ధాంతాల్లో జాలి, దయ వుండవు. నాకు కావలసింది ప్రజాక్షేమంకాదు. అన్నింటినీ నాశనం చేసి అయినా సరే, పుష్కలంగా డబ్బు గడించడం, నీకూ సగభాగం యిస్తాను. వెర్రి తెలియక పిచ్చివాడిగా మాట్లాడబోకు.

ఝుం : నీలాంటి నరరూపరాక్షసులను దేశంలో క్షణం వుంచకూడదు. పార్టీ అని, దేశోద్ధారణ అని మమ్మల్ని మోసగించి నీ వెంట తీసుకువచ్చి యింతవరకు యిది బయటపెట్టావు. నువ్వు ఒక పెద్దబందిపోటుదొంగవన్నమాట. నిన్ను వుంచను. ('ధం' మీద పడతాడు. ఝుం, ధంను కొట్టుకుంటారు. చివరకు ఝుం రివాల్వరు తీసుకొని ధంను కాల్చివేస్తాడు.) (D. S. P., కలెక్టరు ప్రవేశిస్తారు)

D. S. P: (ప్రవేశిస్తూ) ఓరేయ్ 'ధం' ఎంతకాలానికి దొరికావురా (అని అంటూనే ఝుంను కాల్చివేస్తాడు.)

కలె : అందరూ దొరికారా. ఫైర్ చేయండి. వెనుక రాధాకృష్ణ, ప్రజాపతిదేవిగార్లు వస్తున్నారు.

ఝుం : (పడిపోతూ) నేను ధంను కాను.

కలె : ఆ, ఆ. మంచిపని చేశారండి. ధం వీడుకాదుట. అరే!
(ఝుంతలని తొడమీద పెట్టుకుంటాడు.)

రఘుం : ధంగాడు బందిపోటు దొంగని తెలియక పార్టీలీడరు అని పొరపొటుపడ్డాను. ... ఫాలో అయ్యాను. 'ధం'కిరాతకాల్పులు ఎక్కువైనై. నేటికి గ్రహించి, ఎదురుతిరిగి వాడిని నాశనంచేదాం అని ప్రయత్నించాను. చంపాను. వీడు చేసిన ఈ దోపిడీలూ, హత్యలూ, లూఠీలూ అన్నీ పవిత్రమైన కమ్యూనిష్టుపార్టీకి ఆపాదింపజేసి తను తప్పుకునేందుకు ఆ జెండా వాడాడు. అంతేగాని యీ కిరాతకునితో పార్టీకి గాని, నాకుగాని సంబంధంలేదు. వాడివెంట వుండటంతో తెలియక D. S. P. గారు నన్ను కాల్చారు. అసలు యదార్థం యిది. జై స్వతంత్ర భారత్‌కు జై! (ప్రాణం వదిలాడు.)

కలె : ఆహా! ఎంత రహస్యం బయటపడింది! (ప్రక్కకుచూచి) యీ పిల్ల ఎవరు? రాధాకృష్ణగారి సిష్టరేనా, పాపం!

[రాధాకృష్ణ, ఐరావతి ప్రవేశిస్తారు.]

కలె : రాధాకృష్ణగారూ! మీ కుటుంబం యావత్తూ దేశంకోసం, గూండారాక్షసనిర్మూలనకోసం చేసినత్యాగం సువర్ణాక్షరాలతో లిఖింపబడుతుంది.

[రాధాకృష్ణ, ఐరావతులు 'అరుణ'నుచూచి ఏడుస్తారు.]

రాధా : (పిల్లను రెండుచేతుల తీసుకొని) భారతజాతీయప్రభుత్వానికీ, భారత ప్రజానీకానికీ గూడ విషసర్పాలై వెన్నాడిన యీ గూండారాక్షసులకు నీ అశువులను ఆహుతిగా యిచ్చి, యీ రాక్షసులబాధ నేటితో తొలగించితివా తల్లీ! భారతదేశచరిత్రలో నీలాటి అవ్యక్త దేశసేవకుల పేర్లు సువర్ణాక్షరాలతో లిఖింపబడుగాక!

జరా : అరుణా! మా అందరికీ మార్గదర్శకురాలవై వెళ్ళిపోయావా అమ్మా!

కలె: (అక్కడవున్న కాగితం చూచి) గున్నయ్యగారు వారి ఆస్తిఅంతా దేశసేవావినియోగంనిమిత్తం అరుణకు వ్రాసి యిచ్చారు.

రాధా : హాహా! యిప్పటికి నీకో మూర్తిభవించిన దేశసేవా ధురంధరత్వాన్ని ప్రేమ నీకో నివేదీకృతమైయున్న అన కాదవాచిత్వమహో హారి ప్రియంగినైనది కదా!

కమ : (ప్రవేశించి) అక్కడవున్న పరిస్థితులను చూచి) గున్నయ్యబాబూ! వెళ్ళిపోయావా. అమ్మా అరుణా! మమ్మలిని వదిలి యెక్కడికెళ్ళావమ్మా! రాధాకృష్ణబాబూ, మీ కుటుంబంలో వరోదయ సమయములో పతితులనిసికి మార్గం చూపించేదోరియూసు

D.S.P. విచారపడకు కమలపతి (రెండడుగులు ముందుకువేసి) పైన పెద్దగా వుండి నిరీక్షిస్తున్నారు, సహాయకులుగా వుండి రాధాకృష్ణ బాబూ, కమలపతిగార్లూ చేసిన కృషి ఫలితమే మా పోలీసు డిపార్ట్మెంటు విజయానికి కారణం. ప్రతినాయకుడిని అకస్మాత్తుగా తీసుకొని పోయి జైలులో మూసివేస్తూ, ప్రభుత్వానికి అండగా వుండవలసిందని ప్రార్థిస్తున్నాను.

కవి : ప్రజలు ప్రభుత్వంతోనూ, ప్రభుత్వం ప్రజలతోనూ ఏకీభవిస్తూ, రాధాకృష్ణగారికుటుంబమువంటి ఆదర్శసేవకులను అకస్మాత్తుగా చేసుకుంటూ, ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూవుంటే, మన భారతదేశమే అన్నిటను ప్రపంచమునకు మార్గదర్శకురాలై తీరుతుంది. హింసా

విధానముకంటె అహింసావిధానమే కార్యాచరణకు అను వైనమార్గమని స్వరాజ్యసంపాదనకుముందుకూడ నిరూపించిన మనకు, అన్నిటను అహింసావిధానమే శరణ్యమని యీ సంఘటనకూడ చెప్పక చెప్పుచున్నది. దీనిని మీ రెవ్వరూ విస్మరించకూడదని నా ప్రార్థన.

ఐరా : అరుణ స్మారకచిహ్నంగా యీ ఆస్తినంతా గూండా బాధితుల సహాయార్థం, బీద, కూలీ, రైతుకుటుంబ రక్షణ నిమిత్తం వినియోగించుదాం.

రాధా : మన జాతీయప్రభుత్వఅడుగుజాడల్లో నడుస్తూ ఐరావతి చెప్పినప్రకారం సర్వస్వం పీడితప్రజానీకసహాయార్థం వినియోగిస్తాను. మార్గదర్శకుడు, వయోవృద్ధుడు, దేశసేవకుడూ అయిన కులపతిని ఈ ఆస్తి కంతకూ వారసుడుగా యేర్పరచి, ఆయన సలహాప్రకారమే ముందు కార్యక్రమానికి పునాదులువేస్తాం. మనం ఇప్పుడు 'నాది' అనుకునే ప్రతి ఒక్క ఆస్తీ గూడా ప్రజలందరిదేగాని ఏ ఒక్కరిదీగాదు. పూజ్యబాపూజీ శలవిచ్చినట్లు ధనవంతులు తమవద్దనున్న ఆస్తిని ప్రజోపయోగార్థం వినియోగిస్తూ, తమ డబ్బుకు తాము ట్రస్టీలుగామాత్రమే వ్యవహరించాలి అనేది మరచిపోవద్దని ప్రార్థిస్తున్నాను. "నాన్ పొజిషన్ ఆఫ్ ప్రోపర్టీ" (Non Position of property) అనగా ఈ ఆస్తి నాది అని అనుకోకుండా వుండడమనేది వేదకాలం నుండీ మనకు వస్తున్న ధర్మం. దాన్నే బాపూజీకూడా ఎరల జ్ఞప్తికి తీసుకువచ్చారు. మహాత్ముని దివ్య సందే

కాలను ప్రతి భారతీయుడూ క్షణ క్షణమూ [illegible]స్మరణ చేయుచూ, ఆచరణరూపంలోకి తీసుకురావాలి. [illegible] విద్యుక్తధర్మాన్ని మనం గుర్తించాలి. ముఖ్యంగా మన భారతీయులలో మృగ్యమైనది "డిసిప్లైన్" (Disipline) అనగా క్రమశిక్షణ. దానిని ముందు అమలులోకి తెచ్చుకోవాలి. పాశ్చాత్యదేశాలు ప్రపంచవిఖ్యాతం అవడానికి కారణం యీ "డిసిప్లైన్" అనగా యీ క్రమశిక్షణే ముఖ్య కారణం. తరువాత యింకా రెండు మహామారులు మన భారతీయుల్ని పీడిస్తున్నాయి. ఒకటి ఆత్మస్తుతి, పరనింద. అనగా యితరుల విషయమైమాత్రమే విమర్శనాత్మక దృష్టి. రెండవది కరడుగట్టిన సోమరితనం. యివన్నీ మనలోనుంచి సంపూర్ణంగా నశించి వాగ్వ్యయాలతోనూ, కాలక్షేపాలతోనూ, అమూల్య కార్యక్రమాన్ని ఆచరణలోకి తీసుకురావాలని మిమ్మలనందరినీ ప్రార్థిస్తున్నాను. ఈ విషయంలో అపారకృషిసల్పిన శ్రీ కలెక్టర్, D.S.P గార్లకూ, ప్రజలకు, ప్రభుత్వానికి వందనాలర్పిస్తూ దీక్షతో, పట్టుదలతో, ఐకమత్యంతో మీరంతా భావి కార్యక్రమాల్లో పాల్గొనవలసిందని ప్రార్థిస్తున్నాను.

కుల : రాధాకృష్ణ, ఐరావతమ్మగార్లు తల్లిదండ్రులకుమల్లె యీ ఊర కూలిజనానికి చెప్పలేనంత సహాయంచేసి, మనసు చెప్పరం తీర్చలేనంత కష్టనష్టాలకు లోనయిపోయారు. వారికి మేమంతా ఋణపడివున్నాము. ఆఫీసర్లయినా కలెక్టరు దొరవారూ, సూపరెంటు దొరగారూ, అన్నదమ్ముల

బావంతో ప్రజలందరినీ కనికరించి మనతోబాటు అన్ని విషయాల్లోనూ శ్రమపడ్డారు. మీరందరికీ మనందరి తరఫునా వందనాలర్పిస్తున్నాను. రాధాకృష్ణబాబు నామీద పెద్ద భారం పెట్టారు. ఆ విషయంలో నలుగురూ చెప్పి నట్లు వినుకుంటూ నా తనువు ధారబోస్తాను. ప్రభుత్వం యెడల భక్తిలో మెలుగుతూ, ఐకమత్యంగా ముందడుగు వేద్దాం. శెలవు. (వంగి నమస్కరించి) మీ అందరివద్దా శెలవుతీసుకుని పిచ్చితల్లి అరుణమ్మను (ఏడుస్తూ) తీసికెళ్తున్నా. (ముఖానకొట్టుకు ఏడుస్తున్నాడు. రాధాకృష్ణ అరుణను రెండుచేతులపైనా వేసికొని ఏడుస్తూ నడుస్తున్నాడు. ఐరావతి అరుణ ముఖంపైన గుడ్డకప్పింది. కలెక్టరు, D. S. P. వెనక తలవంచి నడుస్తున్నారు— నేపథ్యమున పాట వినబడుతోంది)

—: పాట :—

ధర్మభూమియౌ భారతభూమిపై-
శాశ్వతమే న్యాయమురా-
విశ్వశాంతిని కోరు దీక్షైనా!
భగవత్ - గీతావాక్య మిదేరా ॥ధర్మ॥
ద్రోహచింతలూ - స్వార్థపరతలూ
త్రోయును పాతాళముకు నిను
నాశము చేయును నమ్మూ!
గని మానుము దౌర్జన్యములు. ॥ధర్మ॥

[తెర]



తప్పొప్పుల పట్టిక



పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
4	2	పెళ్లివొంగ	పెళ్లివారా
5	4	ఈరామా	ఈరమ్మా
14	12	యింకెవరితోనే	యింకెవరితోనో
17	17	రావాలిన	రావాలిసిన
18	15	అగ్రగన్యులలో	అగ్రగణ్యులలో
20	11	ప్రశ్నపిబా	ప్రశ్నబా
21	11	యాడివాతో	మావాసితో
21	18	పొలానికికేం	పొలానికేం
31	1	ఆలోచింగా	ఆలోచించగా
38	9	సమకూర్చు దేవా	సమకూర్చుము దేవా
40	23	హృదళ్లోంచి	హృదయాల్లోంచి
43	19	ప్రరాహానికి	ప్రవాహానికి
45	11	స్నేతులమని	స్నేహితులమని
52	2	మన	మనవి.
52	5	పైలన్	ప్లిన్
52	12	విమర్శ	విమర్శనాత్మకదృష్టిలో చూడటం
52	13	నాత్మకదృష్టిలోచూడటం	(అవసరములేదు)
52	22	నీకాని	నీకానికి
54	17	వశింపు	వశింపు
54	21	మహార్త్మ్యము	మహాత్యము
55	7	జేయండన	జేయండని

55	18	వాక్యంబు	వాక్యంబును
56	4	పోతున్న	పోతున్నారు
58	3	కలకట్టినా	కలకంటినై
59	9	చెప్పాల్సి	చెప్పాలి
60	8	అరుణ	ఈ మాట తీసివేయవలెను
60	9	మీదపడ్డాడు	(కాళ్ళమీద పడ్డాడు)
60	16	(కాళ్ల	(అరుణ
61	20	చెప్పేలేదు	చెప్పలేదు
63	12	ముందడయ్యా	ముఃపండయ్యా
63	1	మీర్చుప్పక	మీరు చెప్పకి
64	3	నీ అసలు పేరు	నా అసలు పేరు
73	9	నీ ప్రాణా	నా ప్రాణా
77	10	దురాలోచన	దూరాలోచన
79	20	వ్యతిరేకిష్టు	వ్యతిరేకిస్తు
81	11	జగంవేషాల్లో	జంగంవేషాల్లో
84	4	ఎల్తాం	ఎల్దాం
86	5	రక్షణ	దక్షిణ

91 3 వ లైనుకు 5 వ లైనుకు మధ్య

ఐరా :- నేను నా బక్తుడు కులపతియింట యెలుత్తారో

91	13	ఎల్లొత్తా	ఎల్లొత్తాం
98	7	కాంగెసు	కాంగ్రెసు
101	12	దదు.	దమ. నిన్ను వుంచను.
101	15	నిన్ను వుంచను.	తీసివేయవలెను.